సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సంపుటి11 | సంచిక 78

గురువారం | 11 జనవరి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం: శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్య మాసం, బహుళ పక్ష తిథి : దశమి రా.9.51, స్వాతి ఉ.8.25, వర్జ్యం మ.2.22 నుంచి 4.03 వరకు, రాహుకాలం: మ.1.30 నుంచి 3.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.10.00 నుంచి 10.48 వరకు, తిరిగి మ.2.48 నుంచి 3.36 వరకు, సూర్యోదయం : ఉ. 6.53 గం; సూర్యాస్తమయం: సా. 5.55 గం.

పోలవరం కోసం కేవీపీ ఆధ్వర్యంలో
సామూహిక సత్యాగ్రహం



- మహానేత వైఎస్ బతికుంటే పోలవరం ఈపాటికే పూర్తయి ఉండేది
- చంద్రబాబు ఉన్నంతకాలం పోలవరం పూర్తి కాదు
- సామూహిక సత్యాగ్రహంలో : కేవీపీ రామచంద్రరావు
- పాల్గొన్న కేవీపీ, రఘువీరారెడ్డి, ద్రోణంరాజు, పళ్లంరాజు తదితర సీనియర్ నేతలు
- 7న మహా పాదయాత్ర ప్రారంభమై సత్యాగ్రహంతో ముగ్గింపు
- వైఎస్సార్ మరణం ఏపీకి దురదృష్టకరం-కేవీపీ
- వైఎస్ జీవించియుంటే ఎపడో పూర్తయ్యేది
- లంచాల కోసమే బిజెపి, టిడిపిల మధ్య పోరు



పోలవరం, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల పంట అయిన పోలవరం బహుళార్ధ సార్ధక ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తి కావాలనే మంచి మనసుతో తూర్పు గోదావరి జిల్లాలోని ధవళేశ్వరంనుండి పోలవరం వరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులతో, వేలాది మంది కారకర్తలతో కలిసి పాదయాత్ర చేశామని పిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రాజెక్టు పూర్తికావాలని ఆకాంక్షిస్తూ చివరి రోజున స్థానిక భాను మిగతా 6లో

వై.ఎస్.మరణం తోనే: కేవీపీ

"దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి బ్రతికుంటే పోలవరం ప్రాజెక్టు ఎప్పుడో పూర్తయ్యేదని, దాని ఫలాలు కూడా ప్రజలకు అందేవని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు అన్నారు. పోలవరంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ నీటి విలువ తెలిసిన వ్యక్తి అని కొని యాడారు. ఆయన మరణం ఆంధ్ర రాష్ట్రానికి దురదృష్టమని వ్యాఖ్యానించారు."

ఇస్రో చైర్మన్‌గా శివన్

- నియమించిన కేంద్ర ప్రభుత్వం
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ప్రస్తుతం చైర్మన్‌గా కిరణ్ కుమార్
- 1982 నుంచి ఇస్రోలో శివన్



న్యూఢిల్లీ : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నూతన చైర్మన్‌గా ప్రముఖ శాస్త్రవేత్త కె. శివన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు బుధవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎ.ఎస్. కిరణ్‌కుమార్ పదవీ కాలం ముగియడంతో ఆయన స్థానంలో శివన్ నియమితులయ్యారు. 1982లో శివన్ ఇస్రోలో చేరారు. పీఎస్ఎల్‌వీ ప్రాజెక్టులో ఆయన కీలక పాత్ర పోషించారు. చైర్మన్ పదవిలో శివన్ మూడు సంవత్సరాల పాటు కొనసాగుతారు. 1980లో మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఆయన ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేశారు. అనంతరం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) నుంచి ఏరోస్పేస్‌లో మాస్టర్స్ ఇంజనీరింగ్ చేశారు. 2006లో ముంబయి ఐఐటీలో ఆయన ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో పీహెచ్‌డీ చేశారు. ఆయనకు చేసిన సేవలకు గాను ఎన్నో అవార్డులను అందుకున్నారు. మరి రెండు రోజుల్లో ప్రతిష్ఠాత్మకంగా ఇస్రో 100వ ఉపగ్రహంతో పాటు మరి 30 ఇతర ఉపగ్రహాలను ప్రయోగించనుండగా ఈ అధికారిక ప్రకటన వెలువడింది.

కృష్ణ నీటిపై కీలక తీర్పు
ఏపీకి 60 - తెలంగాణకు 50

- స్పష్ట, చేసిన కృష్ణా నీటి యాజమాన్య బోర్డు
- బుధవారం సమావేశమైన తెలుగు రాష్ట్రాల నీటి పారుదల శాఖ అధికారులు



హైదరాబాద్ : కృష్ణా నదిలో అందుబాటులో ఉన్న జలాలను ఆంధ్ర ప్రదేశ్ 60, తెలంగాణ 50 టీఎంసీలు చొప్పున వినియోగించుకోవాలని కృష్ణా నీటి యాజమాన్య బోర్డు స్పష్టం చేసింది. బోర్డు సభ్య కార్యదర్శి పరమేశం, తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఇఎన్‌సి) మురళీధర్, ఏపీ జల వనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు ఈ భేటీలో పాల్గొన్నారు. ఇప్పటి వరకు వినియోగించుకున్న నీటితో మిగతా 6లో

అమెరికాకు పాకిస్తాన్ జలక్

- ఇకపై సైనిక సహకారం అందించబోము
- నిఘా సహాయానికీ నిరాకరణ
- స్పష్టం చేసిన పాక్

6లో

కాళేశ్వరం మహాద్భుతం

- ఈ తరహా ప్రాజెక్టును దేశంలో ఇంత వరకూ చూడలేదు
- ఇది సమీకృత, బహుళార్ధ సాధక ప్రాజెక్టు
- కాళేశ్వరంపై కేంద్ర జల సంఘం ప్రతినిధుల ప్రశంసలు
- ప్రాజెక్టు ప్రాంతాన్ని కలయదిరిగి కేసీఆర్ సర్కారుపై అభినందనల వర్షం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కాళేశ్వరం పనుల పై కేంద్ర జలసంఘం సంతృప్తిని వ్యక్తం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు దేశ చరిత్రలోనే విభిన్న మైనదని కేంద్ర జలసంఘం ప్రతినిధుల బృందం వ్యాఖ్యానించింది. రెండు రోజులపాటు కాళేశ్వరం పనులు పరిశీలించిన ఈ బృందం సభ్యులు బుధవారం నాడు జలసౌధలో మీడియాతో మాట్లా డారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణ రంగంలో జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాల రీత్యా కూడా కాళేశ్వరం ప్రాజెక్టు అన్నీ విధాలా ప్రత్యేకమైనది గా సి.డబ్ల్యూ.సి.బృందం వ్యాఖ్యానించింది. ఇది సమీకృత, బహుళార్ధసాధక ప్రాజెక్టు అని కేంద్ర జల సంఘం ప్రాజెక్టుల అప్రైజల్ విభాగం చీఫ్ ఇంజనీర్ సి.కె.ఎల్.దాస్ అన్నారు. మిడ్ మానేరు, ఎస్.ఆర్.ఎస్.పి సహా పలు ప్రాజెక్టులకు కాళేశ్వరం ఆధారం కాబోతున్నదని చెప్పారు. ఇలా ఒక భారీ ప్రాజెక్టు మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

రూ.1500 కోట్లు ఇవ్వండి

- తెలంగాణకు మెగా లెదర్ పార్కు కేటాయించాలి
- ఫార్మా సిటీని ఇవ్వండి
- రాష్ట్రాభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరించాలి
- ఢిల్లీలో కేంద్రమంత్రులు సురేష్ ప్రభు, సుష్మా స్వరాజ్‌తో రాష్ట్ర మంత్రి కేటీఆర్ చర్చలు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం కేంద్రమంత్రి సురేశ్‌ప్రభుతో మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. అనంతరం మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి మెగా లెదర్ పార్కు కేటాయించాలని సురేశ్ ప్రభును కోరినట్లు చెప్పారు. హైదరాబాద్ ఫార్మాసిటీకి నిమ్జ్ స్టేటస్ ఇవ్వడంతోపాటు ఫార్మాసిటీ అభివృద్ధికి రూ.1500 కోట్లు ఇవ్వాలని కోరామని చెప్పారు. టీఎస్ఐపాస్‌కు వస్తున్న సానుకూల స్పందనను సురేశ్‌ప్రభుకు తెలిపినట్లు కేటీఆర్ చెప్పారు. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 22, 23న బయో ఆసియా సదస్సు జరుగనున్న నేపథ్యంలో.. ఈ సదస్సుకు హాజరు కావాలని సురేశ్‌ప్రభును ఆహ్వానించినట్లు వెల్లడించారు. నిజామాబాద్ స్పైస్ పార్క్‌కు రూ.20 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. సురేశ్‌ప్రభుతో పారిశ్రామిక కారిడార్ అంశ ంపై చర్చించామని, హైదరా బాద్-వరంగల్, హైదరా బాద్-రామగుండం, హైదరాబాద్ మిగతా 6లో

రిటైల్ విదేశీ పెట్టుబడులకు
తలుపులు బార్లా

- వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఓకే
- నిర్మాణ రంగంలో కూడా
- ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రివర్గం
- మోడీ అధ్యక్షతన సమావేశం



న్యూఢిల్లీ : విదేశీ మదుపర్లను ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. సింగిల్ బ్రాండ్ రీటైల్‌లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఆమోదం తెలుపుతూ కేంద్ర మంత్రివర్గం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఆటోమేటిక్ రూట్ ద్వారా 100 శాతం పెట్టుబడులు పెట్టేందుకు కేబినెట్ అంగీకారం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఆటోమేటిక్ రూట్ ద్వారా సింగిల్ బ్రాం డ్‌లో విదేశీ మదుపరులు 49 శాతం పెట్టుబడులు పెట్టేందుకు మాత్రమే వీలు ఉంది. అంతకు మించి పెట్టాలంటే ప్రభుత్వం అనుమతి తప్ప నిసరి. అయితే, ఇప్పుడు ఆ పరిమితిని కేంద్రం ఎత్తేసింది. విమానయానం, నిర్మాణ రంగం వంటి సంస్థల్లో 100 శాతం ప్రత్యక్ష పెట్టుబడులు పెట్టుకోవచ్చని సదరు వర్గాలు సూచించాయి. ఇప్పటికే సింగిల్ బ్రాండ్ రీటైల్‌లో 100 విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతులు ఉండగా ఆటోమేటిక్ రూట్‌లో ఈ పరిమితిని పెంచుతూ కేబినెట్ తాజాగా నిర్ణయం తీసుకుంది. అంతే కాకుండా, ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ ఎయిరిండియాలో విదేశీ ఎయిర్‌లైన్‌లు 49 శాతం పెట్టుబడులు పెట్టేందుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం వల్ల విదేశీ మదుపర్లు పెరిగే అవకాశమే గాక దేశీయంగా ఆర్థిక వృద్ధి రేటు, ఉపాధి పెరుగుతుందని నిపు ణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్- సెప్టెంబర్ కాలంలో భారత్‌లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 17 శాతం పెరిగి 25.35 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కాగా, కేబినెట్ నిర్ణయాన్ని కాన్ఫెడరేషన్ ఫర్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) తీవ్రంగా వ్యతిరేకించింది. దీని వల్ల రీటైల్ వ్యాపారంలోకి మల్టీ నేషనల్ కంపెనీలు సులువుగా వస్తాయని, దాంతో చిన్న కంపెనీలు దెబ్బ తింటాయని ఆరోపించింది.

అంతే ఇంతే!



జన్మభూమిలో అంతా మీ చుట్టూ తిరుగుతారేమో!

నేనొచ్చాక ఆదుకొంటా



- ప్రజా సంకల్పయాత్రలో మరో మైలురాయి
- 800 కిలో మీటర్లు దాటిన జగన్ నడక
- చెరకు పంటకు మద్దతు ధర ఇస్తాం
- చెరకు రైతులకు వైఎస్ జగన్ హామీ
- యాత్రలో రైతులతో ముఖాముఖీ పంట పరిస్థితి మద్దతు ధరపై ఆరా
- పాదయాత్ర 800 కిలోమీటర్లు దాటిన సందర్భంగా మొక్కనాటిన జగన్
- సమస్యలు వింటూ హామీ ఇస్తూ ముందుకు

(గంగాధర నెల్లూరు నుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : తాము అధికారంలోకి వచ్చాక చెరకు, బెల్లం తయారీ రైతులను ఆదుకుంటామని ప్రతిపక్ష నాయకుడు, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీయిచ్చారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా 58వ రోజు చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో ఆయన పాదయాత్ర చేశారు. గుండుపల్లిలో బెల్లం తయారీ రైతులతో వైఎస్ జగన్ మాట్లాడారు. పెట్టుబడి, మద్దతుధర గురించి రైతులను అడిగి తెలుసు కున్నారు. బెల్లానికి గిట్టుబాటు ధర లేకుండాపోతోందని మిగతా 6లో

'సూర్య' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చంద్రబాబు



కాకినాడ, మేజర్‌న్యూస్ ప్రతినిధి : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న సూర్య జాతీయ తెలుగు దినపత్రిక ఛైర్మన్ నూకారపు సూర్య ప్రకాశరావు, పద్మజాల ఆధ్వర్యంలో ప్రశంసనీయమైన పాత్రను పోషిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. బుధవారం కాకినాడ పర్యటనకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర మిగతా 6లో

బీసీ సంక్షేమ శాఖ క్యాలెండర్, వెబ్‌సైట్‌ను ఆవిష్కరించిన మంత్రి జోగు రామన్న


- ఇది బీసీ నామ సంవత్సరం
- బీసీల అభివృద్ధికి పక్కా ప్రణాళిక

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఇది బీసీ నామ సంవత్సరమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. బుధవారం సచివాలయంలోని తన చాంబర్‌లో అటవీ, బీసీ సంక్షేమ శాఖల క్యాలెండర్, బీసీ సహకార సమాఖ్యల వెబ్‌సైట్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల సమగ్రాభివృద్ధికి పక్కా ప్రణాళికలను రూపొందిస్తున్నామని తెలిపారు. బీసీ వర్గాలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం కేసీఆర్ దిశా, నిర్దేశం చేశారని, అందుకు అనుగుణంగా బీసీ ప్రజా ప్రతినిధులంతా కలిసి ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. నూతన సంవత్సరంలో బీసీ వర్గాల కోసం అనేక కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించి, వాటిని దశల వారీగా అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నెల మూడవ వారం నుంచి కేసీఆర్ చేతుల మీదుగా ప్రగతి భవన్‌లో ప్రారంభమయ్యే బీసీ కార్యక్రమాలు నిరంతరంగా అమలు అమలవుతాయని తెలిపారు. ప్రస్తుత బడ్జెట్‌తో పాటు రానున్న బడ్జెట్‌లోనూ బీసీలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేయనున్నారని మంత్రి తెలిపారు. అందులో భాగంగానే బీసీ సంక్షేమ సహకార సమాఖ్యకు సంబంధించిన వెబ్‌సైట్‌ను ప్రారంభించామని మంత్రి జోగు రామన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బాపురావు రాథోడ్, గడ్డం విఠల్‌రెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, బండ నరేందర్ రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు వకుళాభరణం కృష్ణమోహన్ రావు, బీసీ సంక్షేమ కార్యదర్శి బుర్రా వెంకటేషం, కమిషనర్ అనితా రాజేంద్ర, చందన్ మిత్రా, సైదా, అలోక్ కుమార్, మల్లయ్య భట్టు, రాజశేఖర్ తదితరలు పాల్గొన్నారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా నియమితులైన బుర్రా వెంకటేషం మంత్రి జోగు రామన్నను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ వర్గాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. బీసీ సంక్షేమ శాఖ నూతన కమిషనర్ అనితా రాజేంద్రకు కూడా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.




బీసీల బాట పట్టరేం!

- తెలంగాణను చూసీ స్పందించని ఏపీ నేతలు
- మిన్నకుంటున్న బీసీ మంత్రులు
- జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ నిల్
- బీసీ బిల్లు పెట్టేందుకు కేంద్రంపై ఒత్తిడి ఏదీ
- బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఏవీ
- క్రీమీలేయర్‌ను తక్షణమే తొలగించాలి



(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : 'అన్ని పార్టీల నేతలకు ఓట్ల సమయంలో గుర్తుకు వచ్చేది బీసీలే. అధికారంలోకి రావాలంటే వారి ఓట్లు ఎంతో కీలకం. కానీ అన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక బీసీలను పక్కనపెడుతున్నాయి. జనాభా దామాషా ప్రకారం ఇవ్వాల్సిన వాటాను ఇవ్వకుండా అధికారం చెలాయిస్తున్నాయి. అధికారం కోసం బతిమిలాడిన నేతలు అధికారం దక్కాక వారిని కరివేపాకులా పారేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికార పార్టీలోని మంత్రులు, ప్రజా ప్రతినిధులు కూడా తమ వర్గాలకు జరగాల్సిన న్యాయం గురించి మరిచి అధికారం కోసం అర్రులు చాస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో మా పార్టీకి బీసీలే వెన్నెముక అన్ని వెన్ను విరిచే రాజకీయా పార్టీల నేతలు తరువాత వారికి న్యాయంగా రావాల్సిన పదవులు, పథకాల్లోనూ కోత పెడుతున్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో బీసీలు తమ సత్తా చాటేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. తమ సమస్యలను పరిష్కరించని పార్టీలకు చుక్కలు చూపించేందుకు సన్నద్ధమవుతున్నారు. జనాభా ప్రాతిపదికన తమకు రావాల్సిన అన్ని రకాల రిజర్వేషన్లు వచ్చే వరకు పోరాటం చేసేందుకు సిద్ధమని అంటున్నారు' బీసీలకు సబ్‌ప్లాన్...బీసీల కోసం ఏమైనా చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటన చేస్తున్నా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీలకు అడుగడుగునా అన్యాయం చేస్తోంది. బీసీలకు రావాల్సిన అన్ని రకాల పథకాల్లోనూ నిర్లక్ష్యం చూపుతోంది. బీసీలకు న్యాయం చేయాల్సిన మంత్రులు వారి గురించి పట్టించుకోవడమే మరిచిపోయారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ సంఘాలు, నేతలు సమావేశాలు ఏర్పాటు చేసి వారి అవసరాలు తెలుసుకున్నా ఆంధ్రప్రదేశ్‌లో ఆ పరిస్థితి మాత్రం కనిపించడంలేదు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని, బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలన్న డిమాండ్లను నేతలు పక్కన పెడుతున్నారు. 70 సంవత్సరాల స్వతంత్ర్యంలో బి.సి లకు రాజ్యాంగబద్ధమైన ఫలితాలు అందడం లేదు. రాజ్యాంగ రచన సమయంలో బి.సి లకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెడితే ఇప్పటికే ఈ దేశంలో సామాజిక న్యాయం జరిగి ప్రగతిపథాన నడిచేవారమన్నారు. మన నల్ల దొరల కంటే తెల్లదొరల కాలం నాడే1921 లో ఎస్సీ/ఎస్టీ/బి.సి కమ్యూనల్ రోస్టర్ ద్వారా జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు కల్పించారు. కాని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బి.సి కులాలను అడుగడుగున అణచివేతకు గురిచేసి, అన్యాయం చేశారని బీసీ నేతలు గగ్గోలు పెడుతున్నా మంత్రులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ దఫా త్వరలో ఢిల్లీకి వెళ్లి బీసీలకు జరిగిన అన్యాయంపై అన్ని రాజకీయ పార్టీల నేతలను కలిసి బీసీ లకు రాజ్యాంగబద్ధమైన వాటా ఇవ్వాలని వత్తిడి తేవాలన్న ఆలోచన లేదంటున్నారు. చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయడంలోనూ పురోగతి లేదు. రాజకీయ రిజర్వేషన్లు కల్పించవలసిన ఆవశ్యకతను గట్టిగా సమర్పించారు. బీసీలకు విద్యా, ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయి. ఇక చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టడానికి అవరోధం ఏమిటని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ప్రశ్నించారు. సోదర ఎస్సీ, ఎస్టీలకు చట్ట సభలలో రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. బీసీలకు పెట్టడానికి అభ్యంతరమేమిటి? ఇది ప్రజాస్వామ్యం కాదా అనిని ప్రశ్నించారు. 70 సంవత్సరాల తర్వాత కూడా మొత్తం రాజకీయ రంగం సమీక్షిస్తే 56 శాతం జనాభా గల బి.సి లకు చట్ట సభలలో 12 శాతం ప్రాతినిధ్యం కూడా లేదు. 2600 బీసీ కులాల్లో 2560 కులాలు ఇంతవరకు పార్లమెంట్ గేటు దాటలేదు. 29 రాష్ట్రాల్లో 18 రాష్ట్రాల నుంచి ఇంతవరకు ఒక్క బీసీ ఎంపీ కూడా లేకపోవడం గమనార్హం. బీసీఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఉన్నత స్థాయి ఉద్యోగాలలో బీసీల పాతినిధ్యం 3 శాతం దాటడం లేదు. మొత్తం కేంద్ర ప్రభుత్వం అన్ని కేటగిరి ఉద్యోగాలలో బి.సి ల ప్రాతినిధ్యం 9 శాతం దాటడం లేదు. 70 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత 56 శాతం జనాభా గల బీసీలకు 9 శాతం ప్రాతినిధ్యం దాటకపోవడం చూస్తే బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేశ్నలు పెట్టడంతో పాటు, కేంద్రంలో ఖాళీగా ఉన్న 14 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలనీ కోరారు. అప్పుడే బీసీల ప్రాతినిధ్యం పెరుగుతుంది. న్యాయం జరుగుతుంది. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో సమన్యాయం జరిగే వరకు, ప్రజాస్వామ్య వాటా రాజ్యాంగబద్ధంగా ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తామని బీసీ నేతలు హెచ్చరిస్తున్నారు. పంచాయితీరాజ్ సంస్థలో బీసీల రిజర్వేషన్లను 34 హతం నుండి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలి. కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బీసీల జనాభా ప్రకారం 27 శాతం నుంచి 56 శాతంకు పెంచాలి. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి ఏటా 50 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటి యాక్టు మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి యాక్టును తీసుకురావాలి. జాతీయ బి.సి కమీషన్ కు రాజ్యాంగ భద్రత కల్పించాలని, ఎస్సీ/ఎస్టీ/బి.సి లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని, బీసీల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని కోరారు. కేంద్రంలో బీసీలకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ స్కీము, ఫీజుల రియంబర్స్ మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 14 లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలి, సుప్రీం కోర్టు-హై కోర్టుజడ్జీల నియామకాలలో ఎస్సీ/ఎస్టీ/బి.సి లకు రిజర్వేషన్లు పెట్టాలి. ప్రతిష్టాత్మకమైన ఐ.ఐ.టి, ఐ.ఐ.యం. కోర్సులు చదివే బీసీ విద్యార్థులు పూర్తి ఫీజులు చెల్లించాలి. కేంద్ర స్థాయిలో లక్ష కోట్ల బడ్జెట్‌తో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి. జాతీయ బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ రుణాలకు విధించిన షరతులను ఎత్తివేసి, ఏటా 20 వేల కోట్లు బడ్జెట్ కేటాయించి ప్రతి కుటుంబానికి 10 లక్షల నుండి 50 లక్షల వరకు 50 శాతం సబ్సిడితో మంజూరు చేయాలి. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బి.సి/ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లను సక్రమంగా అమలుచేయడం లేదు. మెరిట్ లో వచ్చిన వారిని ఓపన్ కంపెటిషన్ లో భర్తీ చేయాలి. కులాలు/వర్గాల ప్రమేయం లేకుండ రహస్య పద్ధతిలో ఇంటర్వ్యూలు జరపాలి.

ధర్మవరంలో నేడు చంద్రబాబు పర్యటన



అనంతపురం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ధర్మవరంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా బుక్కపట్నం చెరువులో జరిగే జలపూజలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, హిందూపురం ఎమ్మెల్యే, సినీ హీరో బాలకృష్ణ పాల్గొననున్నారు. ఇదిలా ఉండగా సీఎం పాల్గొనే ప్రాంతాలను ఎమ్మెల్యే వరదాపురం సూర్యనారాయణ(సూరి) తదితరులు బుధవారం పరిశీలించారు. అలాగే సీఎం పాల్గొనే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అటు అధికారగణం, ఇటు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆయా ఏర్పాట్లు చేశారు.

పోలవరం కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక
కాంగ్రెస్ నేత ఎన్.తులసిరెడ్డి



పశ్చిమగోదావరి, మేజర్‌న్యూస్ : పోలవరం ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక అని ఆ పార్టీ నేత నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. పోలవరంను సత్వరమే పూర్తి చేయాలంటూ పోలవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సత్యాగ్రహంలో ఏపీ పీసీసీ ఎన్.రఘువీరారెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు, జేడి.శీలం, కనుమూరి బాపిరాజు, పల్లంరాజు, తులసి రెడ్డి, వట్టి వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసీరెడ్డి మాట్లాడుతూ జలయజ్ఞం ద్వారా 11 ప్రాజెక్టులు పూర్తి చేశామని తెలిపారు.

ప్రతిపక్ష నేతలు అందుకే రోడ్లపై తిరుగుతున్నారు
హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ



అనంతపురం, మేజర్‌న్యూస్ : హిందూపురంలోని కొటిపి రోడ్డులో పీఎంఆర్‌వై పథకం ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బాలకృష్ణ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూపురాన్ని పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఏం చేయాలో తెలియకే ప్రతిపక్ష నేతలు రోడ్ల మీద తిరుగుతున్నారని విమర్శించారు.

టీఆర్ఎస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని, మూడున్నరేళ్ల పాలనలో కనీసం 4వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. బీసీల సమస్యలపై చర్చించకుండా ఎందుకు వివక్ష చూపుతున్నారని అసెంబ్లీలో ప్రశ్నించినందుకే..సీఎం కేసీఆర్ బీసీ నేతలతో సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లా డుతూ గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలలనే టీఆర్ఎస్ పాలకులు కొనసాగిస్తున్నారని, ముస్లిం రిజర్వేషన్ల పేరిట బీసీలకు అన్యాయం చేసేలా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో ఉద్దేశించిన 34శాతం రిజర్వేషన్లలో ముస్లింలకు ఈ పేరిట రిజర్వేషన్లు కల్పించడం వల్లే బీసీలు నష్టపోతున్నారని చెప్పారు. కుల మతాల పేరిట ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడటం దారుణమని, రాష్ట్రంలో ఈ ప్రభుత్వాన్ని మజ్లిస్ నడిపిస్తున్నదా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయని అన్నారు. ఎప్పటి నుంచో ఉద్యమిస్తున్న బీసీ సబ్‌ప్లాన్ ఊసే లేదని, వచ్చే బడ్జెట్‌లో బీసీలకు సబ్‌ప్లాన్ తీసుకరావాలని కె.లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

కాజీపేట నుంచి కరీంనగర్‌కు రైల్వేలైన్

- అధ్యయనానికి రైల్వే జీఎం సుముఖత
- రైల్వే బడ్జెట్ నేపథ్యంలో పలు ప్రతిపాదనలు
- దక్షిణ మధ్య రైల్వే జీఎంతో తెలంగాణ ఎంపీలు భేటీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాజీపేట నుంచి కరీంనగర్‌కు నేరుగా రైల్వేలైన్ నిర్మించేందుకు దక్షిణ మధ్య రైల్వే ప్రతిపాదనలు సిద్ధం చేసిందని టీఆర్ఎస్ ఎంపీ వినోద్ తెలిపారు. ప్రస్తుతం కాజీపేట నుంచి కరీంనగర్ వెళ్లేందుకు పెద్దపల్లి మార్గంలో రైల్వే లైన్ ఉన్నదన్నారు. కొత్త ప్రతిపాదనల ప్రకారం కాజీపేట నుంచి హుజురాబాద్ మీదుగా కరీంనగర్‌కు రైల్వేలైన్ నిర్మించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు అధ్యయనం చేయనున్నట్లు ఎంపీ వినోద్ తెలిపారు. కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో బుధవారం దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్ కుమార్‌యాదవ్‌తో తెలంగాణ ఎంపీలు సికింద్రాబాద్ రైల్ నిలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రానికి రైల్వే కేటాయింపులే ప్రాధాన్యాలు, పెండింగ్ పనులపై చర్చించారు. ఈ సమావేశానికి ఎంపీలు జితేందర్‌రెడ్డి, వినోద్, కే. కేశవరావు, నగేష్, గుత్తా సుఖేందర్‌రెడ్డి, సీతారాం నాయక్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పసునూరి దయాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, నంది ఎల్లయ్య తదితరులు హాజరయ్యారు. రైల్వే జీఎంతో సమావేశ అనంతరం ఎంపీ వినోద్ మీడియాతో మాట్లాడుతూ విభజన చట్టంలోని హామీలని నెరవేర్చాలని దక్షిణ మధ్య రైల్వే జీఎంను కోరినట్లు వినోద్ తెలిపారు. తెలంగాణలో మూడు రైల్వే లైన్లు మాత్రమే ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే కొత్తపల్లి - మనోహరాబాద్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పెద్దపల్లి - నిజామాబాద్ రైల్వే లైన్‌ను ఎలక్ట్రిఫికేషన్ చేయాలని కోరామని తెలిపారు. ఇందుకు టెండర్లు కూడా పిలిచినట్లు లిఖితపూర్వకంగా రైల్వే జీఎం సమాధానం ఇచ్చారని చెప్పారు. ఈ మార్గాన్ని ఎలక్ట్రిఫికేషన్ చేస్తే మెమో, లోకల్ రైళ్లు తిరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణలో జాతీయ రహదారులు, రైల్వే లైన్లు తక్కువగా ఉన్నాయని వినోద్ అన్నారు. ఈ క్రమంలో రైల్వే లైన్ల కిలోమీటర్లను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. నల్లగొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే ఆదాయంలో ముందు ఉందని, కానీ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. 1997లో నల్లగొండ - మాచర్ల మధ్య లైన్ మంజూరైనప్పటికీ, 20 ఏండ్లు అయినా పనులు ప్రారంభం కాలేదని ఎంపీ గుర్తు చేశారు. పగిడిపల్లి - నల్లపాడు డబ్లింగ్ పనుల గురించి అడిగితే కేంద్రం పట్టించుకోలేదని తెలిపారు. జగ్గయ్యపేట - మేళ్లచెర్వు గూడ్స్ మార్గాన్ని ప్యాసింజర్ లైన్‌గా మార్చాలని రైల్వే జీఎంకు విజ్ఞప్తి చేశామని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు.



ఆర్డీఎస్‌పై బహిరంగచర్చకు సిద్ధం
ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతుంటే కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేకపోతు న్నారని ఎమ్మెల్యే గువ్వలబాలరాజు అన్నారు. పాలమూరు, రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకం పనులు అనుకున్నదానికంటే వేగంగా జరుగుతున్నాయన్న ఆయన, ఆర్డీఎస్‌కు అన్యాయం చేసింది కాంగ్రెస్‌పార్టీయేనని అన్నారు. ఆర్డీఎస్‌పై ఎవరో ఏమి చేశారో బహిరంగ చర్చకు తాము సిద్ధమన్న బాలరాజు, దమ్ముంటే కాంగ్రెస్‌నేతలు చర్చకు రావాలని సవాల్ చేశారు. రాష్ట్ర భారీనీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎస్.ఎ.సంపత్ కుమార్ చేసిన ఆరోపణలు ఖండిస్తున్నట్టు బాలరాజు తెలిపారు.కాగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై మంత్రి హరీశ్‌రావు దిగజారి వ్యవహరిస్తున్నారని సంపత్ కుమార్ విమర్శించడం పట్ల బాలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. తుమ్మిళ్ల ప్రాజెక్టు నిర్మాణంపై మంత్రి అసలు విషయాన్ని వెల్లడిస్తే కాంగ్రెస్‌నేతలు మింగుడుపడడం లేదన్నారు.

చెక్కుల రూపంలో పంట పెట్టుబడి సహాయం

- రాష్ట్ర రైతాంగం కోరుతున్నారన్న మంత్రి పోచారం
- ముఖ్యమంత్రి నివేదిస్తామని వెల్లడి
- సీఎం ఆదేశాల మేరకు ఖరీఫ్ నుంచిసహాయం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : పంట పెట్టుబడి పథకం కింద చేసే ఆర్థిక సాయాన్ని చెక్కుల రూపంలోనే ఇవ్వాలని రాష్ట్రంలో మెజార్టీ రైతులు కోరుతున్నట్లుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై పంటపెట్టుబడిని ఎలా అందించాలన్నదానిపై చర్చించింది. సమావేశ అనంతరం మంత్రి పోచారం మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి రైతులకు ఎకరాకు రూ. 4 వేలు ఆర్థిక సాయం చేయనున్నట్లు తెలిపారు. రైతులకు పెట్టుబడి మద్దతు చెల్లింపు విధివిధానాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు దాదాపు 626 గ్రామాల్లో 62,371 మంది రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించామని చెప్పారు. పెట్టుబడి సాయం నేరుగా చెక్కుల రూపంలో ఇవ్వాలని ఎక్కువ మంది రైతులు కోరుతున్నారని మంత్రి చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 71 లక్షల 75 వేల మంది రైతులు ఉన్నట్లు అధికారులు గుర్తించారని వెల్లడించారు. సాగులో ఉన్న భూమి కోటి ఎకరాలకు పైగా ఉన్నదన్నారు. పరిమిత ఎకరాల వరకే పెట్టుబడి ఇవ్వాలన్న ఆలోచన ఏది ప్రభుత్వానికి ఇప్పటి వరకు లేదన్నారు. 92.7 శాతం మంది రైతులకు 10 ఎకరాల లోపు భూమి ఉన్నావారేనని పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. 0.28 శాతం మందికి మాత్రమే 20 ఎకరాల పైగా భూమి ఉందని వెల్లడించారు. ఈ పథకానికి ప్రతీ ఏటా ఐదారు వేల కోట్ల రూపాయాలు ఖర్చు అవుతుందన్న మంత్రి, నగదు కొరత రాకుండా చూడాలని కేంద్రం, రిజర్వ్ బ్యాంక్‌ను కోరుతామని పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చే ఖరీఫ్ నుంచి రైతులకు ప్రతి ఎకరానికి 4వేల రూపాయల గ్రాంట్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సబ్‌కమిటీ నిర్ణయాన్ని ముఖ్యమంత్రికి వివరిస్తామన్నారు. సీఎం తీసుకునే తుది నిర్ణయం ప్రకారం రైతులకు వ్యవసాయ పెట్టుబడి పథకాన్ని అమలు చేస్తామని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

చెక్‌రూపంలో పంట పెట్టుబడి అందించండి : రాష్ట్ర ప్రభుతం రైతులకుసాగుకుపెట్టుబడిగాఅందించనున్న ఆర్థిక సహాయ సహకారాన్ని ఏరూపంలో అందిస్తే రైతులకు ఎక్కువ ప్రయోజనకరం అనేవిషయంపై వ్యవసాయశాఖ క్షేత్రస్థాయిలో ఈనెల తొమ్మిదవ తేదీన ఒకసర్వేనిర్వహించింది. 30 జిల్లాలకుచెందిన 551 మండలాల్లోని 624 గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికారులు ఈ సర్వే నిర్వహించారు. సర్వేలోవివిధగ్రామాలకు చెందిన 62,677 మందిరైతులు పాల్గొన్నారు. ఖరీఫ్ నుంచి సాగుకు అందించనున్న పెట్టుబడిసహకారాన్నిఏరూపంలోఅందిస్తేబాగుంటుందన్న ప్రశ్నకు, మెజార్టీ రైతులు చెక్కురూపేణా సాగుపెట్టుబడిసహకారాన్ని అందిస్తే బాగుంటుందని పేర్కొన్నట్లు వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారథి తెలిపారు. తమకున్న బ్యాంకు ఖాతాల్లో సాగుకుపెట్టుబడిగా అందిస్తున్నమొత్తాన్ని జమచేస్తే బాగుంటుందని మరికొందరు అభిప్రాయపడ్డారని ఆయన తెలిపారు. ఇంకా కొంతమంది నగదురూపం లోసాగుకుపెటుబడి అందించాలని కోరినట్లు తెలిపారు. పోస్టాఫీసుల ద్వారా సాగుపెట్టుబడిసహకారాన్ని అందిస్తే బాగుంటుందని 6.81 శాతంమంది రైతులు సూచించారని చెప్పారు.

కోనసీమ వ్యాప్తంగా బీసీ నేతల హౌస్ అరెస్ట్




కాకినాడ, మేజర్‌న్యూస్ : కోనసీమ వ్యాప్తంగా పలువురు బీసీ నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అమలాపురంలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కుడిపూడి సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కుడిపూడి చిట్టబ్బాయి తదితరులను కూడా అరెస్ట్ చేశారు. బుధవారం కాకినాడలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన ఉంది. సీఎం పర్యటన నేపథ్యంలో ఛలో ముమ్మిడివరం కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సీఎం పర్యటనను అడ్డుకుంటారనే కారణంతో కోనసీమ వ్యాప్తంగాగల బీసీ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు.

విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాలన్నీ కమిషన్ల కోసమే

- ఇండియాబుల్స్ కంపెనీపై అంత ప్రేమ ఎందుకు?
- గుజరాత్ కంపెనీ కాపాడటానికి రోజువారీ కొనుగోళ్లు
- విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- కాంగ్రెస్ నేత, కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఇండియా బుల్స్ కంపెనీని కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం రోజువారీగా విద్యుత్ కొనుగోళ్లు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నేత, కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి అన్నారు. ఇండియా బుల్స్ కంపెనీపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అంత ప్రేమేందుకు పుట్టిందో చెప్పాలన్నారు. గుజరాత్ చెందిన కంపెనీపై ఎందుకంతా జాలి చూపిస్తున్నారో వెల్లడించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతుల కోసం ఎంతైనా వెచ్చించి విద్యుత్ కొనుగోలు చేస్తామన్న కేసీఆర్ వ్యాఖ్యల వెనుక రైతులపై కంటే, కమీషన్లపై మాత్రమే ప్రేమ కనిపిస్తోందంటూ రేవంత్ ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 24 గంటల విద్యుత్ వెలుగుల వెనుక ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చీకటి ఒప్పందాలున్నాయన్నారు. తక్కువ ధరకే విద్యుత్ ఇస్తామని కేంద్రం చెబుతున్నా , రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఛత్తీస్‌గఢ్‌తో ఒప్పందాలు చేసుకుందన్నారు. విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాలన్నీ కూడా కమీషన్ కోసమే చేసుకుంటున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన, ప్రారంభించబోతున్న విద్యుత్ ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేట్ సంస్థల నుంచి విద్యుత్ కొనుగోలు వెనుక అంతర్యం ఏమిటో టీఆర్ఎస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.



విద్యుత్ తక్కువ ధరకు అందించడానికి అనేక సంస్థలు ముందుకొస్తున్నా, ఎందుకు అధిక ధరలు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఒప్పందాల కొనుగోళ్లను బయటపెట్టాలని రేవంత్ అన్నారు. అఖిలపక్షం నిర్వహించి విద్యుత్ కొనుగోళ్ల, ఒప్పందాలన్నీ బయట పెట్టాలన్నారు. 24 గంటల విద్యుత్ కొనుగోళ్ల వెనుక అక్రమాలు జరుగుతున్నాయని రేవంత్ ఆరోపించారు. విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని ముఖ్యమంత్రి కావాలనే పక్కనబెట్టారన్నారు. 24 గంటలు నిరంతర కరెంటు ఇస్తామని ముఖ్యమంత్రి డబ్బాలు కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని 18 తండాలకు నేటికి కరెంటు లేదన్నారు. సొంత శాఖలో పరిస్థితులు కూడా తెలియని దుస్థితిలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఉన్నారన్నారు.

బుగ్గన వాస్తవాలను వక్రీకరించి మాట్లాడుతున్నారు : టీడీపీ నేత లంకా



గుంటూరు, మేజర్‌న్యూస్ :బుగ్గన వాస్తవాలను వక్రీకరించి మాట్లాడు తున్నారని టీడీపీ నేత లంకా దినకర్ మండిపడ్డారు.. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పీఏసీ చైర్మన్ పదవికి మచ్చ తెచ్చే విధంగా బుగ్గన నడుచుకోవద్దని సూచించారు. లెక్కలు తెలియకుండా అసలు తెలుసుకునే ప్రయత్నం చేయకుండా బుగ్గన మాట్లాడటం సిగ్గుచేటన్నారు. పెన్షన్లు, రుణమాఫీ లాంటి సంక్షేమ పథకాలకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే బుగ్గనకు కనిపించడం లేదా అని లంకా దినకర్ ప్రశ్నించారు.



చంద్రబాబుకు ఆ దమ్ముందా : వైసీపీ నాయకురాలు వాసిరెడ్డి పద్మ

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఇందిరా సాగర్ పోలవరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ)తో విచారణకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారా అని వైసీపీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ ప్రశ్నించారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలవరంపై విచారణ జరిపితే చంద్రబాబు నెలరోజుల్లోపే జైలుకు వెళ్తారని చెప్పారు. ప్రభుత్వం ప్రాజెక్టు అంచనాలను మూడింతలు పెంచి, రెండింతలు మింగుతోందని ఆరోపించారు. ముఖ్యమంత్రికి దమ్ముంటే సీబీఐ విచారణకు సిద్ధం కావాలన్నారు. పెట్టుబడులపై చంద్రబాబు తప్పుడు లెక్కలు చెబుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అపోలో టైర్స్ రూ.1,800 కోట్లు పెట్టుబడి పెడుతోందని ప్రభుత్వం ఊదరగొట్టిందని అన్నారు. కంపెనీ వెబ్‌సైట్లో చూస్తే రూ. 525 కోట్ల పెట్టుబడులను మాత్రమే పెడుతున్నట్లు ఉందని చెప్పారు. విశాఖపట్టణంలో జరిగిన పారిశ్రామికవేత్తల సదస్సుపైనా ప్రభుత్వ పెద్దలు చెప్పిన మాటలన్నీ పచ్చి అబద్దాలని ఆరోపించారు. ఇప్పటివరకూ రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరియాని ప్రభుత్వం చెబుతుంటే, కేంద్రం మాత్రం రూ.12 వేల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు మాత్రమే జరిగాయని పేర్కొంటోందన్నారు. జీడీపీ విషయంలోనూ చంద్రబాబు కల్లబుల్లి మాటలు చెబుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అపోలో టైర్స్ పెట్టుబడి, జీడీపీలపై వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు

జాబ్ రావాలంటే బాబు పాలన పోవాలి

- వైసీపీ ఎమ్మెల్యే రోజా విమర్శ
- చెవిలో పూలతో నిరసన
- పాల్గొన్న వైసీపీ నేతలు-నిరుద్యోగ యువత





పుత్తూరు, మేజర్‌న్యూస్ : జాబు రావాలంటే రాష్ట్రంలో బాబు పాలన అంతం కావాలని వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, నగరి ఎమ్మెల్యే రోజా పిలుపునిచ్చారు. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి ప్రత్యేక హోదా హామీలు అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా చెవిలో పూలతో పట్టణంలోని ఆరేటమ్మ ఆలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ఆమె బుధవారం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటికో ఉద్యోగం లేకపోతే నిరుద్యోగ భృతి అని హామీ ఇచ్చిన చంద్రబాబు నిరుద్యోగులను నిలువునా ముంచారని ధ్వజమెత్తారు. జిల్లా నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్, అమర్‌నాథ్‌రెడ్డిలు మంత్రులుగా ప్రాతినిథ్యం వహిస్తున్నప్పటికీ వారు యువతకు ఉద్యోగాలు కల్పించలేని అసమర్థులని దెప్పిపొడిచారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా సీఎం చంద్రబాబు యువతకు అన్యాయం చేస్తున్నారని రోజా విమర్శించారు. కొత్తగా ఉద్యోగాలు కల్పించకపోగా సుమారు 25 వేల కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించి వారి కుటుంబాలను వీధిన పడేసిన ఘనత బాబుకే దక్కుతుందన్నారు. ప్రత్యేక హోదా హామీని ఓటుకు నోటు కేసుతో తాకట్టు పెట్టి యువత ఆశలకు సజీవ సమాధి కట్టిన బాబు పాలనకు చరమ గీతం పాడేందుకు యువత ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. లోకేష్‌కు జాబ్ వచ్చింది నిరుద్యోగులకు జాబ్ రాలేదు గాని ముఖ్యమంత్రి చంద్రబాబు కుమారుడు లోకేష్‌కు మాత్రం మంత్రి ఉద్యోగం వచ్చిందని పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఎద్దేవా చేశారు. ప్రత్యేక హోదా అంశాన్ని ఓటు నోటు కేసుతో ఢిల్లీ పెద్దలకు తాకట్టు పెట్టి చంద్రబాబు నిరుద్యోగులను నట్టేట ముంచారని ఆరోపించారు. అంతకుమునుపు నిరుద్యోగులను వంచించిన రాష్ట్ర ప్రభుత్వంపై అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సలాం బాబు, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్యాంలాల్, ఇమామ్, యువజన విభాగం చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మధు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్ రాయల్, డీఎన్ ఏలుమలై పాల్గొన్నారు

ప్రజాసంకల్పయాత్ర 59వ రోజు షెడ్యూల్ ఇలా : ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ వైసీపీ అధినేత, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర చిత్తూరు జిల్లాలో దిగ్విజయంగా కొనసాగుతోంది. పాదయాత్రలో భాగంగా 59వ రోజు షెడ్యూల్ విడుదల అయింది. గురువారం ఉదయం గుండుపల్లి నుంచి పాదయాత్ర ప్రారంభం కానుంది.

వెదురుకుప్పం, కాపు మొండివెంగన పల్లి, బలిజ మొండివెంగన పల్లి, కమ్మకండ్రిగ, బ్రాహ్మణపల్లి, అనుంపల్లి, నెమ్మలగుంట పల్లి, నూతిగుంట పల్లి, బీరమాకుల కండ్రిగ వరకూ 59వ రోజు పాదయాత్ర కొనసాగుతుంది. ఈ మేరకు పాదయాత్ర షెడ్యూల్‌ను వైసీపీ ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం బుధవారం సాయంత్రం విడుదల చేశారు.

జన్మభూమిలో మంత్రి మాణిక్యాలరాలు అసహనం



తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: రామన్నగూడెంలో ఏ కార్యక్రమాలకు నన్ను పిలవడంలేదు, నా పాత్ర లేకుండా ఇక్కడ ఏ పనీ జరగదు, నా నియోజకవర్గంలో నన్నే అంటరానివాడిగా చూసే పరిస్థితి ఏర్పడింది అని దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను నిలదీయాలని ప్రయత్నిస్తే ప్రభుత్వాన్నే నిలదీస్తా, నన్ను కట్ చేయాలని ప్రయత్నిస్తే ఆంధ్రప్రదేశ్‌ను కూడా కట్ చేస్తా అని దురుసుగా వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం మండలం రామన్న గూడెంలో జరిగిన జన్మభూమి సభలో మంత్రి పై విధంగా నోరు జారారు. అసభ్య పదజాలంతో మాట్లాడారు. గ్రామ సభలో జెడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజుపై మంత్రి మాణిక్యాలరావు ఇలా ఘాటు వ్యాఖ్యలు చేశారు

మేడారం జాతరకు నాలుగు వేల బస్సులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 3వతేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు వివిధ డిపోలకు చెందిన 4000 ప్రత్యేక బస్సులను నడిపేందుకు తెలంగాణ ఆర్టీసీ సిద్ధమైంది. అవసరాన్ని బట్టి మరో 200 బస్సులు అదనంగా నడిపేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఆయా ప్రాంతాల నుంచి నడిపే సర్వీసుల ఛార్జీలనూ ఖరారు చేసింది. వరంగల్ రీజియన్ నుంచి 2,150 బస్సులు, కరీంనగర్ నుంచి 520, ఖమ్మం-380, సికింద్రాబాద్- 250, ఆదిలాబాద్- 300, రంగారెడ్డి-100, మెదక్ నుంచి 50 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. ఆయా సర్వీసుల ద్వారా ఈ దఫా 20 లక్షల మంది భక్తులను జాతరకు చేరవేసేందుకు ప్రణాళిక రూపొందించామని, తద్వారా దాదాపు రూ.30 కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నామని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

చోరులొచ్చారు తస్మాత్ జాగ్రత్త

- తెలుగు రాష్ట్రాలలో దొంగల ముఠాల హల్‌చల్
- ఫలితాలివ్వని సిసిటిఎస్ఎస్ విధానం
- గల్లీల్లో కనిపించని పోలీసుల గస్తీ



(హైదరాబాద్, క్రైం బ్యూరో): ఇంటికి వేసిన తాళం వేసినట్లే ఉంటుంది. వేసిన తాళం వేసినట్లే ఉంటుంది కానీ చోరీ జరిగిపోయింటుంది. తాళం కనిపించిన ఇంటిని టార్గెట్ చేసుకుని దొంగతనాలు చేసే ముఠాలున్నాయి జాగ్రత్త. ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాలలో ఇళ్ల దొంగతనాల కేసులు అధికమవుతున్నాయి. ఏమాత్రం ఇంటి నుంచి బయటకు వెళితే దొంగలు ఇళ్లలోకి చొరబడి ఎంచక్కా చోరీలు చేస్తున్నారు. క ష్టపడి సంపాదించిన సొమ్మును చోరమహాశయులు దోచుకుపోతున్నారు. కొన్ని సందర్భాల్లో కుటుంబ సభ్యులు ఇంట్లో ఉండగానే వారిని నిర్బంధించి,ఆపై బెదిరించి దోపిడీకి పాల్పడుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే తెలుగురాష్ట్రాల్లో 35వేత దొంగతనాల కేసులు నమోదయ్యాయి. గత మూడేళ్లుగా ఈ దొంగతనాలను పరిశీలిస్తే ప్రతీ ఏటా సంఖ్యపెరుగుతూనే ఉంది. 2014లో 39వేల కేసులు నమోదుకాగా, 2015లో 41వేలు, 2016లో 45వేలు, 2017 నాటికి తెలుగురాష్ట్రాలలో 58వేల కేసులు నమోదయ్యాయి. తెలుగురాష్ట్రాలతోపాటు పొరుగున ఉన్న రాష్ట్రాల నుంచి దొంగల ముఠాలు చొరబడి చోరీలకు తెగబడుతున్నారు. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ తిరుగుతున్నా మరోపక్క దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. అంతేకాకుండా పగటి పూట దొంగతనాల సంఖ్య సైతం గణనీయంగా పెరుగుతూనే ఉన్నాయి. ఇటీవల కాలంలో ప్రకాశం జిల్లాలో ఒకేరోజు వరుసగా మూడు దొంగతనాలు చోటుచేసుకున్నాయి. అదేవిధంగా ఉమ్మడి రాజధాని హైదరాబాద్ నగరంలో దొంగతనాలు నిత్యం జరుగుతూనే వున్నాయి. ఖాళీగా ఉన్న ఇళ్లు చూస్తామని నమ్మబలికి ఆపై ఒంటరిగా ఉన్న మహిళలపై దాడీ చేసి ఇంట్లోని విలువైన వస్తువులు దొంగలించిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇదిలావుండగా పొరుగు రాష్ట్రాల నుంచి దొంగల ముఠాలు వచ్చి తెలుగురాష్ట్రాలలో నేరాలకు, దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే దొంగల ముఠాలు నెల రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లోనే సంచరిస్తూ దొంగతనాలకు పాల్పడుతుంటాయి. ఈ ముఠాల్లో కుటుంబ సభ్యులంతా నేరాలకు పాల్పడేందుకు సిద్ధంగా ఉంటారు. ముఠాల్లో అనేక రకాలు ఉంటాయి. వారు చేసే దొంగతనాలను బట్టీ పోలీసులు వారు ఏ ముఠా వారన్నది గుర్తిస్తారు. వారు ఏ ప్రాంతం నుంచి వచ్చారో కనిపెట్టేస్తారు. పట్టణాల శివారులో మకాం వేసి అక్కడే వంటలు వండుకుని తింటారు. మహిళలు వంట, వసతి ఏర్పాట్లలో నిమగ్నం కాగా పురుషులు పట్టణంలో కొత్తగా ఏర్పడుతున్న కాలనీల్లో పర్యటించి పరిస్థితులను గమనిస్తారు. ఒంటరిగా ఉన్న కుటుంబాలు, తాళం వేసి ఉండే ఇళ్లు, పట్టణానికి దూరంఅ ఉండే ఇళ్లను వీరు దొంగతనాలకు టార్గెట్‌గా ఎంచుకుంటారు. అదేవిధంగా మరికొంత మంది ఉదయం వేళల్లో భార్యభర్తలు కార్యాలయాలకు వెళ్లిపోయే సమయాన్ని గుర్తించి తాళాలు బద్దలు కొట్టి లోనికి చొరబడి చోరీ చేస్తారు. ఈ ముఠాలు రెండు మూడు రోజులకు ఒకసారి మకాం మార్చివేస్తూ ఉండటంతో పోలీసులకు వీరి ఆచూకీ తెలుసుకోవడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు జిల్లాల్లో పర్యటిస్తూ దొంగతనాలు చేస్తున్నారు. ఇద్దరు, ముగ్గురు కలిసి ఒక ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడుతారు. తరచూ పోలీసులకు పట్టుబడి కొంతకాలం జైలు జీవితాన్ని కూడా గడుపుతారు. అయితే విడుదల అయిన తరువాత తిరిగి మళ్ళీ దొంగతనాలు చేస్తూ తిరుగుతుంటారు. వీరు ఎక్కువగి తాళం వేసి ఉన్న ఇళ్లలోనే దొంగతనాలు చేస్తుంటారు. కాగా దొంగతనం జరిగిన విధానాన్ని బట్టీ పోలీసులు దొంగలు ఎక్కడి నుంచి వచ్చారో తెలుసుకుని ఆయా ప్రాంతాల పోలీసులకు హెచ్చరికలు చేస్తుంటారు. దొంగతనాలకు అలవాటు పడిన చాలా కుటుంబాలు తమ నివాసం ఉంటున్న ప్రాంతం, జిల్లాలో కాకుండా దూరప్రాంతాలకు వెళ్ళి నేరాలకు పాల్పడుతున్నారు. పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ తిరిగినా, ఎన్ని చర్యలు తీసుకున్నా దొంగతనాలు మాత్రం అరికట్టలేకపోతున్నారు. ప్రధానంగా ఇళ్లకు తాళం వేసి రెండు మూడు రోజులకు మించి ఇతర ప్రాంతాలకు వెళ్లే కుటుంబాలు ముందుగానే ఈ విషయాన్ని సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయడం వల్ల సదరు పోలీసులు ఆయా ఇళ్లపై నిఘావేసే అవకాశం ఉంటుంది. రాత్రి వేళల్లో పోలీసు వ్యాను ఒకటికి రెండు సార్లు ఆ కాలనీల మీదుగా వెళితే దొంగలు ఆయా ప్రాంతాలలో నేరాలకు పాల్పడేందుకు భయపడతారు. అదేవిధంగా కుటుంబ సభ్యులు ఉద్యోగాలు, వ్యాపారాల కారణంగా బయట తిరిగే పరిస్థితులు ఉంటే ఇంట్లో పెద్ద మొత్తంలో నగదుకానీ, నగలు కానీ విలువైన వస్తువులు ఉంచకపోవడం మంచిదని పోలీసులు వివరిస్తున్నారు. వాటిని బ్యాంకు లాకర్లదలో ఉంచుకోవాలని పోలీసులు సూచనలు చేస్తున్నారు.

ఇదిలావుండగా గత కొంతకాలంగా తెలుగు రాష్ట్రాలలో అంతరాష్ట్ర దోపిడీ దొంగల కార్యకలాపాలు అధికమయ్యాయి. మహారాష్ట్ర, చత్తీస్‌గడ్, ఓరిస్సా, కర్ణాటక, బీహార్ తదితర రాష్ట్రాలకు చెందిన దొంగలు తెలుగు రాష్ట్రాలపై దృష్టిసారించారు. సుమారు రెండు మూడు దశాబ్దాల నుంచి వీరి కార్యకలాపాలు తెలుగు రాష్ట్రాలలో జోరుగా సాగుతున్నాయి. ఇటీవల కాలంలో రవాణా మార్గాలు అభివృద్ధి చెందడంతో స్థానిక సమస్యలపైనే పోలీసులు ఎక్కువగా దృష్టి సారిస్తుండటం వీరికి కలిసివచ్చింది. గత పదేళ్లుగా తెలుగు రాష్ట్రాలలో జరిగిన భారీ చోరీలలో ఎక్కువగా ఇతర రాష్ట్రాల వారి పాత్ర ఉందని పోలీసులు రికార్డులు తెలియజేస్తున్నాయి. ఇక్కడ నేరాలు చేస్తూ సరిహద్దులు సులభంగా దాటి పోతుండటంతో వీరిని పట్టుకోవడం, ఆపై కనిపెట్టడం పోలీసులకు తలకు మించిన భారంగా మారింది. కాగా కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అంతరాష్ట్ర దోపిడి దొంగలను పట్టుకునేందుకు భారీ ప్రాజెక్టులు చేపట్టారు. ఇందులో భాగంగా క్రైం క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్కింగ్ సిస్టమ్(సిసిటిఎస్ఎస్) విధానాన్ని రూపకల్పన చేశారు. దేశ్యాప్తంగా సుమారు 14 వేల పోలీసుస్టేషన్లతోపాటు సర్కిల్, సబ్‌డివిజనల్, జిల్లా, రేంజి, రాష్ట్ర స్థాయిల్లో ఒకదానితో ఒకటి అనుసంధానం చేశారు. అయిన్పటికీ పూర్తిస్థాయిలో ఫలితాలు రావడం లేదని కొందరు పోలీసు ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

నాంపల్లి కోర్టుకు హాజరైన యాంకర్ రవి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : బుల్లితెర వ్యాఖ్యాత్ రవి బుధవారం నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. గతంలో నటుడు చలపతిరావు మహిళలపై చేసిన అసభ్య వ్యాఖ్యలను రవి సమర్థించాడనే అభియోగంపై కోర్టుకు హాజరుకావాల్సి వచ్చింది. కోర్టు విచారణ ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం ఈ కేసు ఫిబ్రవరి 7వ తేదీకి వాయిదా పడింది. ఈ అంశం గతంలో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. చలపతిరావుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ఓ కార్యక్రమంలో చలపతిరావు చేసిన వ్యాఖ్యలను అక్కడే యాంకర్‌గా ఉన్న రవి సమర్థించాడనేది ఆయనపై అభియోగం. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. కొన్ని వ్యక్తిగత విషయాలు ఉంటాయి. వాటిని బయటపెట్టకూడదని అనుకుంటున్నా. ఇది మీ అందరికీ తెలుసు. కానీ నేను చెప్పదలచుకోలేదు. కేసు విచారణను ఫిబ్రవరి 7వ తేదీకి వాయిదా వేశారు. అక్కడ చెబుతా. నేను ఇప్పుడు మాట్లాడదలచుకోలేదు. దీని వల్ల జనాలకు మసాల దొరుకుతుంది. జనాలు మాట్లాడుకుంటున్నారు. అది నాకు నచ్చడం లేదు. నేను చాలా ఇరుకున్నాను. ఇప్పుడు చాలా మారాను. లేనిపోనిది సృష్టించి రాసుకుంటున్నారు. అందుకే ఇప్పుడేమీ నేను మాట్లాడదలుచుకోలేదు. దయచేసి అర్థం చేసుకోండి. అంటూ కోరారు.

విద్యుత్ కొనుగోళ్లపై సవాళ్లు- ప్రతిసవాళ్లు

- చర్చకు రె'డీ' అన్న అధికార, ప్రతిపక్షం
- 12న చర్చకు సిద్ధమన్న కాంగ్రెస్
- వేదిక నిర్ణయించాలంటూ పరస్పరం ఆఫర్





హైదరాబాద్, మేజర్‌న్యూస్: విద్యుత్ ఒప్పందాలు, కొనుగోళ్ల వ్యవహారంపై అధికార టీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు సవాళ్లు-ప్రతిసవాళ్లకు దిగారు. విద్యుత్ శాఖలో ఎటువంటి అక్రమాలు జరగలేదని నిరూపిస్తామని అధికారపక్షం అంటే, అవకతవకలు జరిగినట్టు తేలుస్తామని ప్రధానప్రతిపక్షం అంటోంది. ఈ నేపథ్యంలో టీఆర్ఎస్ ఎంపీ బాల్క సుమన్, కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి సవాల్, ప్రతిసవాల్ విసురుకున్నారు. బహిరంగ చర్చకు ఎక్కడైనా సిద్ధమని పరస్పరం ప్రకటించారు.

దమ్ముంటే చర్చకు రా - సుమన్ : 'రేవంత్‌కు దమ్ముంటే విద్యుత్ శాఖపై బహిరంగ చర్చకు రావాలి. స్థలం, సమయం మీరు నిర్ణయించినా అభ్యంతరం లేదు. మేము చెప్పేవి అబద్ధాలైతే నేను ముక్కును నేలకు రాస్తా. మీరు చెప్పేవి అసత్యాలైతే అబిడ్స్ చౌరస్తాలో ముక్కు నేలకు రాయాలి. గాంధీభవన్ అబద్ధాల భవన్‌గా మారిందంటూ' పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ విరుచుకుపడ్డారు.

ఎక్కడైనా ఓకే - రేవంత్ : 'ఈనెల 12న మధ్యాహ్నం 12 గంటలకు చర్చకు మేము రెడీ. ఎక్కడికి రావాలో మీరే చెప్పండి. ప్రగతిభవన్‌లోనైనా మాకు అభ్యంతరంలేదు. విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల నిర్మాణంలో అక్రమాలను మేము నిరూపిస్తాం. ఎవరు మాట్లాడుతున్నది తప్పో, ఎవరు ముక్కును నేలకు రాస్తారో ప్రజలే నిర్ణయిస్తారని' కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి అన్నారు.

కుటుంబ పెద్దలా గవర్నర్ వ్యవహరించడంలేదు
బీజేపీ నేత విష్ణుకుమార్‌రాజు

విశాఖ, మేజర్‌న్యూస్: గవర్నర్ ఏ రోజైనా కుటుంబ పెద్దలా వ్యవహరించారా అని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు. ఏపీలో పట్టుమని వారం రోజులైనా ఉన్నారా అని ఆయన నిలదీశారు. నాలా బిల్లును ఆరు నెలలుగా పెండింగ్ పెట్టారని, గవర్నర్ కార్యాలయం సరిగా పనిచేయడం లేదని విష్ణుకుమార్‌రాజు తీవ్ర ఆరోపణలు చేశారు. ఏపీకి ప్రత్యేకంగా గవర్నర్ కావాలని పార్టీలకు అతీతంగా ఎంపీలందరూ కేంద్రాన్ని కోరాలని, తాము కూడా కేంద్రం, బీజేపీ అధిష్టానాన్ని కోరతామని విష్ణుకుమార్‌రాజు అన్నారు.

ఒంటేరు ప్రతాప్‌రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలి: రమణ




హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నేతను అరెస్టు చేయడంపట్ల ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ తీవ్రంగా ఖండించారు. టీడీపీ రైతు విభాగం అధ్యక్షుడు, సిద్దిపేట పార్టీ అధ్యక్షుడు ఒంటేరు ప్రతాప్‌రెడ్డిపై అక్రమ కేసులు పెట్టి రెండోసారి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడాన్ని రమణ ఖండించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఒంటేరు ప్రతాప్‌రెడ్డికి పెరుగుతున్న ప్రజాదరణ చూసిన ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు పెట్టిందన్నారు. ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన సంఘటనను అడ్డం పెట్టుకుని అక్రమ కేసులు పెడుతున్నారని, గురువారం లోగా ప్రతాప్ రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలని, అలాగే ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులపై పెట్టిన కేసులన్నీ ఉపసంహరించుకోవాలని తెలిపారు. లేని పక్షంలో 12వ తేదీన ఉదయం 10 గంటలకు బేగంపేటలోని సీఎం క్యాంపు కార్యాలయం ప్రగతి భవన్ ముందు టీడీపీ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని రమణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రజా సమస్యలపై యువత పోరాటం చేయాలి ప్రజాసమస్యలపై పోరాటం చేసేందుకు యువత ముందుకు రావాలని టీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ పిలుపునిచ్చారు. బుధవారం ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో టీటీడీపీ అనుబంధ సంఘం తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎన్ఎస్ఎఫ్) 2018 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు మోత్కుపల్లి నర్సింహులు, కొత్తకోట దయాకర్ రెడ్డి, ఎం.అమర్‌నాథ్ బాబు, బండ్రు శోభారాణి, తెలుగు యువత అధ్యక్షుడు టి.వీరేందర్ గౌడ్, బూర్గుల రమాకాంత్ గౌడ్, ఎస్.ప్రసాద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

- అందుకు రాజ్యాంగ సవరణ చేయాలి
- బీసీలు తమ హక్కులకోసం ఐక్యంగా ఉద్యమించాలి
- త్వరలో పార్లమెంటు వద్ద బీసీల భారీ ప్రదర్శన
- బీసీ వైద్యారోగ్యశాఖ ఉద్యోగుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, అందుకు రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని జాతీయ బీసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం కోఠిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్య-ఆరోగ్య శాఖ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బి.శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ ఉద్యోగులంతా ఐక్యంగా ఉద్యమించి తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం త్వరలో పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహిస్తామని చెప్పారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యాంగపరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవని ఆయన స్పష్టం చేశారు. గతంలో పాలించిన కేంద్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం, బిసి వ్యతిరేక వైఖరి అవలంభించడం మూలంగానే పెట్టలేదన్నారు. రాజ్యాంగబద్ధమైన మండల కమిషన్ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసిందన్నారు. అలాగే ఇటీవల సుప్రీం కోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు ఇచ్చినట్లు కృష్ణయ్య చెప్పారు. అన్ని వైపుల నుంచి బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సులు, తీర్పులు ఉంటే కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. కేంద్రస్థాయి ఉద్యోగులలో 54లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులలో బీసీలు కేవలం 4లక్షల 62 వేల మందే ఉన్నారని, కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 14లక్షల ఉద్యోగాల భర్తీకై చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. బీసీ వర్గానికి చెందిన నాయకుడు నరేంద్రమోడీ ఉన్నారని, ఇప్పుడైనా బీసీలకు ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇవ్వకపోతే పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, డాక్టర్ ప్రవీణ్, వెంకటేశ్వర్ రడ్డి, ప్రకాష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ నగరంలో నిషేధాజ్ఞలు
10నుంచి 16వరకు అమలు : సిటీ సిపి వీవీ శ్రీనివాసరావు



హైదరాబాద్,మేజర్‌న్యూస్: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం తాగి ఇతరులకు ఇబ్బంది కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిటీ పోలీస్ కమిషనర్ వీవీ శ్రీనివాసరావు హెచ్చరించారు. తాగి రోడ్లపై తిష్ట వేయడం.. బస్టాపులు, ఇతర ప్రాంతాల్లో ప్రజలను ముఖ్యంగా చిన్నారులు, మహిళలను వేధించడం లాంటి చర్యలు పోలీసుల దృష్టికి వచ్చాయన్నారు. దాంతో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం లాంటి చర్యలను నిషేధిస్తున్నట్లు కమిష నర్ ప్రకటించారు. ఈ నిషేధాజ్ఞలు ఈనెల 10 నుంచి 16వరకు అమల్లో ఉంటాయని సీపీ తెలిపారు. ఆజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలుంటాయన్నారు. అలాగే అధిక శబ్దం కారణంగా పెరుగుతున్న ధ్వని కాలుష్యంపై నియంత్రణ విధించే చర్యల్లో భాగంగా అధిక ధ్వని సృష్టించే పరికరాలు, యంత్రాలు, వాహనాలపై నిషేధం విధిస్తున్నట్లు సిటీ కమిషనర్ వీవీ శ్రీనివాసరావు తెలిపారు. నగరంలో జరిగే ర్యాలీలు, యాత్రలు, పబ్లిక్ మీటింగ్‌లు, పెళ్లిళ్ల లాంటి కార్యక్రమాల్లో హద్దు దాటి అధిక శబ్దం సృష్టించే డీజే సిస్టంలు తగిన మోతాదు వరకు ఉన్న శబ్దంలోనే ప్లే చేయాలని ఆయన కోరారు. అలాగే రోడ్లపై తిరిగే వాహనాలు, బాణసంచా పేల్చడం లాంటి శబ్దాలను కూడా అదుపులోనే ఉంచాలని ఆయన సూచించారు. ఈ నిబంధనలు ఈ నెల 11 నుంచి 25వరకు అమల్లో ఉంటాయన్నారు.

బీసీలలో ఉన్న అన్ని కులాలకూ చేయూతనివ్వాలి: ఈశ్వర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని అన్ని వర్గాలను ఆదరిస్తున్న ప్రభుత్వం..ఆరె కటికెల సంక్షేమాన్ని విస్మరించడం ఎంత వరకు సమంజసమని తెలంగాణ ఆరె కటిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాణ్‌కార్ ఈశ్వర్ చౌదరి ప్రశ్నించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీలలో అత్యంత హీన స్థితిలో తమ సామాజిక వర్గం బతుకుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

రెడ్డి, బ్రాహ్మణుల సంక్షే మానికి తాము వ్యతిరేకులం కాదని, తమ జాతికి న్యాయం జరగాలన్నారు. సంచార జాతులు, రజక, నాయీ బ్రాహ్మణులతో పాటు, విశ్వకర్మలకు సాయం చేస్తున్న ప్రభుత్వానికి ఆరె కటికలు కనబడటం లేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సామాజిక వర్గంలో తాము ఉన్న సంగతి పాలకులు తెలియదా? అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ప్రత్యేక రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే దేశంలోని 14 రాష్ట్రాలలో ఎస్సీ జాబితాలో కొనసాగుతున్న విధంగా తెలంగాణలో చేపడతామని కేసీఆర్ హామీ ఇచ్చిన సంగతిని ఆయన గుర్తు చేశారు.

సంపాదకీయం

editpage@suryaa.com

"దేశంలో నదీ జలాల పంపకం వివిధ రాష్ట్రాల మధ్య ఒక సమస్యగా ఉంటున్నది. సమస్య పరిష్కారం కోసం చర్చలు జరుగుతుంటాయి. ఆ చర్చలలో నిర్ణయాలు తీసుకుంటుంటారు. కాని అమలులోకి వచ్చే సరికి ఏదో ఒక రాష్ట్రంలో ఆందోళనలు ప్రారంభమయ్యే సరికి అక్కడ ఆ నిర్ణయం ఇక ఆచరణలోకి రాకపోతుండడం కూడా కద్దు. దీనితో వ్యవహారం మళ్లీ మొదటికి వస్తుంటుంది. నదీ జలాల పంపకం విషయంలో ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న పార్టీల నేతలు రాజకీయ దృష్టిలో తీసుకుంటున్న నిర్ణయాలు కూడా వివాదాలను పెంచుతున్నాయి. ఇటువంటి వివాదాలు తొలుత కేంద్రం దృష్టికి, తుదకు సుప్రీం కోర్టు ముంగిటికి వెళుతుంటాయి. తాజాగా కావేరీ నదీ జలాల వివాదం సుప్రీం కోర్టు ముందుకు వెళ్లింది. ప్రపంచ ప్రాజెక్ట్ 'ఇజోల్ట్' సమాచారం ప్రకారం, భారతదేశంలో నదీ జలాల పంపకానికి సంబంధించి వివిధ రాష్ట్రాల మధ్య సాగుతున్న ఘర్షణలలో అత్యధిక సంఖ్యాకం పర్యావరణ వివాదాలు, నీరు, అడవులు వంటి ప్రాథమిక వనరుల కొరత కారణంగా చోటు చేసుకున్నవే. కావేరీ జలాల పంపకంపై సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న వివాదంతోను, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల మధ్య హింసాకాండకు, ఆగ్రహావేశాలతోను విసుగు చెందిన అనేక మంది సర్వోన్నత న్యాయస్థానం తాజా నిర్ణయం పట్ల హర్షం వెలిబుచ్చారు. మహానది జలాల పంపకం గురించి ఛత్తీస్‌గఢ్, ఒడిశా నువ్వా నేనా అనే రీతిలో ఘర్షణ పడుతున్నాయి. కృష్ణా, గోదావరి జలాల విషయమై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ మధ్య వివాదం కొనసాగుతోంది."

జాతీయ నదీ జలాల ట్రైబ్యునల్ అవసరం

దేశంలో నదీ జలాల పంపకం వివిధ రాష్ట్రాల మధ్య ఒక సమస్యగా ఉంటున్నది. సమస్య పరిష్కారం కోసం చర్చలు జరుగుతుంటాయి. ఆ చర్చలలో నిర్ణయాలు తీసుకుంటుంటారు. కాని అమలులోకి వచ్చే సరికి ఏదో ఒక రాష్ట్రంలో ఆందోళనలు ప్రారంభమయ్యే సరికి అక్కడ ఆ నిర్ణయం ఇక ఆచరణలోకి రాకపోతుండడం కూడా కద్దు. దీనితో వ్యవహారం మళ్లీ మొదటికి వస్తుంటుంది. నదీ జలాల పంపకం విషయంలో ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న పార్టీల నేతలు రాజకీయ దృష్టిలో తీసుకుంటున్న నిర్ణయాలు కూడా వివాదాలను పెంచుతున్నాయి. ఇటువంటి వివాదాలు తొలుత కేంద్రం దృష్టికి, తుదకు సుప్రీం కోర్టు ముంగిటికి వెళుతుంటాయి. తాజాగా కావేరీ నదీ జలాల వివాదం సుప్రీం కోర్టు ముందుకు వెళ్లింది.

కావేరీ జలాల పంపకం వివాదం కర్నాటక, తమిళనాడు మధ్య కొన్ని దశాబ్దాలుగా సాగుతోంది. తమిళనాడు, కర్నాటక మధ్య కావేరీ జలాల వివాదంపై తన తీర్పును నాలుగు వారాలలోగా వెలువరిస్తానని సుప్రీం కోర్టు తాజాగా మంగళవారం సూచించింది. రెండు రాష్ట్రాల మధ్య రెండు దశాబ్దాలకు పైగా ఇప్పటికే గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. వాస్తవానికి తమిళనాడుకు నీటిని విడుదల చేయాలని కర్నాటకను సుప్రీం కోర్టు గత సెప్టెంబర్‌లో ఆదేశించింది. అది కర్నాటకలో దౌర్జన్యకాండకు దారి తీసింది. నీటి కొరత ఉన్నప్పుడు సమస్య ఎలా అగ్గి రాజేస్తుందో కర్నాటకలో అల్లర్లు రేగిన సమయం సూచించింది. గడచిన కొన్ని సంవత్సరాలుగా మరీ ముఖ్యంగా రుతుపవనాలు విఫలమైనప్పుడు కావేరీ జలాల పంపకంపై అల్లర్లు ప్రజ్వరిల్లుతున్నాయి. సామరస్యపూర్వక పరిష్కారం లోపించడం వివాదాన్ని మరింత ఉద్ధృతం చేస్తోంది. అంతే కాదు. నీటిని విడుదల చేస్తే తమ ప్రాంతానికి అన్యాయం చేశారని ఒక వర్గం ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తోంది. రెండు రాష్ట్రాల మధ్య వివాదం పరిష్కారం నిమిత్తం 1990 జూన్ 2 కావేరీ జల వివాదాల ట్రైబ్యునల్‌ను ఏర్పాటు చేశారు. కాని ఆ వివాదం ఇంకా అపరిష్కృతంగానే ఉండిపోయింది. అటువంటి కాలహరణం అంగీకారయోగ్యం కాదు.

సుప్రీం కోర్టు నిర్ణయం వచ్చిన సమయం కూడా ప్రాముఖ్యాన్ని సంతరించుకుంటున్నది. కర్నాటక శాసనసభకు త్వరలో ఎన్నికలు జరగనుండడంతో రాష్ట్రంలో రాజకీయంగా కాక పెరుగుతోంది. సుప్రీం కోర్టు వెలువరించే తీర్పు చర్చనీయంగా మారవచ్చు. కాగా, తుమ్మితే ఊడిపోయే ముక్కును పోలిన ప్రభుత్వం ఉన్న తమిళనాడులో రాజకీయ సంక్షోభం నెలకొని ఉన్నది. సుప్రీం కోర్టు తీర్పు తమిళనాడుకు అనుకూలంగా లేకపోయిన పక్షంలో రాజకీయ సంక్షోభం మరింత ముదిరే ప్రమాదం ఉన్నది. దీనికి తోడు అశేష అభిమానులు ఉన్న తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ తమిళనాడులో రాజకీయ అరంగేట్రం చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఆయన కర్నాటకలో జన్మించిన మరాఠా అన్నది ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. నాలుగు వారాలలో రజనీకాంత్ చెప్పబోయేది ఏమిటో కూడా ఊహించలేనిది కాదు.

కాగా, కావేరీ వివాదం దేశాన్ని పట్టి కుదుపుతున్న అనేక 'జల సమరాల'లో ఒకటి. డిసెంబర్ 27న ఉత్తర కర్నాటకలో జరిగిన సమ్మె మహాదాయి నదీ నీటిని పంచుకోవడంపై కర్నాటక, గోవా మధ్య సాగుతున్న వివాదంలో తాజా పరిణామం. మహాదాయి నదీ జలాల పంపకం విషయమై గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ చేసిన ఒక ప్రకటన వివాదాన్ని మళ్లీ మొదటికి తెచ్చింది. కర్నాటకతో తమ రాష్ట్రానికి ప్రస్తుతం సాగుతున్న వివాదంపై మహాదాయి నదీ వివాదాల ట్రైబ్యునల్ ముందు పోరాటం సాగిస్తామని పారికర్ ప్రకటించారు. ఈ వివాదం గురించి కర్నాటక బిజెపి అధ్యక్షుడు బిఎస్ యెడ్యూరప్పకు రాసిన లేఖపై విమర్శలు ఎదుర్కొంటున్న పారికర్ మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేయడం విశేషం. 'అసలు సమస్యే లేని చోట సమస్యను సృష్టించింది' అని మీడియాను పారికర్ విమర్శించారు. మహానది జలాల పంపకం గురించి ఛత్తీస్‌గఢ్, ఒడిశా నువ్వా నేనా అనే రీతిలో ఘర్షణ పడుతున్నాయి. కృష్ణా, గోదావరి జలాల విషయమై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ మధ్య వివాదం కొనసాగుతోంది. కృష్ణా నది నీటి విషయమై ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక మధ్య వివాదం ఉన్న సంగతి విదితమే. కృష్ణా నదిపై కర్నాటకలో ఆల్మట్టి, నారాయణపూర్ వద్ద నిర్మించిన ఆనకట్టల ఎత్తు గురించి వివాదం కొనసాగిన విషయం కూడా తెలిసినదే. గోదావరిపై మహారాష్ట్రలో నిర్మించిన భాబ్లీ డ్యామ్ గేట్ల గురించి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు, ఆ రాష్ట్రానికి మధ్య దాదాపుగా ఘర్షణ చోటు చేసుకున్నది కూడా. గోదావరిపై పోలవరం ప్రాజెక్ట్ విషయమై ఆంధ్ర ప్రదేశ్‌తో ఒడిశా ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నది. పోలవరం ప్రాజెక్ట్‌ను జాతీయ ప్రాజెక్ట్‌గా ప్రకటించి కేంద్రం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న విషయం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. దక్షిణాదిలోనే తమిళనాడు, కేరళ మధ్య ముళ్లపెరియార్ డ్యామ్ విషయమే ఘర్షణ సాగుతోంది. ఇక ఉత్తరాదిలో సట్లెజ్- యమున కాలువ గురించి పంజాబ్, హర్యానా, ఢిల్లీ మధ్య ఘర్షణ వాతావరణం నెలకొని ఉన్నది.

రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదాలను నిర్దిష్ట వ్యవధిలో పరిష్కరించేందుకు జాతీయ స్థాయిలో ఒక ట్రైబ్యునల్‌ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను ఇవి సూచిస్తున్నాయి. 2017లో అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాల (సవరణ) బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం ఈ దిశలో ఒక చర్యగా పరిగణించవచ్చు. పర్యావరణ మార్పు, తత్సంబంధిత నీటి సమస్యల ప్రభావాలు రానున్న సంవత్సరాలలో పెరిగే అవకాశం ఉన్న కారణంగా జాతీయ స్థాయిలో అటువంటి ట్రైబ్యునల్‌ను తక్షణం ఏర్పాటు చేయడం ఆవశ్యకం. పర్యావరణ సంబంధిత వివాదాలను సంకలనం చేసే, విశ్లేషించే ప్రపంచ ప్రాజెక్ట్ 'ఇజోల్ట్' సమాచారం ప్రకారం, భారతదేశంలో నదీ జలాల పంపకానికి సంబంధించి వివిధ రాష్ట్రాల మధ్య సాగుతున్న ఘర్షణలలో అత్యధిక సంఖ్యాకం పర్యావరణ వివాదాలు, నీరు, అడవులు వంటి ప్రాథమిక వనరుల కొరత కారణంగా చోటు చేసుకున్నవే.

కావేరీ జలాల పంపకంపై సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న వివాదంతోను, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల మధ్య హింసాకాండకు, ఆగ్రహావేశాలతోను విసుగు చెందిన అనేక మంది సర్వోన్నత న్యాయస్థానం తాజా నిర్ణయం పట్ల హర్షం వెలిబుచ్చారు.

సైకిల్, హస్తం దోస్తీకి తెరపడ్డట్లేనా?

ఎం.వి.ఎస్. సత్య- హైదరాబాద్
6333011972

- ములాయం ఆందోళనని తలకెక్కించుకున్న తనయుడు
- కాంగ్రెస్‌తో దోస్తీకి మంగళం పాడిన సమాజ్‌వాది
- భవిష్యత్ పొత్తులపై ఇప్పట్లో ఆలోచనలు లేనట్టే
- వ్యూహాత్మక పొరపాట్లతోనే అధికారానికి ఎస్పీ దూరం
- ఇప్పటికే స్థానిక ఎన్నికలలో ఒంటరిపోరు



అధికారంలో ఉండి ఏకఛత్రాధిపత్యంగా ఓ వెలుగు వెలుగుతున్న సమాజ్ వాదీ పార్టీ(ఎస్పీ) కాంగ్రెస్ పార్టీతో పెట్టుకున్న పొత్తుతో ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో ఓడిపోతామని, అనుభవంతో చెబుతున్న ఆ తండ్రి మాటలు ఆవేశంలో ఉన్న కొడుక్కి అర్థం కాలేదు. తండ్రి ములాయం సింగ్ మాటల్ని కొడుకు అఖిలేష్ పెడ చెవిన పెట్టారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండానే సమాజ్‌వాదీ పార్టీ అధికారాన్ని సాధిస్తుందని పొత్తంటే తను ప్రచారం చేసేది లేదని చెప్పినా, ఇలా చేయడం వల్ల బీజేపికి అవకాశమిచ్చినవారమవుతామని తండ్రి వాపోయినా పట్టలేదు ఆ పార్టీ అధినేత అఖిలేష్‌కి. ఓదశలో తండ్రినే తప్పించి పార్టీని సొంతం చేసుకుని ఆతన్ని బైటకు నెట్టాలన్న కుతంత్రాలు సైతం నడిపేందుకు వెనుకాడలేదు. తీరా పొత్తుల మాటున కాంగ్రెస్ పొందిన వంద సీట్లలో గెలుపు మాట దేవుడెరుగు పలు సీట్లలో ఆతిగా బలం ఊహించుకుని చతికిల్ల పడిన విషయం తెలిసేసరికి పుణ్యకాలం కాస్త పూర్తయిపోయింది. ఇక తమదే విజయమంటూ రాహుల్ గాంధీతో కలిసి చేసిన ప్రచారాలు, ప్రధానిపై తిట్లు, బిజెపిని హిందుత్వ పార్టీగా చేసిన విమర్శలు భారతీయ జనతా పార్టీకే లాభించింది. దీంతో చివరికి ఎన్నికల ఫలితం చూసి బొమ్మకనిపించితే గానీ అసలు విషయం తెలియ రాలేదు. అధికారం పోయాక ఆకులు పట్టుకున్న చందంగా తండ్రి ములాయం సింగ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలను తనయుడు అఖిలేశ్ యాదవ్ ఇప్పటికి అర్థం చేసకున్నట్లు కనిపిస్తోంది.

తాజా పరిణామల క్రమంలో ఎట్టకేలకు కాంగ్రెస్‌తో దోస్తీకి గుడ్‌బై చెప్పాలని యూపీ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు కూడా అయిన అఖిలేశ్ యాదవ్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెతో పొత్తు పెట్టుకుని పోటీ చేయటం వల్లే పార్టీ ఓడిపోయిందంటూ ములాయం చేస్తున్న వాదనలో వాస్తవముందని, పార్టీ కీలక నేతలతో భేటీలో చివరికి అంగీకరించాల్సి వచ్చింది. ఉత్తర ప్రదేశ్ ఎన్నికలు జరిగి ఆరునెలలు దాటిన తదుపరి తొలిసారి పార్టీలోని సీనియర్లతో ప్రత్యేకంగా సమావేశమైన అఖిలేష్ యాదవ్ ఈ అంశంపై అందరితోనూ చర్చోపచర్చలు చేసారు. కాంగ్రెస్తో పొత్తు వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, 2019 పార్లమెంటు ఎన్నికలలో ఒంటరిగానే బరిలోకి దిగుదామని మెజార్టీ నేతలు అఖిలేశ్‌కు తేల్చి చెప్పారు. దీంతో అఖిలేశ్ యాదవ్ కూడా వారి వాదనకే మొగ్గుచూపారు. తదుపరి జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పొత్తును ఉపసంహరించుకుం టున్నట్లు ఆయన ప్రకటించడంతో ఆపార్టీ శ్రేణులలో హర్షాతిరేకాలు వ్యక్తం కావటం గమనార్హం.

దీంతో . 2019లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సమాజ్వాదీ పార్టీ కాంగ్రెస్తో పొత్తును కొనసాగించేందుకు సిద్ధంగా లేదని అఖిలేశ్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రస్తుతానికి ఏ పార్టీతో పొత్తు పెట్టుకునే ఆలోచన కూడా తమకు లేదన్నారు. రాహుల్ గాంధీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, కానీ పొత్తును కొనసాగించి పోటీ చేసేందుకు మాత్రం సుముఖంగా లేనట్లు ఆయన చెప్పారు. జిల్లాల ముఖ్య నేతలతో సమావేశమైన అనంతరం ఆయన ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

ఎస్పీనాశనాన్ని కాంగ్రెస్ కోరుకుంది

2017 అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్వాదీ పార్టీ, కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. 403 స్థానాలకు గానూ ఎస్పీ 47 స్థానాలను, కాంగ్రెస్ ఏడు స్థానాలను మాత్రమే గెలుచుకున్నాయి. నిజానికి మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ పొత్తును ములాయం సింగ్ విభేదిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నన్ను నాశనం చేయ డానికి చేయని ప్రయత్నమంటూ లేదు, అలాంటి పార్టీతో పొత్తు వద్దని అఖిలే శ్యాదమ్మ చెప్పినా నిర్ణయాన్ని మార్చుకోలేదు తమ ఓటమికి పార్టీయే కారణం తప్ప ప్రజలు ఎంతమాత్రం కాదని ములాయం అన్నారు.

నాలుగు సంవత్సరాల పాటు అధికారం అనుభవించి, చివరిలో కుటుంబంలో ఏర్పడిన చీలిక, బిజెపి గెలుపుకి దోహద పడిన అంశాల్లో ఒకటి. నిజానికి సమాజ్ వాదీ పార్టీ , అన్ని ప్రాంతీయ పార్టీల్లా కుటుంబ పార్టీనే. దానితో కుటుంబంలో వచ్చిన చీలిక పార్టీలో కూడా చీలికకు దారి తీసింది, సాంకేతికంగా అఖిలేష్ యాదవ్ పార్టీని చేజిక్కుంచుకున్నా తండ్రి మీదే తిరుగుబాటు చెయ్యటం, బాబాయ్ ని పార్టీనుండి బహిష్కరించటం లాంటి సమస్యలు ఎన్నికలకు కొద్దిగా ముందే రావటంతో, పార్టీ క్యాడర్ గందరగోళానికి గురైంది. వాళ్ళ దృష్టి అంతా పార్టీలోని సమస్యలో ఎవరి పక్కన నిలుచోవాలో అనేదాని మీదే ఉంది కానీ, ఎన్నికలకు సమాయుత్తం కాలేక పోయింది.

వాస్తవాలను పరిశీలిస్తే 2017లో ఉత్తరప్రదేశ్ అసెంబ్లి ఎన్నికలలో కాంగ్రెస్ పరిస్థితి ఏ మాత్రం బాగలేదు. ఎస్పీపైనా ప్రజలలో అసంతృప్తి నెలకొంది. ఈ క్రమంలోనే బిజెపిని ఎదుర్కొనేందుకు అఖిలేష్ ముందుకు పొత్తుల ప్రతిపాదనలు వచ్చినపుడు 2014 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్ల శాతాన్ని లెక్కేసుకొని, ఆ ఓట్ల శాతం ఖచ్చితమైన ఓట్లని, ఆ ఓట్లు తమ పార్టీకి యాడ్ అయితే అది తప్పని సరిగా విజయాన్ని సాధించగలమనే నమ్మకంతో సమాజ్ వాదీ పార్టీ, కాంగ్రెస్ పార్టీల నడుమ పొత్తు పొడిచింది. ఇదీ పూర్తిగా పేపర్ మీద ఉన్న ఫిగర్స్ ని చూసి అదే నిజమని నమ్మటం లాంటిది, క్షేత్ర స్థాయిలో అసలు కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉంది అన్న దాని మీద ఎలాంటి అంచనా వేయకపోవటమే పెద్ద పొరపాటు కాంగ్రెస్ పార్టీకున్న ఓట్ల శాతం సాంప్రదాయంగా చేతి గుర్తుకి ఓటు వేయటానికి అలవాటుపడిపోయినవారు (సంఖ్యలో తక్కువే కావచ్చు) , అందుకే కాంగ్రెస్ ఓట్లు ఏమాత్రం సమాజ్ వాదీ పార్టీకి బదిలీ కాలేదు. దానితో కాంగ్రెస్ పార్టీ ఓటు, సమాజ్ వాదీకి ఎలాంటి ప్లస్ కాలేకపోయింది.

ఇక కాంగ్రెస్‌కి వంద సీట్లు ఇవ్వటం మరో తప్పిదం. అధికారంలో ఉన్న పార్టీ, అంతక్రితం ఎన్నికల్లో తమకు వ్యతిరేకంగా పోటీ చేసిన పార్టీ తో పొత్తు పెట్టుకోవటం వ్యూహాత్మకంగా చాలా పెద్ద పొరపాటు. అంటే పరోక్షంగా తన మీద తనకుపూర్తి నమ్మకం లేకపోవటమే, ఇది సమాజ్ వాదీ క్యాడర్ ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీసింది . ఎప్పుడైనా ప్రతిపక్షాలన్నీ ఏకమై పాలకపక్షాన్ని ఓడించాలని చూస్తాయి కానీ, ఇక్కడ విచిత్రంగా పాలకపక్షం ఇంకో ప్రతిపక్షాన్ని కలుపుకొని, మరో ప్రతిపక్షాన్ని ఎదుర్కోవాలని చూడటం అంటే, తనకన్నా తాను ఎదుర్కోబోయే ప్రతిపక్షం బలంగా ఉంది అని ఒప్పుకోవటమే, తద్వారా ఎన్నికలకు ముందే సమాజ్ వాదీ పార్టీ, తన ఓటమిని ఒప్పుకున్నట్ల యింది. దీనితో బిజెపికి నైతికంగా బలం వచ్చినట్లయింది

తాజాగా అఖిలేష్ ప్రకటనలతో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మధ్య మైత్రీ బంధం బీటలువారినట్లు కనిపిస్తోంది. వీరిద్దరూ తమను తాము సైకిలుకు రెండు చక్రాలుగానూ, గంగా, యమునా సంగమంగానూ గతంలో అభివర్ణించుకున్న వారు రానున్న అన్ని ఎన్నికలలో కలిసి పోటీకి దిగుతామని చెప్పినా, రెండు పార్టీలూ కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోరాడి ఉండేవన్న అఖిలేష్ మాటలే పొత్తులకు స్వస్తి చెప్పేందుకు సూచనలు ఇచ్చాయి. రానున్న ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేయడంపై మాత్రమే తాను దృష్టి పెట్టినట్లు అఖిలేష్ వెల్లడిస్తూ,. కాంగ్రెస్‌తో పొత్తు గురించి ప్రస్తుతం ఆలోచించడం లేదన్నారు. అయితే ఈ విషయంపై కాంగ్రెస్ నేతలు కూడా కనీసం స్పందించక పోవటం గమనార్హం. దీంతో హస్తం, సైకిల్ దోస్తీకి పూర్తిగా తెరపడినట్టే కనిపిస్తోంది ●

యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద



కామిడి సతీష్ రెడ్డి
9848445134

- బాల్యంలోనే రామాయణ భారతాలు కంఠస్థం
- బ్రహ్మ సమాజంలో చేరి భగవంతుడిపై పరిశోధన
- రామకృష్ణ పరమహంసకు అత్యంత ప్రియ శిష్యుడు
- మత సామరస్యంపై ప్రసంగాలు నేటికీ అనుసరణీయాలు
- గమ్యం చేరేవరకు లక్ష్యం వీడొద్దని యువతకు పిలుపు



రేపు వివేకానంద జయంతి సందర్భంగా

బలమే జీవనం-బలహీనతే మరణం, మనస్సులో ధైర్యం, హృదయంలో ప్రేమఉన్నవారిని నన్ను అనుసరించనివ్వండి. నాకు ఇంకెవరూ వద్దు, మీలో దివ్యత్వాన్నిత అభివ్యక్తీకరించడమే మతం'. ఇలాంటివి వేలకొలది సూక్తులు మానవాళికి అందించిన స్వామి వివేకానంద పేరు తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదు, వివేకానందుని జన్మదినమైన జనవరి 12వ తేదీని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటాము. ఆధునిక యుగపు ఆధ్యాత్మిక వేత్తలలో ఆయన ఒకరు. ఆధ్యాత్మికతను, సామరస్యానికి, గొప్ప సంస్కృతికి భారత భూమి నిలయమని వారు గ్రహించేలా చేశారు. వివేకానందుని అసలు పేరు నరేంద్రనాథ్. వీరు 1863 జనవరి 12వ తేదీన జన్మించారు. తండ్రి శ్రీవిశ్వనాథ్‌దత్తా, మంచిపేరు ఉన్న న్యాయవాది. తల్లి భువనేశ్వరీదేవి. అందరూ నరేంద్రనాథ్‌ని 'నరేన్' అని పిలిచేవారు. అల్లరి పిల్లవాడు, ఈ గడుగ్గాయిని పట్టుకోవడం పాపం తల్లికి గగనమైపోయేది. అతడిని చూసుకోవడానికి ఇద్దరు నౌకర్లను పెట్టవలసి వచ్చింది. నరేన్ అల్లరి మితి మీరినప్పుడు 'శివశివా' అంటూ నెత్తిమీద నీళ్లు పోస్తే మాత్రం అల్లరంతా క్షణంలో తగ్గిపోయి శాంతపడిపోయేవాడు బాల నరేంద్రుడు. తన తల్లి వద్ద రామాయణ, భాగవత, మహాభారతాల ముఖ్యంగా శ్రీరాముడి కథ, ధ్యానం చేసే ఆటంటే భలే ఇష్టం. ఒకరిద్దరు స్నేహితులను తన గదికి పిలిపించుకుని సీతారాముల మూర్తి ఎదురుగానో, శివుని ముందు కూర్చుని ధ్యానం చేసేవాడు. దేశమంతా తీర్థయాత్రలు చేస్తూ తిరిగే సాధువులు కానీ, హరిదాసులుగానీ పాటలు పాడుతూ తిరిగే భిక్షగాళ్లు తమ ఇంటికి వస్తే నరేంద్రుడు చాలా సంబరపడిపోయేవాడు. ఆరేళ్ల వయస్సులో నరేంద్రుడు తన విద్యాభ్యాసం మొదలుపెట్టాడు. జ్ఞాపకశక్తి అమోఘం గురువు ఒక్కసారి చెప్పడంతోనే నేర్చుకునే వాడు. 1884 లో బి.ఏ పట్టా పొందారు. నరేంద్రునికి ఆధ్యాత్మికపరమైన, మతపరమైన సమస్యల మీదికి మనస్సు పోయింది. ఆ సమయంలో కలకత్తా మహానగరంలో యువకులందరినీ నరేంద్రుడు బ్రహ్మసమాజం అనే ఆధ్యాత్మిక సంస్థలో చేర్పించారు. భగవంతుడు అనే వాడు ఉన్నాడా? లేడా? అన్న ప్రశ్నకు నరేంద్రుని తొలుస్తూ ఉండేది. ఈ ప్రశ్నను ఎందరో గొప్ప పండితులనీ, మత పెద్దలనూ చివరికి మహర్షి అనిపించుకునే దేవేంద్రనాథ్ ఠాకూర్‌ని (రవీంద్రనాథ్ ఠాకూర్ తండ్రిని) కూడా అడిగాడు. ఎవరూ సరైన సమాధానం చెప్పలేక దాటవేసేవారు. ఆధ్యాత్మికత అంటే నరేంద్రునికి ఇష్టం. కానీ మతం బోధించే చాలా విషయాలలో అతడికి నమ్మకం పోయింది. ఏది నమ్మాలో ఏది నమ్మకూడదో స్పష్టంగా వీరికి తెలియకుండా ఉండేది. చివరికి ఇద్దరు, ముగ్గురు శ్రేయోభిలాషులు చెప్పగా పరమహంస అని అందరూ కీర్తించే శ్రీరామకృష్ణుల వద్దకు వెళ్దామని నిర్ణయించుకున్నాడు. శ్రీరామకృష్ణుడు కలకత్తా నగరానికి ఉత్తరంగా దక్షిణేశ్వర కాళికాలయంలో నివసిస్తూ శాంతిని ప్రబోధించేవారు. నరేంద్రుడు, శ్రీరామకృష్ణుల గురు-శిష్యుల బంధం బలపడసాగింది. శ్రీరామకృష్ణులు మహాశక్తి సంపన్నులే కాదు. ఆయన జీవితం పవిత్రత ప్రతి రూపమని గ్రహించాడు నరేంద్రుడు. శ్రీరామకృష్ణులకు కూడా తన శిష్యునిపై అఖండ విశ్వాసముండేది. నరేంద్రుడు ప్రపంచాన్ని ఊపేయగల శక్తిమంతు డనీ, ఇతర శిష్యులు నక్షత్రాలలాంటి వారైతే, నరేంద్రుడు సూర్యుడనీ అందరి తోనూ నిర్మోహమాటంగా చెప్పేవారు. 1884 వ సంవత్సరంలో తండ్రి మరణంతో నరేంద్రుడి జీవితం తెగిన గాలిపటమైంది. 1888లో కాశీకి ప్రయాణమై అక్కడ త్రైలింగస్వామి, భాస్కరానంద స్వామి లను కలిశారు. క్రిస్టమస్ ఈవ్ నాడు దేశాటన చేసేటపుడు తన పేరు నరేంద్రుడు మార్చుకున్నాడు. ఒక్కసారి తన పేరు'స్వామి వివిదీశానంద' అని వివేకానందునిగా చెప్పుకున్నాడు. కానీ ఆయ నను అందరూ 'స్వామీజీ' అని పిలుస్తుండే వారు. 1893 మే 31న అమెరికాకి బయలుదేరాడు. ఓడ దారిలో సిలోన్, సింగపూర్, హాంగ్‌కాంగ్, చైనా, జపాన్ రేవులలో ఆగింది. అక్కడి నుండి షికాగోకి రైలులో వెళ్లాడు. రైలులో సానేబోర్న్ అనే మహిళ స్వామీజీతో మాట్లాడి, మీరెప్పుడైనా బోస్టన్ నగరానికి వస్తే తన ఇంటికి రమ్మని ఆహ్వానించింది. తర్వాత అక్కడ హార్వర్డు విశ్వవిద్యాలయ పండితులు రైట్త్‌తో పరిచయం ఏర్పడింది. ప్రొఫెసర్‌గారు స్వామీజీ పాండిత్యాన్ని చూసి జరగబోయే విశ్వమత మహాసభలలో హైందవ ధర్మానికి ప్రాతినిథ్యం వహించాల్సిందిగా ఆయనను కోరారు. స్వామీజీ తాను వచ్చింది అందుకేనని, కానీ వెంట ఎలాంటి ధ్రువపత్రాలు లేవని అందువల్ల సభలో పాల్గొనడానికి కుదరదని విన్నానని తెలిపారు. అది విని విస్తుపోయిన ఆయన ఆ అమెరికా పండితుడు 'స్వామీ మిమ్మల్ని ధ్రువ పత్రాలు అడగడమంటే, సూర్యుడికి ప్రకాశించే హక్కు ఎవరిచ్చారని అడగడమే' అని సమాధానమిచ్చారు. 1893 సంవత్సరం సెప్టెంబర్ 11వ తేదీ సోమవారం నాడు విశ్వమత మహాసభలు మొదలైనాయి. కొలంబస్ హాల్ అనే ఒక పెద్ద భవనంలో జరిగాయి. స్వామీజీ మాట్లాడేవంతు వచ్చింది. ముందుగా సరస్వతీ దేవిని తలచుకుని, శ్రావ్యమైన ఆయన కంఠంతోనూ, అంతకంటే మధురము, పవిత్రమైన ఆయన హృదయాంతరాళాలలో నుంచి వచ్చిన విశ్వమానవ సౌభ్రాతృత్వ భావనలోనూ, నా అమెరికా దేశ సోదర సోదరీమణులారా అని మొదలుపెట్టారు. భారతీయ ధర్మం అన్ని మతాలను అంగీకరిస్తుందని, గౌరవిస్తుందనీ, అన్ని మతాలూ సత్యేలేననీ, ఎన్ని మతాలో భగవంతుడిని చేరుకోవడానికి అన్ని మార్గాలని స్వామీజీ చెప్పారు.

ఎవరూ మతాన్ని మార్చుకోవాల్సిన అవసరం లేద నీ, నా మతమే గొప్పది, నా మతమే నిలవాలి అనుకునేవారు బావిలో కప్పలాం టివారని స్వామీజీ తెలిపారు. మిగతా వక్తలు తమ-తమ మతాలకే ప్రాతినిథ్యం వహిస్తే, స్వామీజీ మాత్రం అన్ని ధర్మాల తరపునా మాట్లాడి నిజమైన మతసామ రస్యాన్ని చూపారు. సభికులందరికీ స్వామీజీ ప్రసంగమే నచ్చింది. రాత్రికి రాత్రి స్వామీజీ ఖ్యాతి దేశమంతా వ్యాపించింది. పత్రికలన్నీ స్వామీజీని వేనోళ్ల పొగిడాయి. షికాగో నగరంలోని ధనవంతులూ, ప్రముఖులూ స్వామీజీకి ఆతి థ్యం ఇవ్వడం కోసం పోటీ పడేవారు. 1894 సంవత్సరం చివర్లో స్వామీజీకి ఇక ప్రయాణాలు చాలనిపించింది. 1895 జూన్ నెల మొదట్లో స్వామీజీ న్యూయా ర్క్ వెళ్లినారు. అక్కడ 12 మంది ఆంతరంగిక శిష్యులతో ఏడు వారాలు గడిపా రు. గుడువిన్, సోదరి క్రిస్టీన్ జీవితాంతం స్వామీజీకి శిష్యులుగా మారారు. వీరి ప్రసంగాలు 'రాజయోగం' 'కర్మయోగం' 'భక్తియోగం' అనే పేర్లతో పుస్తక రూపంలోకి వచ్చాయి. అధిక సంఖ్యలో అమ్మకాలు సాగాయి. 1897 జనవరి 15న స్వామీజీ భారత దేశంలో కాలుపెట్టారు. స్వామీజీకి స్వాగతం పలకడానికి దేశ ప్రజలు సిద్ధమయినారు. వార్తా పత్రికలు సంపాదకీయాలు రాశాయి. 1902 జులై, 4వ తేదీన ధ్యానముద్ర చేస్తూనే స్వామీజీ మరణించారు. స్వామీజీ తన జీవితాంతం ఎంతో శ్రమపడి కష్టపడి పని చేశారు. ఆయన భౌతిక జీవితం ముగిసింది. కానీ ఆయన పని కొనసాగుతూనే ఉంది.

లేవండి! మేల్కొనండి; గమ్యం చేరేవరకు విశ్రమించకండి అని దేశ ప్రజలందరికీ పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శి ఆయన ప్రతీ సూక్తి, నినాదాలు యువతను, అన్ని వర్గాల ప్రజలను ఉత్తేజపరిచేస్తాయి. మనకు కావాల్సింది బలం, కాబట్టి ఆత్మవిశ్వాసం కలిగి ఉండండి. మీ నరాలను దృఢతరం చేసుకోండి. మనకు కావలసింది ఇనుప కండలు, డిక్కునరాలు, మనం చాలా విలపించారు, విలపించినది చాలు మీ కాళ్లపై మీరు నిలబడి మనుష్యులుగా ఎదగండి. వివేకానందుని అన్ని సూక్తులలో ఈ సూక్తి ప్రాచుర్యం పొందింది. నేటి యువత వివేకానందుణ్ణి ఆదర్శంగా తీసుకోవాలి. . ●

చరిత్రలో ఈరోజు

జనవరి 11


జననాలు
1968: శ్రీనివాస్ రామడుగుల, కవి
1973: భారత క్రికెట్ జట్టు క్రీడాకారుడు రాహుల్ ద్రవిడ్.

మరణాలు
1966: లాల్ బహాదుర్ శాస్త్రి, భారతదేశ రెండవ ప్రధానమంత్రి.
1983: భారతపారిశ్రామిక వేత్త, విద్యావేత్త ఘనశ్యాం దాస్ బిర్లా
2008: ఎడ్మండ్ హిల్లరీ ఎవరెస్ట్ పర్వతాన్ని ఎక్కాడు.
2012: వీరమాచనేని మధుసూదనరావు, తెలుగు సినిమా దర్శకులు,
2016: కరణం బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై, ప్రముఖ రచయిత
2016: పల్లెంపాటి వెంకటేశ్వర్లు ప్రముఖ పారిశ్రామికవేత్త

వి. మధుసూదన రావు


వి.మధుసుదనరావు లేదా వీరమాచనేని మధుసూదనరావు తెలుగు సినిమా దర్శకులు. ఇతడు కె.ఎస్.ప్రకాశరావువద్ద చలనచిత్రీకరణ పాఠాలు నేర్చుకొని మొదటిసారిగా సతీతులసి పౌరాణిక చిత్రానికి దర్శకత్వం వహించారు. ఫిలిం ఇన్‌స్టిట్యూట్ స్థాపించి ఎందరో నటుల్ని తీర్చిదిద్దారు. ఐ.ప్రసాద్, తాతినేని ప్రకాశరావు వంటి వారి పరిచయంతో సినీ రంగ ప్రవేశం చేశారు. 1958లో చదలవాడ కుటుంబరావు నిర్మించిన సతీతులసి చిత్రంద్వారా దర్శకుడయ్యారు. ఆ తరువాత వి.బి. రాజేంద్రగారి జగపతి వారి అన్నపూర్ణ సినిమాకు దర్శకత్వం వహించగా అది 100 రోజులు ఆడి విజయవంతమయింది. సూపర్‌స్టార్ కృష్ణని పరిచయంచేశారు. తెలుగుపరిశ్రమకు మూలస్తంబాలైన ఎన్.టి రామారావు, అక్కినేని నాగేశ్వరరావులతో ఎన్నో విజయవంతమైన చిత్రాలు తీశారు.

ఎల్‌బి శాస్త్రి



లాల్ బహాదుర్ శాస్త్రి (అక్టోబర్ 2, 1904-జనవరి 11, 1966) భారత దేశ రెండవ శాశ్వత ప్రధానమంత్రి మరియు దేశ స్వాతంత్ర్యోద్యమములో ప్రముఖ పాత్రధారి. స్వాతంత్ర్యము తర్వాత, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ మంత్రివర్గములో గృహ మంత్రిగా పనిచేశాడు. 1951లో లోక్‌సభ ప్రధాన కార్యదర్శిగా నియమితుడయ్యాడు. ఆ తరువాత కేంద్ర రైల్వే శాఖా మంత్రిగా పనిచేశాడు. తమిళనాడులోని అరియలూరు వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేశాడు. సాధారణ ఎన్నికల తర్వాత తిరిగి కేంద్ర మంత్రివర్గములో చేరి తొలుత రవాణా శాఖ మంత్రిగా తర్వాత 1961 నుండి గృహ మంత్రిగా పని చేశాడు. 1964లో లాల్ బహాదుర్ శాస్త్రి ప్రధానమంత్రి అయ్యాడు. తాష్కెంట్‌లో మరణించాడు.

ఎడ్మండ్ హిల్లారీ



సర్ ఎడ్మండ్ పర్సీవల్ హిల్లరీ (జూలై 20, 1919-జనవరి 11, 2008) న్యూజిలాండ్‌కు చెందిన పర్వతారోహకుడు, అన్వేషకుడు. 33 యేళ్ళ వయసులో 1953, మే 29న షేర్పా పర్వతారోహకుడు టెన్సింగ్ నార్కేతో పాటు ఎవరెస్టు శిఖరాన్ని చేరుకొని ప్రపంచములో అత్యంత ఎత్తన శిఖరాన్ని అధిరోహించిన మొట్టమొదటి వ్యక్తులుగా చరిత్ర సృష్టించారు. వీరు జాన్ హంట్ నాయకత్వములోని తొమ్మిదవ బ్రిటీషు అధిరోహణా బృందములో భాగంగా ఎవరెస్టును ఎక్కారు. 16 ఏళ్ల వయస్సులోనే హిల్లరీ పర్వతారోహణపై మక్కువ చూపినాడు. 1939లో దక్షిణ ఆల్ఫ్స్ పర్వతాలలో ఉన్న ఆలివర్ పర్వత శిఖరాన్ని అధిరోహించడం అతని జీవితంలో తొలి ప్రధాన సాహసకృత్యం. ఎవరెస్ట్ అధిరోహణే కాకుండా హిమాలయ పర్వతాలలో ఉన్న ముఖ్యమైన మరో 10 శిఖరాలను కూడా హిల్లరీ అధిరోహించాడు. 8848 మీటర్ల ఎత్తుతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తుగల హిమాలయ పర్వతాలలోని ఎవరెస్టు శిఖరం అధిరోహణ అత్యంత సాహసమైన కృత్యం. టెన్సింగ్ నార్కేతో పాటు ఎడ్మండ్ హిల్లరీ 1953, మార్చి 29 నాడు ఈ శిఖరాన్ని చేరుకొని ఈ ఘనత సాధించిన తొలి వ్యక్తులలో ఒకడిగా అవతరించాడు.



అత్యంత సంపన్నుడిగా అమెజాన్ సీఈఓ

న్యూఢిల్లీ: ఆన్‌లైన్ షాపింగ్ అనగానే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది అమెజాన్. ఇప్పటి వరకు ఈ-కామర్స్‌లో ప్రథమ స్థానంలో కొనసాగుతోంది ఈ సంస్థే. దానికి సీఈవోగా జెఫ్ బెజోస్ ప్రపంచానికి తెలుసు. ఇప్పుడు మరోసారి బెజోస్ వార్తల్లో నిలిచారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుల్లో మొదటి స్థానాన్ని బెజోస్ దక్కించుకున్నారు. కేవలం 2018 సంవత్సరం ప్రారంభమైన ఐదు రోజుల్లోనే అమెజాన్ ట్రేడింగ్ విలువ 6.1 బిలియన్ డాలర్లను సాధించి మొత్తంగా 105 బిలియన్ డాలర్లకు చేరుకొందని బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ సంస్థ వెల్లడించింది. సోమవారం నాటికి బెజోస్ మొత్తం ఆస్తుల విలువ 105.1 బిలియన్ డాలర్లకు చేరుకొంది. దాంతో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌ను దాటి ప్రథమ స్థానాన్ని చేరుకున్నారు బెజోస్. కేవలం 2017 సంవత్సరంలో సంస్థ అమ్మకాల ద్వారా 32.6 బిలియన్ డాలర్లను సంపాదించింది. కంపెనీలో అత్యధిక శాతం షేర్లు బెజోస్‌కి చెందినవే. ఫోర్బ్స్ వెల్లడించిన నివేదికలో బెజోస్ ఆస్తుల విలువ 104.4 బిలియన్ డాలర్లు. జులైలో నివేదికలు వెల్లడైనప్పుడు ఆయన కేవలం అత్యంత ధనవంతుడు మాత్రమే. అప్పుడు ఆయన ఆస్తుల విలువ 93.8 బిలియన్ డాలర్లు. అక్టోబరు నెలలో వెల్లడించిన ఫలితాలలో బెజోస్ ఆస్తి విలువ 100 బిలియన్లను దాటింది. దాదావు కొన్ని దశాబ్దాలుగా ప్రథమ స్థానంలో ఉన్న గేట్స్‌ను అధిగమించి బెజోస్ ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు.


బిజినెస్

10-1-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	33,630.72
గరిష్ఠం	33,850.21
కనిష్ఠం	33,621.67
ముగింపు	**34,433.07**
మార్పు (పా)	-10.12
మార్పు (శా)	-0.04

నిఫ్టీ	
ఆరంభం	10,469.40
గరిష్ఠం	10,513.00
కనిష్ఠం	10,441.45
ముగింపు	**10,632.20**
మార్పు (పా)	-4.80
మార్పు (శా)	-0.05

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,099.28	-6.57	-0.06
S&P BSE SENSEX Next 50	37,529.80	-126.24	-0.34
S&P BSE 100	11,163.81	-11.82	-0.11
S&P BSE Bharat 22 Index	3,817.50	-23.67	-0.62

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
ABAN	250.50	+32.25	+14.78
TATASPONGE	1198.30	+128.15	+11.97
GESHIP	464.95	+40.35	+9.50
HFCL	35.20	+2.45	+7.48
STRTECH	360.50	+24.30	+7.23

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RTNPOWER	7.15	-0.41	-5.42
PAGEIND	22969.85	-1244.35	-5.14
VIDEOIND	25.25	-1.30	-4.90
GET&D	431.80	-15.90	-3.55
AVANTI	2578.30	-84.85	-3.19

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
TINPLATE	311.75	107.47	3530396
ABAN	250.50	104.72	4288612
WELSPUNIND	76.50	74.59	9372616
INFY	1051.60	73.87	704303
UJJIVAN	406.65	63.06	1554332

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.4833	యూరో	76.5418
యన్	56.5500	పౌండ్	86.4071

ఆధార్‌కు ప్రత్యామ్నాయం వస్తోంది!

● ఆధార్‌కు ప్రత్యామ్నాయంగా తాత్కాలిక వర్చువల్ ఐడీ ● త్వరలోనే తీసుకురానున్న యూఐడీఏఐ ● వ్యక్తిగత వివరాలను వెల్లడించకుండా ఉండే సదుపాయం ● 16 అంకెల వర్చువల్ ఐడీతో ఆధార్ ఆధారిత సేవలు ● మార్చి చివర్లోగా అందుబాటులోకి తీసుకువచ్చే యోచన ● 'ఆధార్' భారీ లోపం ● లోపాన్ని పసిగట్టిన టెక్కీలు ● ఆధార్ నంబర్ తెలిస్తే చాలట ● 50 పైసలతోనే తెలిసిపోతున్న బ్యాంకు వివరాలు



న్యూఢిల్లీ: ఆధార్ వివరాలు వెల్లడించకుండా అవసరమైన చోటల్లా ఆధార్‌ను ఉపయోగించుకునే సదుపాయాన్ని త్వరలో యూనిక్ ఐడెంటిటీ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) కల్పించబోతోంది. ఇందుకోసం ఓ తాత్కాలిక వర్చువల్ ఐడీని జారీ చేసే విధానాన్ని అభివృద్ధి చేస్తోంది. ఈ 16 అంకెల తాత్కాలిక వర్చువల్ ఐడీ ద్వారా వ్యక్తిగత వివరాలు వెల్లడించకుండా ఆధార్ ఆధారిత సేవలను పొందే అవకాశం కలుగుతుంది. మార్చి నెలాఖరులోగా ఈ విధానాన్ని అమలు చేసేందుకు యూఐడీఏఐ ప్రయత్నిస్తోంది. ఈ వర్చువల్ ఐడీని ఎప్పుడు కావాలంటే అప్పుడు వినియోగదారుడు జనరేట్ చేసుకోవచ్చు. ఈ ఐడీలో వినియోగదారుడి ఆధార్ వివరాలు ఉంటాయి. అవసరం తీరిపోయిన తర్వాత ఈ ఐడీ నిర్వీర్యమవుతుంది. ఆధార్ సర్వర్ హ్యాక్ అయిన కారణంగా దేశంలో ఉన్న అందరి వివరాలు తప్పుడు పనులకు ఉపయోగపడే అవకాశం ఉందని, ప్రభుత్వం వ్యక్తిగత స్వేచ్ఛ మీద భరోసా ఇవ్వలేకపోతోందని ఇటీవల వార్తలు వస్తున్న నేపథ్యంలో యూఐడీఏఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

కాగా, మీకు ఎవరిదైనా ఆధార్ ఖాతా సంఖ్య తెలుసా? అయితే వారికి ఏ బ్యాంకులో ఉందో ఇట్టే తెలుసుకోవచ్చు. 'యూఐడీఏఐ'లో ఉన్న ఈ లోపాన్ని టెక్కీలు పసిగట్టారు. వాస్తవానికి ప్రజలు తమ ఏఏ బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానాన్ని పూర్తి చేసుకున్నారోనన్న విషయాన్ని తెలుసుకునేందుకు ఆధార్ బ్యాంక్ మేపర్ వెబ్ సైట్ ద్వారా అవకాశాన్ని కల్పించింది. ఈ సేవలను వాడుకోవాలంటే, రిజిస్టర్డ్ మొబైల్ నంబరుకు వచ్చే ఓటీపీ (వన్ టైమ్ పాస్ వర్డ్)ను ఎంటర్ చేయడం తప్పనిసరి. అయితే, ఓటీపీ లేకుండా కూడా దీన్ని తెలుసుకోవచ్చు. అదెలాగో చూద్దాం.


మీ ఫోన్ నుంచి ★99★99★1హాష్ అని టైప్ చేయాలి. దీనికి 50 పైసల చార్జ్ పడుతుంది.

ఆపై మీ ఆధార్ సంఖ్యను ఎంటర్ చేయాలన్న డైలాగ్ బాక్స్ కనిపిస్తుంది.

అక్కడ ఆధార్ సంఖ్యను ఎంటర్ చేసి, ఆపై కన్ఫర్మ్ చేయాలి. వెంటనే ఏఏ బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానమై ఉందో డిస్‌ప్లే అవుతుంది. ఈ విధానంలో రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ అవసరం లేదు సరికదా, 'ఓటీపీ'తోనూ అవసరం రాదు. మీరూ ట్రై చేసి చూడండి!


థెరిసా మే బృందంలో నారాయణ మూర్తి అల్లుడు

● ట్వీట్ చేసిన బ్రిటన్ ప్రధాని కార్యాలయం ● అండర్ సెక్రటరీ ఆఫ్ స్టేట్గా రిషి సునాక్ నియామకం ● స్థానిక ప్రభుత్వ మంత్రిత్వ శాఖలో బాధ్యతలు



లండన్: ఆంతరంగిక మంత్రులు, కార్యదర్శుల బృందంలో చేసిన మార్పుల్లో భాగంగా బ్రిటన్ ప్రధాని థెరెసా మే, భారత సంతతి వ్యక్తి రిషి సునాక్కి కీలక శాఖను అప్పగించారు. రిషి సునాక్ స్వయానా ఇన్ఫోసిస్ సహ-వ్యవస్థాపకుడు నారాయణ మూర్తికి అల్లుడు. స్థానిక ప్రభుత్వం, కమ్యూనిటీస్, హౌసింగ్ మంత్రిత్వ శాఖలో అండర్ సెక్రటరీ ఆఫ్ స్టేట్గా రిషి సునాక్ను నియమించినట్లు బ్రిటన్ ప్రధాని కార్యాలయం ట్వీట్ చేసింది. ఈ మార్పుల్లో భాగంగా ఎక్కువ మంది మహిళలకు, వలసదారులకు కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. 2015 సాధారణ ఎన్నికల్లో నార్త్ యార్క్‌షైర్లోని రిచ్మండ్ నియోజకవర్గం నుంచి రిషి సునాక్ గెలిచారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, లండన్‌లోని ఓ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థకు సహ-వ్యవస్థాపకుడిగా రిషి ఉన్నారు. 2014లో రాజకీయాల్లోకి వచ్చి, ఎంపీగా గెలుపొందారు. నారాయణ మూర్తి కూతురు అక్షత మూర్తిని రిషి పెళ్లి చేసుకున్నారు. వారికి కృష్ణా, అనౌష్క అనే ఇద్దరు పాపలు ఉన్నారు.

స్థిరంగా ముగిసిన స్టాక్ మార్కెట్



ముంబై: దేశీయ మార్కెట్లు బుధవారం స్తబ్దుగా సాగాయి. ఈ వారంలో వెలువడనున్న కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీనికి తోడు అంతర్జాతీయంగానూ ఎలాంటి కీలక పరిణామాలు లేకపోవడంతో సూచీలు ఆద్యంతం అంతంత మాత్రంగానే సాగాయి. అయితే వరుస రికార్డులను నిలువులేకపోయాయి. పడుతూ లేస్తూ చివరకు అత్యల్ప నష్టాలను నమోదుచేశాయి. బుధవారం నాటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 10 పాయింట్లు కోల్పోయి 34,433 వద్ద, నిఫ్టీ 5 పాయింట్ల నష్టంతో 10,632 వద్ద ముగిశాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 63.70గా కొనసాగుతోంది. ఎన్ఎస్ఈలో టీసీఎస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్‌మహింద్రా, కోల్‌ఇండియా షేర్లు లాభపడగా.. యూపీఎల్ లిమిటెడ్, ఐషర్ మోటార్స్, ఎన్టీపీసీ, డాక్టర్ రెడ్డీస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టపోయాయి.

బ్యాంకింగ్ యాప్‌లకు వైరస్ కీలక సూచన చేసిన ఎస్బీఐ



న్యూఢిల్లీ: బ్యాంకింగ్ యాప్ లకు వైరస్ ముప్పు పొంచి ఉందని క్విక్ హీల్ ల్యాబ్ వెల్లడించింది. ఎస్బీఐ సహా 232 బ్యాంకు యాప్ లకు ఆండ్రాయిడ్ బ్యాంకింగ్ ట్రోజన్ పేరిట ముప్పు పొంచి ఉందని హెచ్చరించింది. ఫేక్ ఫ్లాష్ ప్లేయర్ యాప్ ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తోందని తెలిపింది. ఆండ్రాయిడ్ బ్యాంకర్ ఏ9480 పేరిట ఉన్న ఈ వైరస్ వినియోగదారుడి లాగిన్ వివరాలు, ఎస్ఎంఎస్ లను హైజాక్ చేస్తోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎస్బీఐ యాజమాన్యం తన వినియోగదారులకు కీలక సూచనలు చేసింది. 'ఎస్బీఐ ఎనీవేర్ పర్సనల్' యాప్ సురక్షితమని తెలిపింది. ఫ్లాష్ ప్లేయర్ ను ఇన్ స్టాల్ చేసుకోవద్దని సూచించింది. మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్ ను అప్ డేట్ చేసుకోవాలని తెలిపింది. మొబైల్ లేదా ఆన్ లైన్ బ్యాంకింగ్ చేసేవారు తమ మొబైల్స్ లో లేదా కంప్యూటర్ లో యాంటీ వేర్ సాఫ్ట్ వేర్ ను ఇన్ స్టాల్ చేసుకోవాలని పేర్కొంది.

క్రిప్టోకరెన్సీ ఆవిష్కరించిన కొడాక్

న్యూఢిల్లీ: బిట్కాయిన్ అభివృద్ధితో వర్చువల్ కరెన్సీ వ్యాపారం వుంజుకుంది. దీంతో ప్రముఖ కంపెనీలన్నీ తమ బ్రండ్‌కు తగినట్లుగా వర్చువల్ కరెన్సీని సృష్టిస్తున్నాయి. బ్లాక్చెయిన్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం ద్వారా క్రిప్టోకరెన్సీ లావాదేవీలను కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగానే ప్రముఖ కంపెనీ కొడాక్ 'కొడాక్ కాయిన్' పేరుతో వర్చువల్ కరెన్సీని తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. దీంతో మంగళవారం రోజు ఆ కంపెనీ షేర్లు రెట్టింవు ధర పలికాయి. వెన్ డిజిటల్తో కలిసి కొడాక్వన్ పాలసీలో భాగంగా ఈ డిజిటల్ కరెన్సీని విడుదల చేయనున్నారు. ఇది ఫొటోగ్రాఫర్లకు ప్రత్యేకం. ఫొటోలకు రాయల్టీని కూడా ఇదే కరెన్సీలో చెల్లించేందుకు కొడాక్ యోచిస్తోంది. ఓ వైవు బిట్కాయిన్ వంటి వర్చువల్ కరెన్సీ లావాదేవీలు అనూహ్య మార్పులకు లోనయి నష్టాలు తీసుకువచ్చే అవకాశముందని వార్తలు వస్తున్నప్పటికీ, ఇలా రోజుకో ఎక్స్ఛేంజ్ వుట్టుకు వస్తుండటం వినియోగదారులను ఆలోచనలో పడేస్తోంది.

జాయ్ అలుక్కాస్ షోరూంలపై ఐటీ దాడులు



న్యూఢిల్లీ: ట్యాక్స్ లు ఎగ్గొట్టారనే కారణంగా ప్రముఖ నగల దుకాణం జాయ్ అలుక్కాస్ షోరూమ్ లపై ఐటీ దాడులు జరుగుతున్నాయి. చెన్నైలోని పలు షోరూంలపై ఇన్ కమ్ ట్యాక్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ ఉదయం నుంచి దాడులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదాయవు పన్ను అధికారులు మాట్లాడుతూ, అన్ని వివరాలను తర్వాత ప్రకటిస్తామని చెప్పారు. భారత్ తో పాటు ప్రపంచ వ్యాప్తంగా 11 దేశాల్లో జాయ్ అలుక్కాస్ తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది. ఇండియా, యూకే, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, సింగపూర్, సౌదీ అరేబియా, మలేషియా, అమెరికా, యూఏఈ దేశాల్లో ఈ సంస్థ వ్యాపారం చేస్తోంది. దాదావు 130 షోరూమ్ లు ఈ సంస్థకు ఉన్నాయి.

హంటర్స్ టీమ్‌తో బూస్ట్ గిన్నిస్ రికార్డు



హైదరాబాద్: హెల్త్ ఫుడ్ డ్రింక్స్ విభాగంలో 'బూస్ట్' ను మార్కెటింగ్ చేస్తున్న జీఎస్‌కే కన్స్యూమర్ హెల్త్‌కేర్, తాజాగా, హైదరాబాద్ హంటర్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుని గిన్నిస్ రికార్డుకు ప్రయత్నం చేసింది. పుల్లెల గోపీచంద్ అకాడమీలో ప్రముఖ బ్యాడ్మింటన్ తార కరోలినా మారిన్ అతిపెద్ద బ్యాడ్మింటన్ లెసన్‌ను యువతకు బోధించడం ద్వారా ఈ రికార్డు కోస, జీఎస్‌కే యత్నించింది. ప్రముఖ షట్లర్లు సాయి ప్రణీత్, సాత్విక్ సిరాజ్ తదితరులు కూడా పాల్గొనగా, 400 మందికి పైగా యువకులు ఈ బోధనా రికార్డులో భాగమయ్యారు.

పృథ్వీషాతో ప్రొటినెక్స్ ఒప్పందం



న్యూఢిల్లీ: ప్రస్తుతం అండర్ 19 క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ఉన్న పృథ్వీషాతో ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇందులో భాగంగా ప్రొటినెక్స్ బ్రాండ్‌కు ఐదేళ్ల పాటు షా ప్రచారకర్తగా ఉండనున్నాడని డానోన్ వెల్లడించింది. ఇండియాలో తమ ఉత్పత్తుల అమ్మకాలు షా రాకతో మరింతా పెరుగుతాయని భావిస్తున్నామని, వచ్చే ఐదేళ్లలో షా భారత క్రికెట్ జట్టులోకి సైతం ప్రవేశం పొందగల సత్తా ఉన్న ఆటగాడని డానోన్ ఇండియా మార్కెటింగ్ విభాగం డైరెక్టర్ హిమాన్షు బక్షి వెల్లడించారు.

చేతులు కలిపిన ఐఎంఏ, హార్ట్‌కేర్, ఒమరాన్



హైదరాబాద్: బ్లడ్ ప్రెజర్ (బీపీ)ను రెగ్యులర్‌గా పర్యవేక్షించాల్సిన ఆవశ్యకతను ప్రచారం చేయడమే లక్ష్యంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్, హార్ట్‌కేర్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, ఒమరాన్‌లు చేతులు కలిపాయి. పలు అధ్యయనాలు వెల్లడించేదాని ప్రకారం, ఇండియాలో మూడోవంతు మంది ప్రజలకు రక్తపోటు, హైపర్ టెన్షన్ సమస్యలు ఉన్నాయి. 60 శాతం మంది ప్రజలకు బీపీకి చికిత్సపై సరైన అవగాహన కూడా లేదని ఒమరాన్ ఇండియా ఎండీ కజునోరి టోకురా వెల్లడించారు. ఐఎంఏతో కలసి తాము దేశవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు తెలిపారు.

ఎయిర్‌టెల్ తీరును ఎద్దేవా చేసిన సుమంత్



హైదరాబాద్: టాలీవుడ్ నటుడు సమంత్ను తాజాగా ఓ ట్వీట్ చేసి ప్రముఖ టెలికాం కంపెనీ ఎయిర్‌టెల్‌కు చురకలంటించాడు. ఆ కంపెనీ తీరును తెలువుతూ ఆయన చేసిన ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. కాల్ డ్రాపింగ్‌తో ఎయిర్‌టెల్ ఇబ్బంది పెడుతోందని ఆయన పరోక్షంగా చెప్పాడు. ఎయిర్ టెల్ సమర్పించు కాల్ డ్రాపింగ్ అనే ఆర్ట్ను చాలా తరచుగా ఉపయోగిస్తున్నారు.. అభినందనలు.. అని ట్విట్టర్లో పేర్కొన్నారు. టెలికాం కంపెనీలు ఇచ్చే ప్రకటనల మాదిరిగా ఈ ట్వీట్ చేశాడన్నమాట. ఈ ట్వీట్ పై స్పందిస్తూ నెటిజన్లు కూడా తమదైన శైలిలో చురకలంటిస్తున్నారు.

బంపర్ ఆఫర్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్

న్యూఢిల్లీ: తన వినియోగదారులకు బీఎస్ఎన్ఎల్ బంపర్ ఆఫర్ ప్రకటించింది. రూ. 191తో రీచార్జ్ చేసుకుంటే 28 రోజుల పాటు అపరిమిత ఫోన్ కాల్స్, అపరిమిత డేటాతో పాటు ప్రతి రోజూ 300 ఎస్ఎంఎస్ లను పంవుకునే సదుపాయాన్ని బీఎస్ఎన్ఎల్ కల్పించింది. ఒక్క రోజులో 1 జీబీ డేటా వినియోగం పూర్తయిన తర్వాత 80 కేబీపీఎస్ స్పీడ్ వర్తిస్తుంది. నిన్నటి నుంచి ఈ సదుపాయం అమల్లోకి వచ్చిందని తెలంగాణ టెలికాం సర్కిల్ సీజీఎం సుందర్ తెలిపారు. మరిన్ని వివరాల కోసం 1503కి ఫోన్ చేయాలని సూచించారు.

సోషల్ మీడియా ద్వారా ఇండేన్ గ్యాస్ బుకింగ్

● ఫేస్ బుక్, ట్విట్టర్ ద్వారా బుకింగ్ సదుపాయం ● లాగిన్ అయి బుక్ చేసుకోవడమే ● ఆన్ లైన్ ద్వారా డబ్బు చెల్లించవచ్చు



న్యూఢిల్లీ: ఇండేన్ గ్యాస్ యాజమాన్యం తన వినియోగదారులకు శుభవార్తను ప్రకటించింది. ఇకపై సామాజిక మాధ్యమాలైన ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా కూడా ఇండేన్ గ్యాస్ ను బుక్ చేసుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.

ట్విట్టర్ ద్వారా బుక్ చేసుకోవాలంటే... ట్విట్టర్ అకౌంట్ లోకి లాగిన్ కావాలి. ఆ తర్వాత అంటూ ట్వీట్ చేయాలి. ఆ తర్వాత పేరు, ఈ మెయిల్, ఎల్పీజీ నంబర్ ను నమోదు చేయాలి. మొదటిసారి ఈ సదుపాయాన్ని వాడుకుంటున్నవారు ట్వీట్ చేయాలి.

ఫేస్ బుక్ ద్వారా బుక్ చేసుకునేవారు... ఫేస్ బుక్ లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పేజ్ ను ఓపెన్ చేయాలి. కుడివైవు బాక్స్ లో 'బుక్ నౌ' అనే ఆప్షన్ ఉంటుంది. దాన్ని క్లిక్ చేసి, పేరు, ఈ మెయిల్, ఎల్పీజీ నంబర్ ను నమోదు చేయాలి. ఆన్ లైన్ ద్వారా కూడా డబ్బు చెల్లించే అవకాశం ఉంది.

గూగుల్ ఆఫీసులో చోరులు

వారానికి 250 గూగుల్ 'జీబైక్స్' దొంగతనం

● పర్యావరణ పరిరక్షణ కోసం సైకిళ్లు ● వాటిని ఎత్తుకెళ్లిపోతున్న ప్రజలు ● నివారించేందుకు జీపీఎస్ ట్రాకర్లను ఏర్పాటు చేస్తున్న గూగుల్



న్యూఢిల్లీ: టెక్ దిగ్గజం గూగుల్ ఇప్పుడో కొత్త సమస్యను ఎదుర్కొంటోంది. అమెరికాలోని సిలికాన్ వ్యాలీలోని మౌంటెన్ వ్యూ నగరంలో ఉన్న గూగుల్ కార్యాలయాల్లో పర్యావరణాన్ని పాడుచేయకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఆకర్షణీయమైన సైకిళ్లను ఉచితంగా గూగుల్ అందిస్తుండగా, ఆ సైకిళ్లను ఎంచక్కా ఎత్తుకెళ్లిపోతున్నారట. క్యాంపస్ లో తిరిగే నిమిత్తం 'జీబైక్స్' పేరిట పసువు రంగు ఫ్రేమ్, రెడ్ బాస్కెట్, గ్రీన్, బ్లూ వీల్స్ తో వెరైటీగా కనిపించే సైకిళ్లను సంస్థ అందుబాటులోకి తెచ్చింది. వీటి ధరలు 100 డాలర్ల నుంచి 300 డాలర్ల వరకూ ఉండగా, క్యాంపస్ పార్కింగ్ లో ఉంచిన సైకిళ్లను తీసుకెళుతున్నవారు, వాటిని తిరిగి వెనక్కు తీసుకురావడం లేదని సంస్థ వర్గాలు వెల్లడించాయి. తాము 1,100 సైకిళ్లను ఉచితంగా అందిస్తుండగా, వారంలో 100 నుంచి 250 సైకిళ్లు మాయం అవుతున్నాయని అధికారి ఒకరు చెప్పినట్టు 'వాల్ స్ట్రీట్ జర్నల్' తెలిపింది.

మౌంటెన్ వ్యూ నగరంలో 80 వేల మంది నివసిస్తుండగా, వారంతా గూగుల్ సైకిళ్లను వాడుతున్నారని తెలిపింది. దీనిని అరికట్టేందుకు ఇటీవల ప్రతి సైకిల్ కూ జీపీఎస్ ట్రాకర్లను అమర్చే పనిని ప్రారంభించినట్టు అధికారులు వెల్లడించారు. ఇక ఐదు వ్యాన్లను, 30 మంది ఉద్యోగులను నియమించిన గూగుల్ 'జీబైక్స్' ఎక్కడున్నాయో కనిపెట్టి తెచ్చే పనిని వారికి అప్పగించిందట.


డిజిటల్ చెల్లింపులు ఇక మరింత సులభతరం: కాగా, నోట్ల రద్దు తర్వాత డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహం కోసం రోజుకో యాప్ వుట్టుకొస్తున్న సంగతి తెలిసిందే. వ్యాలెట్లు, పేమెంట్లు, లావాదేవీలు ఇలా అన్ని రకాల సేవలకు ప్రత్యేక యాప్లు వచ్చాయి. టెక్నాలజీ దిగ్గజం గూగుల్ కూడా తేజ్ యాప్, గూగుల్ వ్యాలెట్, ఆండ్రాయిడ్ పే వంటి డిజిటల్ చెల్లింపుల యాప్లను అందుబాటులోకి తెచ్చింది. ఇదే బాటలో పేమెంట్ సేవలను మరింత సులభతరం చేసేందుకు గూగుల్ పే పేరుతో మరో యాప్ను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ గూగుల్ పే యాప్ ద్వారా చేసిన చెల్లింపుల వివరాలన్నీ సంబంధిత వ్యక్తి గూగుల్ ఖాతాలో అందుబాటులో ఉంటాయని సంస్థ ఉత్పత్తుల మేనేజ్మెంట్ ఉపాధ్యక్షుడు పాలి భట్ తెలిపారు. గూగుల్ వ్యాలెట్, ఆండ్రాయిడ్ పే యాప్ల మేళవింవుగా ఈ యాప్ను రూపొందించారు. డైస్, ఫన్డాంగో, హంగ్రీ హౌస్, ఇన్స్టాకార్ట్, మరిన్ని ఇతర యాప్లు ఇప్పటికే గూగుల్ పే సేవలను ఉపయోగించుకుంటున్నాయి. తేజ్ యాప్ వాడుతున్న వారికి కూడా గూగుల్ పేలో ఉన్న అన్ని నూతన సౌకర్యాలను వినియోగించుకునే అవకాశాన్ని గూగుల్ కల్పించనున్నట్లు తెలుస్తోంది.

మార్కెట్‌లోకి వెర్నా కొత్త వేరియంట్



న్యూఢిల్లీ: హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన మిడ్‌సైజు ప్రీమియం సెడాన్ వెర్నాలో రెండు కొత్త వేరియంట్లను బుధవారం లాంచ్ చేసింది. 1.4 లీటరు పెట్రోల్ ఇంజిన్‌తో వీటిని మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. వీటి ధరలు ఎక్స్‌షోరూం ఢిల్లీలో రూ. 7,79,000, రూ. 9,09,000గా ఉన్నాయి. గతేడాది ఆగస్టులోనే కంపెనీ తన కొత్త తరం వెర్నాను లాంచ్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం లాంచ్ అయిన తన తర్వాతి జనరేషన్ వెర్నాలో 1.4లీటరు కప్పా డ్యూయల్ వీటీవీటీ పెట్రోల్ ఇంజిన్ ఉంది. ఇది పనితీరుకు, ఇంధన సామర్థ్యానికి కచ్చితమైన కలయికగా ఉపయోగపడుతోందని కంపెనీ సేల్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ రాకేష్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ కొత్త వేరియంట్లు వెర్నా పాపులారిటీని మరింత బలోపేతం చేస్తామని, సెడాన్‌ను ఎంపికను, అనుభూతిని మరింత విస్తృాఎతం చేస్తాయని చెప్పారు. ఈ కొత్త వేరియంట్లు 100పీఎస్ పవర్ అవుట్‌వుట్, 19.1కేఎంపీఎల్ ఇంధన సామర్థ్యాన్ని ఆఫర్ చేయనున్నట్టు కంపెనీ పేర్కొంది. సిక్స్-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌ను ఈ మోడల్స్ ఆఫర్ చేయనున్నాయి.

కార్ల ధరలు పెంచిన మారుతి సుజుకి



న్యూఢిల్లీ: దేశీయ అతిపెద్ద కారు తయారీ సంస్థ మారుతీ సుజుకీ తన కార్ల ధరలను పెంచేసింది. తన మోడల్స్‌పై రూ. 17వేల వరకు ధరలు పెంచుతున్నట్టు మారుతీ సుజుకీ ప్రకటించింది. ఇన్‌పుట్ వ్యయాలు పెరుగడంతో ఆ మేరకు తమ మోడల్స్‌పై ధరలు కూడా పెంచుతున్నట్టు మారుతీ సుజుకీ తెలిపింది. కమోడిటీ, అడ్మినిస్ట్రేటివ్, డిస్ట్రిబ్యూషన్ వ్యయాలు పెరుగడంతో, తమ మోడల్స్ అన్నింటిపై రూ. 1700 నుంచి రూ. 17వేల శ్రేణిలో ధరలు పెంచుతున్నట్టు బుధవారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. వెంటనే పెంచిన ధరలు అమల్లోకి వస్తాయని కంపెనీ తెలిపింది. మారుతీ సుజుకి హ్యాచ్‌బ్యాక్ ఆల్టో 800 నుంచి ప్రీమియం క్రాస్‌ఓవర్ ఎస్-క్రాస్ వరకు మోడల్స్‌ను రూ. 2.45 లక్షల నుంచి రూ. 11.29 లక్షల శ్రేణిలో విక్రయిస్తోంది. జనవరి నుంచి ధరల పెంవును చేపడతామని మారుతీ గత నెలలోనే చెప్పింది. టాటా మోటార్స్ కూడా ఈ నెల 1 నుంచి తమ వెహికిల్స్‌పై రూ. 25వేల వరకు ధరలు పెంచింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా, హోండా కార్లు, మహింద్రా అండ్ మహింద్రా కూడా ఇప్పటికే తమ వాహనాల ధరలను పెంచుతామని తెలిపాయి. ప్రస్తుతం ఈ కంపెనీలు తమ వెహికిల్స్‌పై ధరల పెంవును చేపట్టాల్సి ఉంది.

అమెరికా యువతిని పెళ్లి చేసుకున్నా అక్కడి పౌరసత్వాన్ని కోల్పోయిన ఎన్నారై

న్యూయార్క్ : భారత్‌కు చెందిన నేచురలైజ్డ్ అమెరికన్ (లీగల్‌గా పౌరసత్వం పొందిన వ్యక్తి) తన పౌరసత్వాన్ని కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే, బల్జీందర్ సింగ్ (43) అనే వ్యక్తి న్యూజెర్సీలో ఉంటున్నాడు. అమెరికా యువతిని పెళ్లి చేసుకున్న అతను 2006లో అక్కడి పౌరసత్వాన్ని పొందాడు. 1991లో అతను అమెరికాకు వెళ్లాడు. అయితే సరైన గుర్తింపు పత్రాలను, ట్రావెల్ డాక్యుమెంట్లను ఆ సమయంలో అతను సమర్పించలేదు. అంతే కాదు, తన పేరును దేవీందర్ సింగ్ అని పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో, అతన్ని ఇండియాకు తిరిగి పంపించేయాలని అక్కడి కోర్టు ఆదేశాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో, అతను అక్కడి యువతిని పెళ్లాడాడు. ఒక నెల తరువాత తనకు అమెరికాలో ఆశ్రయం కల్పించాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అంతే కాదు. తన పేరును బల్జీందర్ సింగ్‌గా పేర్కొన్నాడు. ఈ క్రమంలో, గత శుక్రవారం న్యూజెర్సీలోని ఫెడరల్ జడ్జి కీలక తీర్పు వెలువరించారు. బల్జీందర్ సింగ్ నేచురలైజేషన్‌ను ఉపసంహరించుకోవచ్చని తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా యూఎస్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ సిస్నా మాట్లాడుతూ, తప్పుడు మార్గాల ద్వారా అమెరికా పౌరసత్వం పొందాలనుకునే వారికి, ఇప్పటికే పొందినవారికి ఇది ఒక హెచ్చరిక అని అన్నారు. ఇలాంటి వారిని క్షమించే ప్రసక్తే లేదని చెప్పారు. ఫ్రాన్సిస్‌ను ట్రంప్ ప్రభుత్వం నియమించింది. దీనిపై స్పందించిన జస్టిస్ డిపార్ట్‌మెంట్ ఇది తొలి డీన్యూట్రలైజేషన్ కేసు అని తెలిపింది.

అమెరికా రహస్య నిఘా ఉపగ్రహ ప్రయోగం విఫలం

హ్యూస్టన్ : ఆదివారం అమెరికా ప్రయోగించిన రహస్య నిఘా ఉపగ్రహ ప్రయోగం విఫలమైంది. మొదటి దశను విజయవంతంగా పూర్తి చేసిన రాకెట్ నుంచి రెండో దశలో ఉపగ్రహం వేరు కావడంలో ఇబ్బందులు తలెత్తాయి. ఆ తరువాత అది ఏమైందో తెలియరాలేదు. అయితే, ఉపగ్రహం అట్లాంటిక్ సముద్రంలో కూలిపోయి ఉంటుందని కొందరు చెబుతున్నారు. స్పేస్ ఎక్స్ సంస్థకు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ఆదివారం అమెరికా రహస్య ఉపగ్రహం జుమాను నింగిలోకి మోసుకువెళ్లింది.

అధికార టీఆర్ఎస్ పార్టీలో రాజ్యసభ 'ఫీవర్'

- త్వరలోనే రెండు స్థానాలు ఖాళీ
- ఏప్రిల్ 2న పదవీ విరమణ చేయనున్న సభ్యులు
- ఇప్పటికే పాల్వాయి మృతితో ఒక స్థానం ఖాళీ
- ఎన్నిక అనివార్యమైతే మార్చిలో పోలింగ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో త్వరలోనే రాజ్యసభ ఎన్నికల సందడి మొదలు కానుంది. మూడు స్థానాలు ఈ ఏడాది ఏప్రిల్‌లో ఖాళీ కానున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికే ఖాళీగా ఉన్న ఒక స్థానంతోపాటు, మరో ఇద్దరు సభ్యులు ఈఏడాది ఏప్రిల్ 2వతేదీన పదవీ విరమణ చేయనున్నారు. టీఆర్ఎస్ పార్టీ సీనియర్లు పలువురు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి తమకు ఈసారి అవకాశాన్ని కల్పించాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. మూడు స్థానాల్లో ఒక స్థానాన్ని యాదవులకు కేటాయిస్తానని ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక రెండు స్థానాల కోసం పార్టీలోని సీనియర్ల మధ్య తీవ్ర పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి ఏడుగురు రాజ్యసభ సభ్యుల ప్రాతినిథ్యం లభించింది. ఇందులో టీడీపీకి చెందిన సీఎం రమేష్, కాంగ్రెస్‌కు చెందిన రాపోలు ఆనందభాస్కర్ లు ఈ ఏడాది ఏప్రిల్ 2న పదవీ విరమణ చేయనున్నారు. రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతూనే కాంగ్రెస్‌పార్టీకి చెందిన పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి గత ఏడాది జూన్ తొమ్మిదవతేదీన అకాల మరణం పొందారు. దాంతో ఈ స్థానాన్ని కూడా భర్తీ చేయాల్సి ఉంది. నిబంధనల ప్రకారం రాజ్యసభ స్థానాలు ఖాళీ అయ్యేనాటి కన్నా 30 నుంచి 45 రోజుల ముందే కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. ఈఏడాది ఫిబ్రవరిలో షెడ్యూల్ విడుదలై, పోలింగ్ అనివార్యమైతే మార్చిలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా పోలింగ్ నిర్వహించే అవకాశాలున్నాయి.

శాసనసభలో పార్టీల ప్రస్తుత బలాబలాల పరిశీలిస్తే, మూడింటికి మూడు స్థానాలను అధికార టీఆర్ఎస్ సునాయాసంగా గెలుచుకునే వీలుంది. అసెంబ్లీ గణాంకాల ప్రకారం సభలో ఒక నామినేటెడ్ సభ్యుడు సహా 120 మంది సభ్యులు ఉన్నారు. అందులో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 82 మంది ఉన్నారు. సాంకేతికంగా కాంగ్రెస్ లో 19 మంది ఎమ్మెల్యేలు ఉన్నట్లు అసెంబ్లీ లెక్కలు చెబుతున్నప్పటికీ, ఆపార్టీకి చెందిన ఆరు మంది ఎమ్మెల్యేలు కారెక్కిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 13కే పరిమితమవుతుంది. ఎంఐఎం 7, బీజేపీ ఐదు మంది సభ్యులు కలిగి ఉన్నారు. టీడీపీకి ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేల్లో ఒకరు ఇటీవల కాంగ్రెస్ లో చేరారు. ఇక స్వతంత్ర ఎమ్మెల్యే ఒకరు కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ సహా మిగిలిన పార్టీలేవీ రాజ్యసభ స్థానాలను దక్కించుకునే అవకాశాలు లేవు.

6కు చేరనున్న టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుల సంఖ్య

మూడు రాజ్యసభ స్థానాల భర్తీతో టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుల సంఖ్య ఆరుకు చేరనుంది. ప్రస్తుతం ఆపార్టీ తరుపున ముగ్గురు రాజ్యసభ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏప్రిల్‌లో ఖాళీ అయ్యే మూడు రాజ్యసభ స్థానాలు టీఆర్ఎస్ ఖాతాలోకి వెళ్లడం ఖాయమని స్పష్టమవడంతో, రాజ్యసభలో ఆ పార్టీ సభ్యుల సంఖ్య 6కు చేరుతుంది.

మరో ఇద్దరు తెలంగాణ రాజ్యసభ సభ్యుల పదవీ విరమణ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు 18 మంది ప్రాతినిధ్యం వహించగా, రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఏడు, ఏపీకి 11 స్థానాలు దక్కాయి. అయితే సభ్యుల విభజన లాటరీ పద్ధతిలో జరగడంతో ఇక్కడివారు కొందరు అక్కడికి, అక్కడివారు కొందరు ఇక్కడికి కేటాయించబడ్డారు. ఈ క్రమంలోనే ఏపీకి చెందిన సీఎం రమేష్ (టీడీపీ), కేవీపీ రామచంద్రరావు (కాంగ్రెస్) తెలంగాణకు, తెలంగాణకు చెందిన కె.కేశవరావు (టీఆర్ఎస్), ఎంఎ ఖాన్ (కాంగ్రెస్), రేణుకాచౌదరి (కాంగ్రెస్), టి.దేవేందర్‌గౌడ్ (టీడీపీ) ఏపీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిలో దేవేందర్‌గౌడ్, రేణుకాచౌదరి కూడా ఏప్రిల్ 2న పదవీ విరమణ చేయనున్నారు.

బాబు కరివేపాకులా వాడుకుంటున్నారు

వైసీపీ నేత అనంత

అనంతపురం, మేజర్‌న్యూస్: అనంతపురం జిల్లాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కరివేపాకులా వాడుకుంటున్నారని మాజీ ఎంపీ అనంతవెంకట్రామిరెడ్డి మండిపడ్డారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం పర్యటన సందర్భంగా మాజీ ఎంపీ, వైసీపీ నేత అనంత వెంకట్రామిరెడ్డి బుధవారం ఇక్కడ మీడియాతో మాట్లాడారు. గత నాలుగేళ్లుగా కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చారని వాటిలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. అనంతపురం టీడీపీ నేతలకు చీము నెత్తురు, సిగ్గూశరం ఉంటే చంద్రబాబును నిలదీయాలని డిమాండ్ చేశారు. ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన అనంత వెంకట్రామిరెడ్డి పదవులను కరివేపాకులా చూస్తున్న వారంతా రాజీనామా చేస్తే బాగుంటుందన్నారు. అక్రమ సంపాదన, దౌర్జన్యాలను పక్కనపెట్టి సమస్యలు తీర్చేందుకు ప్రయత్నిస్తే ఫలితం ఉంటుందని అన్నారు. ఏపీ సర్కార్ ఆర్భాటంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమం ఓ బోగస్ అని, అర్జీలు తీసుకోవడం మినహా సాధించింది శూన్యమని ఆయన వ్యాఖ్యానించారు. జన్మభూమి టీడీపీ ప్రచార కార్యక్రమంలా సాగుతోందని, ఏపీలో అధికారులు నరకయాతన అనుభవిస్తున్నారని అనంత వెంకట్రామిరెడ్డి అన్నారు. హెరిటేజ్ కంపెనీకి లబ్ది చేకూర్చేందుకే చంద్రబాబు పాడి పరిశ్రమను నీరుగారుస్తున్నారన్నారు.

మా సైన్యం సహకరించదు, ఏ రహస్యమూ చెప్పబోము

- అమెరికాకు షాకిచ్చిన పాకిస్తాన్
- పాక్‌కు నిధులను నిలిపివేసిన అమెరికా

ఇస్లామాబాద్ : ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారిందని ఆరోపిస్తూ, పాకిస్తాన్‌కు తాము అందిస్తున్న ఆర్థిక సాయాన్ని నిలిపివేయాలని అమెరికా నిర్ణయించిన వేళ పాక్ కూడా అదే స్థాయిలో స్పందించింది. తమ దేశంలో అమెరికా సైన్యానికి అందిస్తున్న సహాయ సహకారాలను వెనక్కు తీసుకుంటున్నట్టు స్పష్టం చేసింది. ఇకపై అమెరికా సైన్యానికి తమ సైన్యం సహకరించబోదని, ఇంటలిజెన్స్ సహకారాన్ని కూడా ఉపసంహరించుకుంటున్నామని పాక్ రక్షణ శాఖ మంత్రి ఖుర్రం దస్తగిర్ ఖాన్ స్పష్టం చేసినట్టు 'డాన్' పత్రిక తెలియజేసింది. పాక్ భూభాగంపై స్థావరాలను ఏర్పాటు చేసుకుని, ఐఎస్ఐ అందించే నిఘా నివేదికల ఆధారంగా ఆఫ్గనిస్తాన్ ఉగ్రవాదులపై యుఎస్ సైన్యం దాడులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆఫ్గన్‌లో యుఎస్ విజయానికి తమ సైన్యమే కారణమని వ్యాఖ్యానించిన ఖుర్రం ఖాన్ తీసుకున్న సహాయాన్ని అమెరికా మరచిపోయిందని అన్నారు. 2018లో ట్రంప్ పాక్‌ను ఉద్దేశించి తొలి ట్వీట్ చేసిన తరువాత రెండు దేశాల మధ్య మాటల యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే.

కమిషన్ల కోసమే కాంట్రాక్టర్ల మార్పు

వైసీపీ ఎంపీ వై.వీ.సుబ్బారెడ్డి



కాకినాడ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి చిత్తశుద్ధి ఉంటే ఇందిరాసాగర్ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. కమీషన్ల కోసమే ప్రాజెక్టు కాంట్రాక్టర్లను బాబు తరచుగా మారుస్తున్నారని ఆరోపించారు. జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బీసీలకు చంద్రబాబు తీవ్ర అన్యాయం

వైసీపీ నేత జంగా కృష్ణమూర్తి విమర్శ

విజయవాడ, మేజర్‌న్యూస్: బీసీలకు సీఎం చంద్రబాబు తీవ్ర అన్యాయం చేస్తున్నారని వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి విమర్శించారు. బుధవారం వైసీపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన ఏ ఒక్కహామీని చంద్రబాబు నెరవేర్చలేదని ఆరోపించారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చలవతో బీసీ విద్యార్థులు ఉన్నత చదువులు చదివారని, బీసీల అభ్యున్నతికి వైఎస్ జగన్ పాటుపడతారని చెప్పారు. బీసీలోని అన్ని కులాలకు జగన్ న్యాయం చేస్తారని అన్నారు. అన్ని బీసీ వర్గాలకు న్యాయం చేసేలా వైసీపీ బీసీ డిక్లరేషన్ ఉంటుందని తెలిపారు. వైఎస్ జగన్ పాదయాత్ర బీసీ వర్గాలకు భరోసాయాత్రగా సాగుతోందన్నారు. బీసీ డిక్లరేషన్ ఎలా ఉండాలనే దానిపై బీసీ మేధావులు, ప్రజాసంఘాలతో తమ పార్టీ బీసీ అధ్యయన కమిటీ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తోందని అందరి అభిప్రాయాలు సేకరించి నివేదికను జగన్‌ను అందజేస్తామని తెలిపారు.

గడ్డ కట్టే చలిలో మొసళ్ల కష్టాలు

- ముక్కులు బయటపెట్టి గాలి పీల్చుకుంటాయి
- అమెరికాలో భయంకరంగా తగ్గిన ఉష్ణోగ్రతలు
- సహజ ప్రవృత్తిని ప్రదర్శిస్తున్న జంతువులు

న్యూయార్క్ : అమెరికాలో ప్రస్తుతం నదులు, సరస్సులు, కొలనులు అన్నీ గడ్డ కట్టుకు పోయాయి. దీనితో వాటిలో నివసించే జంతువుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చేపలు, కప్పల పరిస్థితి పక్కన పెడితే ఉభయచరాలైన మొసళ్ల పరిస్థితి మరీ ఘోరంగా మారింది. గడ్డ కట్టే చలి నుంచి అవి ఎలా రక్షణ పొందుతాయో తెలిపే వీడియో ఒకటి ఇప్పుడు వైరల్‌గా మారింది. ఇందులో గడ్డ కట్టిన నీటి ప్రాంతంలో మొసళ్ల ముక్కులు మాత్రం బయటికి ఉండడం కనిపిస్తోంది. నిజానికి ఇది ఒక రకమైన సుప్తావస్థ పరిస్థితి. సాధారణంగా శీతల రక్తం గల జంతువులు ఇలా చలికాలం పూట మగతగా పడి ఉంటాయి. ఈ సమయంలో వాటి జీవక్రియా రేటు తగ్గిపోతుంది. నేల మీద ఉండే జీవులు బొరియల్లో, చెరియల్లో తల దాచుకుంటాయి. కానీ భారీ శరీరం కారణంగా మొసళ్లకు ఆ అవకాశం చాలా తక్కువ. దీనితో ఇలా గాలి కోసం ముక్కులు బయటపెట్టి, గడ్డ కట్టిన నీటిలో వేలాడుతుంటాయి. అమెరికాలో ఉత్తర కరోలినాలో ఉన్న షార్లెట్ రివర్ స్వాంప్ పార్క్‌లో ఈ దృశ్యం కనిపించింది.

అంతరిక్షంలో 9 సెంమీ ఎత్తు పెరిగానంటూ

వ్యోమగామి తప్పుడు ట్వీట్

- క్షమాపణలు కోరుతూ మరో ట్వీట్
- ఇటీవల ఐఎస్ఎస్‌కు వెళ్లిన జపాన్ వ్యోమగామి నొరిషిగే కనాయ్
- ఎత్తు పెరిగినట్లు ట్వీట్ చేయడంతో ప్రపంచవ్యాప్తంగా మీడియాలో కథనాలు
- సరి చూసుకుని మరో ట్వీట్ ద్వారా క్షమాపణలు కోరిన వైనం



హ్యూస్టన్ : జపాన్‌కు చెందిన వ్యోమగామి నొరిషిగే కనాయ్ అంతరిక్షంలో తన ఎత్తు గురించి ఓ తప్పుడు ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ చేసినందుకు క్షమాపణలు కోరుతూ మరో ట్వీట్ చేశారు. ఆరు నెలల మిషన్‌లో భాగంగా ఇటీవల నొరిషిగే కనాయ్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కి వెళ్లారు. అక్కడికి వెళ్లిన తరువాత తన ఎత్తు 9 సెంటీమీటర్లు పెరిగిందని, మళ్లీ భూమికి తిరిగి వచ్చేటప్పుడు వాహన నౌకలో తాను ఇమడకపోవచ్చని ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్‌ను ప్రపంచవ్యాప్తంగా ఉన్న మీడియా వివిధ కథనాల రూపేణా రాసింది. సాధారణంగా అంతరిక్షంలోకి వెళ్లగానే అక్కడ గురుత్వాకర్షణ శక్తి లేకపోవడం వల్ల వెన్నెముక కొద్దిగా సాగుతుంది. దీంతో వ్యోమగామి ఎత్తులో పెరుగుదల కనిపిస్తుంది. ఈ పెరుగుదల 1 నుంచి 2 సెం.మీ. మధ్య మాత్రమే ఉంటుంది. భూమి మీదకు రాగానే మళ్లీ యథాస్థితికి చేరుకుంటుంది. అయితే, నొరిషిగే కనాయ్ 9 సెం.మీ. పెరిగానని చెప్పడం ఆశ్చర్యకరంగా ఉందని వివిధ దేశాల్లోని మీడియా ప్రచారం చేసింది. మరుసటి రోజు నొరిషిగే మరో ట్వీట్ చేశాడు. ఇందులో తనను క్షమించాలని ఆయన కోరాడు. ఎత్తు 9 సెం.మీ. పెరగలేదని, మరోసారి సరి చూసుకుంటే విషయం అర్థమైందని, తాను రెండు సెంటీ మీటర్లే పెరిగినట్లుగా ధ్రువీకరించారు. తప్పుడు ట్వీట్ చేసి నకిలీ వార్తల ప్రచారానికి కారణమైనందుకు క్షమించాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరం మహాద్భుతం

మరికొన్ని సాగునీటి ప్రాజెక్టులతో అనుసంధానం చేస్తున్న ప్రక్రియ తెలంగాణలోనే కనిపిస్తున్నట్టు దాస్ అభిప్రాయపడ్డారు. స్ట్రక్చర్ల నిర్మాణాలు, ప్రణాళిక, పనులవేగం, పనులు జరు గుతున్నతీరు తమను ఆకట్టుకున్నాయని అన్నారు. రేయింబవళ్లు మూడు షిఫ్టులలో భారీగా జరుగు తున్న పనుల వేగాన్ని బట్టి వ చ్చే వానాకాలం నాటికల్లా కాళేశ్వరం ప్రాజెక్టు మొదటి మైలు రాయి దాటుతుందని సి.డబ్ల్యూ.సి. బృంద సారథి దాస్ అభిప్రాయపడ్డారు. ఈ తరహా వేగవంతమైన పనులు ఎక్కడా చూడలేదని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని, 18 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం తో పాటు మరో 18 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీటిని అందించే బృహత్తర ప్రాజెక్టు అని ఆయన ప్రశంసించారు. జూన్ లో ప్రాజెక్టు ద్వారా తొలి ఫలితాన్ని అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని, టైమ్ ఫ్రేమ్ ప్రకారం పనులు జరిగితే అనుకున్న గడువులోపే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ప్రాజెక్ట్ వ్యయం పెరగకుండా పనులు పూర్తి కావాలన్నారు .అందుకు ప్రతి ఒక్కరూ అన్నీ శాఖలూ కలిసి కట్టుగా పనిచేయాలని దాస్ కోరారు. పనులలో వేగం మరింత పెంచాలని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఒక సవాలుగా తీసుకుందని చెప్పారు. మేడిగడ్డ వద్ద నీటి లభ్యతకు ఎలాంటి సమస్య లేదని కేంద్ర జలసంఘం హైడ్రాలజీ డైరెక్టర్ నిత్యానంద రాయ్ స్పష్టం చేశారు. కాళేశ్వరం నిర్మాణ పనులు చాలా సంతృప్తికరంగా జరుగుతున్నాయని, దేశంలోనే గొప్ప ప్రాజక్ట్ గా కాళేశ్వరం నిర్మాణం అవుతున్నట్టు రాయ్ వ్యాఖ్యానించారు. జాతీయ అభివృద్ధిలో కాళేశ్వరం భాగస్వామి అవుతుందని సి.డబ్ల్యూ.సి.సి.ఈ. దాస్ అన్నారు. ఇదొక మెగా ప్రాజెక్టు అని కొనియాడారు. కోట్లాది మంది రైతుల ప్రయోజనాలతోపాటు బహుళ ప్రయోజనాలు ఇమిడి ఉన్న ఈ ప్రాజెక్టు ఒక అద్భుతమని అన్నారు. తమ ప్రభుత్వం కాళేశ్వరంను నిర్ణీత గడువు లోగా పూర్తయ్యేలా ప్రణాళికా బద్ధంగా పని చేస్తున్నట్టు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎస్.కె.జోషి అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, ఇరిగేషన్ మంత్రి హరీష్ రావు ఈ ప్రాజెక్టు పనులను నిరంతరం సమీక్షిస్తున్నట్టు ఆయన తెలిపారు. నిర్ణీత గడువు లోపే ప్రాజెక్టును పూర్తి చేసి రికార్డును నెలకొల్పనున్నట్టు స్పెషల్ సి.ఎస్. చెప్పారు. కేంద్ర జలసంఘం డైరెక్టర్లు ముఖర్జీ, రాజీవ్ కుమార్, కాళేశ్వరం సి.ఈ.లు ఎన్.వెకటేశ్వర్లు, హరి రామ్ తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

రూ.1500 కోట్లు ఇవ్వండి

బెంగళూరు పారిశ్రా మిక కారిడార్లకు నిధులు కోరినట్లు కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో మెగా లెదర్ పార్క్‌ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించబడిందని, అలాగే తెలంగాణ రాష్ట్రానికి మెగా లెదర్ పార్క్‌ను కేటాయించాలని కేంద్రమంత్రిని కోరామని కేటీఆర్ తెలిపారు. అంతకు మందు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ అధ్యక్షతన జవహర్ భవన్‌లో భారత సంతతి పౌరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విదేశాల్లో ప్రవాస భారతీయులు ఎదుర్కొంటున్న సమస్యలపై.. సుష్మా స్వరాజ్ అన్ని రాష్ట్రాల మంత్రులతో చర్చించారని తెలిపారు. ఒకసారి విదేశాల్లో చిక్కుకుని తిరిగి వచ్చి మళ్లీ వెళ్తే.. వారిని మనదేశానికి తీసుకొచ్చి పాస్‌పోర్ట్ రద్దు చేయాలని నిర్ణయించారని అన్నారు. తెలంగాణలో నకిలీ పాస్‌పోర్ట్ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కేటీఆర్ స్పష్టం చేశారు.

'సూర్య' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూర్య-2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సూర్య తూర్పుగోదావరి జిల్లా బ్యూరోచీఫ్ కొమ్మన సతీష్ ఆధ్వర్యంలో సీనియర్ స్టాఫ్ రిపోర్టర్‌లు వారనాసి సాయిపెరుమాళ్లు, అల్లుమల్లు ఏలియా, రూరల్ విలేఖరి బిందాన సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి నిమ్మకా యల చినరాజప్పతో పాటు కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తిలు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నామన రాంబాబులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

ఏపీకి 60 తెలంగాణకు 50

పాటు భవిష్యత్ వినియోగంపైన కూడా ఈ సమావేశంలో చర్చించారు. హైదరాబాద్ జల సౌధలో బుధవారం జరిగిన కృష్ణా నీటి యాజమాన్య బోర్డు సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. అందుబాటులో ఉన్న 139 టీఎంసీల నీటిని వచ్చే ఆగస్టు నెల వరకు జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని బోర్డు మంగళవారం ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సూచించింది. వాటిలో నుంచి 20 టీఎంసీల నీటిని పక్కకు పెట్టి 110 టీఎంసీల నీటిని మాత్రమే ఇరు రాష్ట్రాలు వినియోగించుకునేలా సమావేశంలో నిర్ణయించారు. దాని ప్రకారం అందుబాటులో ఉన్న నీటిలో ఆంధ్ర ప్రదేశ్ 60, తెలంగాణ 50 టీఎంసీల నీరు వినియోగించుకోవాలని త్రిసభ్య కమిటీ సమావేశంలో నిర్ణయించారు. టెలిమెట్రీ, చిన్న నీటిపారుదల వినియోగం సహా ఇతర అంశాలపై ఏర్పాటు చేసిన కమిటీలు ఇచ్చే నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవాలని కూడా ఈ భేటీలో నిర్ణయం తీసుకున్నారు.

నేనొచ్చాక ఆదుకొంటా

వైఎస్ జగన్ ముందు ఆర్మూగం అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. చెరకు అమ్ముకుందామన్నా షుగర్ ఫ్యాక్టరీలు మూతపడ్డాయని, ఎగుమతిపై కూడా ఆంక్షలు ఉన్నాయని వివరించారు. రైతుల సమస్యలను ఆలకించిన వైఎస్ జగన్ మనందరి ప్రభుత్వం వచ్చాక చెరకు రైతులకు అన్నివిధాల అండగా ఉంటామని భరోసాయిచ్చారు. అంతకుముందు నల్లవెంగనపల్లిలో 800 కిలోమీటర్ల మైలురాయిని ఆయన అధిగమించారు. ఈ సందర్భంగా అక్కడ ఒక మొక్క నాటారు.

12.3 కిలోమీటర్లు: ప్రజా సంకల్పయాత్ర 58వ రోజు గుండుపల్లిలో వైఎస్ జగన్ ముగించారు. చిప్పరపల్లి, జెట్టివాని ఒడ్డు, జెక్కిదొన, గంటావారిపల్లి, బొట్లవారిపల్లి, చిన్నబొట్లవారిపల్లి, నల్లవెంగనపల్లి, మటూరు క్రాస్, పాతగుంట, చెన్నుగారిపల్లి మీదుగా ఆయన పాదయాత్ర కొనసాగింది. బుధవారంనాడు ఆయన 12.3 కిలోమీటర్లు నడిచారు. ఇప్పటివరకు మొత్తం 804.4 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, వారికి భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 800 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని నల్లవెంగణపల్లి వద్ద ఎనిమిది వందల కిలోమీటర్ల మైలు రాయిని దాటింది. ఈ సందర్భంగా గ్రామంలో వై.ఎస్.జగన్‌ను మొక్కలు నాటారు. ప్రజా సమస్యలపై గత ఏడాది నవంబర్ 6వ తేదీన వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రను ఇడుపులపాయ నుంచి ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి వంద కిలోమీటర్లు యాత్ర పూర్తిచేసుకొన్నాక ఒక్కో మొక్కను వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నాటుకొంటూ ముందుకెళ్తున్నారు.

సంకల్పంతో ముందుకు: కడప జిల్లా ఇడుపులపాయలో ప్రారంభమైన ఈ ప్రజాసంకల్పయాత్ర నవంబర్ 14న కర్నూలు జిల్లాలోకి ప్రవేశించింది. కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 100 కిలోమీటర్లు మైలురాయి, డోన్ నియోజకవర్గంలో 200 కిలోమీటర్ల మైలు రాయిని దాటిన వైఎస్‌జగన్ 21వ రోజు పాదయాత్రలో 300 కిలోమీటర్ల మైలు రాయిని కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు నియోజకవర్గం బి.అగ్రహారం వద్ద పూర్తి చేసుకున్నారు. 29 రోజు పాదయాత్రలో భాగంగా అనంతపురం జిల్లా గుమ్మేపల్లిలో 400 కి.మీ మైలురాయిని చేరుకున్నారు. అనంతపురం జిల్లా ధర్మవరం మండలం ఉట్లూరు గ్రామంలో 500 కిలోమీటర్లు, డిసెంబర్ 24న అనంతపురం జిల్లా ఉట్లూరు వద్ద 600 కిలోమీటర్లు, చిత్తూరు జిల్లాలో 700 కిలోమీటర్ల మైలురాయిని వైఎస్ జగన్ చేరుకున్న విషయం తెలిసిందే.

సామూహిక సత్యాగ్రహం

థియేటర్ ఎదురుగా సామూహిక దీక్షను చేపట్టామని అన్నారు. పాదయాత్ర సందర్భంగా అన్ని వర్గా ప్రజలు త్వరగా పోలవరం పూర్తి అవ్వాలని కోరుకున్నట్లు చెప్పారని అన్నారు. మూడు కాలువలు తవ్వేశారు. అది ప్రతి క్షణం విమర్శించే తెలుగుదేశం నాయకులు ఆ కాలవలే లేకపోతే పట్టిసీమ ప్రాజెక్టు వృథా అయ్యేదికాదా అని ప్రశ్నించారు. 'సోమవారాన్ని పోలవారంగా భావించి ఇక్కడకు వచ్చి భూమి పూజ చేస్తారు. మిషన్లను ఆపరేట్ చేసి ప్రారంభిస్తారు. ముందు పనికిమాలిన పనులు ఆపండి నిర్మాణం శ్రద్ధతో చేయండి' అని రఘువీరారెడ్డి అన్నారు. 2018 నాటికి నిర్మాణం పూర్తి చేయడానికి ఫిబ్రవరిలో ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయిం చాలని ఆయన డిమాండ్గ చేశారు. 2019 ఎన్నికలకు ముందే ప్రాజెక్టు నిర్మాణం పూర్తికా వాలన్నారు. ఈ లక్ష్య సాధన కోసం లోక్‌సభలో ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ, గౌరవాధ్యక్షురాలు సోనియాగాంధీ, మా పార్టీ ఇతర ఎంపిలు గళమెత్తుతారని అన్నారు. అన్ని అనుమతులు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిందని, అసలు ప్రాజెక్టును ప్రారంభించేదే కాంగ్రెస్ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు.

నీటి విలువ తెలిసిన వైఎస్ఆర్ : ఎంపి కెవిపి

పాదయాత్రలో రాష్ట్ర ప్రజలు పడుతున్న నీటి కష్టాలను చూసి దివంగతనేత వైఎస్ రాజశేఖరరెడ్డి చలించిపోయారని, నీటి విలువ తెలిసిన వ్యక్తి కనుక రాష్ట్రంలో అనేక జిల్లాల్లో పోలవరం ప్రాజెక్టుతోపాటు జలయజ్ఞాన్ని ప్రారంభించారని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కెవిపి రామచంద్రరావు అన్నారు. రాయలసీమకు జలాలను తరలించడానికి పోతిరెడ్డిపాడుకు హెడ్గ రెగ్యులేటర్‌కు శ్రీకారం చుట్టారని అన్నారు. రాజశేఖరరెడ్డి జీవించిఉంటే పోలవరంతో పాటు అన్ని ప్రాజెక్టులు ఎపడో పూర్తిఅయ్యేవి అన్నారు. పోతిరెడ్డిపాడు కట్టవద్దని చంద్రబాబు, దేవినేని ఉమా ప్రకాశం బ్యారేజి వద్ద దీక్ష చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రత్యేక దాను ప్యాకేజీకోసం కేంద్రం కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టారని ఆయన అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అప్పటి ప్రధాని దేవెగౌడ ఎర్రంనాయుడుని కోరగా చంద్రబాబు స్పందించలేదన్నారు.

రాజశేఖరరెడ్డి చనిపోయిన రోజు టెండరు అప్‌లోడ్గ చేశారని దేవినేని ఉమా ఆరోపించడం తగదని అంతకుముందే అప్‌లోడ్గ అయిందని అన్నారు. తెలుగుదేశం, బిజెపిలు ప్రాజెక్టు కాంట్రాక్టులో వాటాలకోసం విడిపోయే వరకు వచ్చారని డాక్టర్ కెవిపి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టును అడ్డుకుంటుందని తెలుగుదేశం ఆరోపించడం తగదని ఆయన అన్నారు. కేంద్రమే పూర్తిగా నిధులు ఇవ్వాలని కేంద్రంపై కేసు వేసానని అన్నారు. ప్రాజెక్టును అడ్డుకుంటున్నామని నిరూపిస్తే తన రెండన్నరేళ్ళ పదవీకాలాన్ని వదులుకుంటానని కెవిపి సవాల్ విసిరారు. ఆంధ్రాలో ఏడు తెలంగాణా మండలాలు విలీనం చేయకపోతే తాను సిఎం పదవి చేపట్టనని ప్రధానికి చెప్పినట్లు చంద్రబాబు చెపకుంటున్నారని, అసలు ఆయనకు ముంపు మండలాల గురించే తెలియదని బిజెపివారంటున్నారని అన్నారు. కేంద్రమాజీ మంత్రి పనబాక లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఇసుక మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదన్నారు. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి పేదల జీవితాలతో ఆడుకుటున్నారని కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. చంద్రబాబు 9 ఏళ్ళ పాలనలో వ్యవసాయం దండగ అన్నారని, పోలవరంపైవు కన్నెత్తి చూడలేదని, ఆయన స్వంత జిల్లాలోని హంద్రినీవాగాలేరు నగరి ప్రాజెక్టులకు తక్కువ నిధులు కేటాయించారని ఆమె విమర్శించారు. రాజశేఖరరెడ్డి జలయజ్ఞంలో భాగంగా 56 ప్రాజెక్టులు ప్రారంభించగా 11 ప్రాజెక్టులు పూర్తి అయ్యాయని, పోలవరం కాంగ్రెస్ మానసపుత్రిక అని అన్నారు. చంద్రబాబు వెన్నుపోటుకు పేటెంట్ అని, జగన్మోహన్‌రెడ్డి ఓదార్పు యాత్రకు పేటెంట్ అని పనబాక లక్ష్మి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాజీ మంత్రి వట్టివసంత్‌కుమార్, కేంద్ర మాజీమంత్రి, కిల్లి కృపారాణి, డిసిసి అధ్యక్షులు రఫియుల్లా బేగ్, జట్టి గురునాధం, మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, మాజీ ఎంపి కనుమూరి బాపిరాజు, జి.రుద్రరాజు, గౌతమ్, కంగాల పోసిరత్నం, కొణతాల ప్రసాద్ పాల్గొన్నారు. సామూహిక నిరాహార దీక్ష అనంతరం పోలవరం ప్రాజెక్టును పరిశీలించడానికి నాయకులు వెళ్ళారు.

ఇంటర్ ప్రాక్టికల్స్‌లో ఎగ్జామినర్లకు జంబ్లింగ్: మంత్రి గంటా

విజయవాడ, సూర్య బ్యూరో : ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, విద్యార్థుల జంబ్లింగ్ తో పాటు ఎగ్జామినర్ల జంబ్లింగ్ చేసే విధానాన్ని అనుసరించాలని మంత్రి గంటా శ్రీనివాసరావు ఇంటర్మీడి యట్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి బి.ఉదయలక్ష్మి, ఇతర ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. విద్యార్థులతో పాటు ఎగ్జామినర్లకు జంబ్లింగ్ విధానాన్ని అనుసరించాలని స్పష్టం చేశారు. కేంద్రాల వద్ద సీసీటీవీలను ఏర్పాటు చేసి కంప్యూటర్ ద్వారా మానిటరింగ్ చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రాక్టికల్స్ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి గంటా స్పష్టం చేశారు. ఎథికల్ అండ్‌ హ్యూమన్ వాల్యూస్ అంశానికి సంబంధించిన ప్రశ్నపత్రాన్ని పరీక్ష జరిగే రోజు ఇంటర్మీడియట్ బోర్డు ప్రధాన కార్యాలయంలో నుంచే ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 20న ప్రైవేటు, కార్పోరేట్ కళాశాలల మేనేజ్ మెంట్లతో మంత్రి గంటా సమావేశమై ప్రాక్టికల్ పరీక్షలు, ఇతర అంశా లపై పలు సూచనలు చేయనున్నారు. అదే విధంగా ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై ప్రిన్సిపాళ్లతో 23న వీడియా కాన్ఫరెన్స్‌ను నిర్వహించనున్నారు. స్థలాలు పరిశీలించామని, త్వరలో దీనిపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని మంత్రి గంటా తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ) శాఖ, కలెక్టర్ / సంయుక్త కలెక్టర్ /
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)/ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూసేకరణ)
ఫారం-6 ప్రాథమిక నోటిఫికేషన్
(చట్టం 30/2013 లోని సెక్షన్ 11(1) లోని షెడ్యూల్-1 రూల్ 19 ప్రకారం)
జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. ఎ1/4263/2017 తేది : 30.11.2017
ఫైలు నెం. ఎ/109/2017 తేది : 23.11.2017
గెజిట్ నెం. 115/2017 తేది : 30.11.2017

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, [illegible] యాదాద్రి-భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలం, [illegible] గ్రామములో భూమి విస్తీర్ణం ఎ. 26.21 3/4 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం [illegible] చట్టం 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీచేయనైనది.

[illegible] జాయింట్ కలెక్టర్ [illegible] యాదాద్రి-భువనగిరి గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 19, రెవెన్యూ (ఔ.ఎ. అండ్ ఎల్.ఎ.), తేది : 11.02.2015 ప్రకారము [illegible]

కావున ఈ [illegible] యాదాద్రి-భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలంలోని [illegible] గ్రామములో విస్తీర్ణం ఎ. 26.21 3/4 గుంటలు గల భూమి ఈ క్రింద [illegible] ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

జిల్లా : యాదాద్రి-భువనగిరి మండలం : బీబీనగర్ గ్రామం : [illegible]

సర్వే నెం. / భూమి స్వభావము మొత్తం విస్తీర్ణము (ఎ.గుం.)	విస్తీర్ణం ఎ.గుంటలు	పట్టాదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు	అనుభవదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు	చెట్లు / కట్టడములు
1	2	3	4	5
25 పట్టాదార్ 0.34 1/2	0.08 1/2	ఎర్రాని అంజనేయులు తండ్రి నర్సింహ్మా	ఎర్రాని అంజనేయులు	--
	0.08 1/2	ఎర్రాని శ్రీనివాస్ తండ్రి నర్సింహ్మా	ఎర్రాని శ్రీనివాస్	--
	0.08 1/4	ఎర్రాని మల్లేశ్ తండ్రి నర్సింహ్మా	ఎర్రాని మల్లేశ్	--
	0.08 1/4	ఎర్రాని రమేష్ తండ్రి నర్సింహ్మా	ఎర్రాని రమేష్	--
	0.01	రోడ్డు	రోడ్డు	--
24 దేవాలయ భూమి 1.00 1/2	0.13 1/4	దేవాలయ భూమి (రామలింగేశ్వర స్వామి)	పల్లాటి రాంప్రసాద్	[illegible]
	0.13 1/4		పల్లాటి సంతోష్ కుమార్ తండ్రి పెంటయ్య	
	0.13		పల్లాటి రాంజనేయులు తండ్రి పెంటయ్య	
	0.01		రోడ్డు	
23 దేవాలయ భూమి 1.04 1/2	0.15	దేవాలయ భూమి (రామలింగేశ్వర స్వామి)	పల్లాటి రాంప్రసాద్	[illegible]
	0.15		పల్లాటి సంతోష్ కుమార్ తండ్రి పెంటయ్య	
	0.14 1/2		పల్లాటి రాంజనేయులు తండ్రి పెంటయ్య	
105 దేవాలయ భూమి 2.02 3/4	1.01 1/2	దేవాలయ భూమి (రామలింగేశ్వర స్వామి)	పారిశెల్ల అంజనేయులు తండ్రి చంద్రయ్య	[illegible]
	1.01 1/4		పారిశెల్ల శ్రీనివాస్	
104 అస్సె/సర్కారి 0.13 1/2	0.13 1/2	పోరంబోకు	పోరంబోకు	--
107 పట్టాదార్ 0.12	0.12	గౌరెడ్డి భూపాల్ రెడ్డి తండ్రి గన్నారెడ్డి	రోడ్డు	--
103 పట్టాదార్ 1.31 1/2	0.30 1/4	బొమ్మకు మురళి తండ్రి శంకరయ్య	బొమ్మకు మురళి తండ్రి శంకరయ్య	--
	0.08 1/2	దీరా ఐలమ్మ భర్త కిష్టయ్య	దీరా ఐలమ్మ	--
	0.04 1/4	అంటి శ్రీశైలం తండ్రి ఐలయ్య	అంటి శ్రీశైలం	--
	0.04 1/4	అంటి యాదగిరి తండ్రి ఐలయ్య	అంటి యాదగిరి	--
	0.24 1/4	దీరా అయిలమ్మ భర్త కిష్టయ్య	దీరా అయిలమ్మ	--
29 పట్టాదార్ 0.08 3/4	0.08 3/4	దీరా అయిలమ్మ భర్త కిష్టయ్య	దీరా అయిలమ్మ	--
30 పట్టాదార్ 0.04 3/4	0.04 3/4	కొమిరె పాండు తండ్రి రామస్వామి	కొమిరె పాండు తండ్రి రామస్వామి	--
102 పట్టాదార్ 0.38	0.14	జరిగల నర్సింహ్మా తండ్రి బాలయ్య	జరిగల నర్సింహ్మా తండ్రి బాలయ్య	--
	0.24	అవటోతుల భాగ్యమ్మ భర్త కాంతరావు	అవటోతుల భాగ్యమ్మ భర్త కాంతరావు	--
44 పట్టాదార్ 1.39	0.20	బద్దం యాదిరెడ్డి తండ్రి పెంటారెడ్డి	బద్దం యాదిరెడ్డి తండ్రి పెంటారెడ్డి	--
	0.04	కంకర యుగేంధర్‌రెడ్డి	కంకర యుగేంధర్‌రెడ్డి	--
	0.27	ధూళ్ళ వంతుల్య తండ్రి సీతా	ధూళ్ళ వంతుల్య తండ్రి సీతా	--
	0.14	ధూళ్ళ లింగ్యా తండ్రి హాల్యా	ధూళ్ళ లింగ్యా తండ్రి హాల్యా	--
	0.14	ధూళ్ళ సోమ్లా తండ్రి హాల్యా	ధూళ్ళ సోమ్లా తండ్రి హాల్యా	--
101 పట్టాదార్ 0.04	0.04	ధూళ్ళ కొమిరెల్లి	ధూళ్ళ కొమిరెల్లి	--
45 పట్టాదార్ 1.07	0.12	సి.హెచ్. మధుసూదన్‌రెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి	సి.హెచ్. మధుసూదన్‌రెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి	--
	0.12	సి.హెచ్. ప్రభాకర్‌రెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి	సి.హెచ్. ప్రభాకర్‌రెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి	--
	0.12	సి.హెచ్. [illegible] రెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి	సి.హెచ్. [illegible] రెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి	--
	0.11	సి.హెచ్. నారాయణ రెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి	సి.హెచ్. నారాయణ రెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి	--
98 పట్టాదార్ 0.21	0.21	గగ్గలపల్లి శ్రీనివాస్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి	గగ్గలపల్లి శ్రీనివాస్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి	--
97 పట్టాదార్ 0.21	0.07	సి.హెచ్. వర్ధరంజన్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	సి.హెచ్. వర్ధరంజన్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	--
	0.07	సి.హెచ్. లవకుశ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	సి.హెచ్. లవకుశ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	--
	0.07	సి.హెచ్. ప్రతాప్ రెడ్డి తండ్రి సుభాష్ రెడ్డి	సి.హెచ్. ప్రతాప్ రెడ్డి తండ్రి సుభాష్ రెడ్డి	--
96 పట్టాదార్ 0.34	0.03	సి.హెచ్. వర్ధరంజన్ రెడ్డి	సి.హెచ్. వర్ధరంజన్ రెడ్డి	--
	0.03	సి.హెచ్. లవకుశ రెడ్డి	సి.హెచ్. లవకుశ రెడ్డి	--
	0.03	సి.హెచ్. ప్రతాప్ రెడ్డి తండ్రి సుభాష్ రెడ్డి	సి.హెచ్. ప్రతాప్ రెడ్డి తండ్రి సుభాష్ రెడ్డి	--
	0.05	బానోతు [illegible]	బానోతు [illegible]	--
	0.05	బానోతు గంగమ్మ	బానోతు గంగమ్మ	--
	0.15	సి.హెచ్. రాజేందర్ రెడ్డి	సి.హెచ్. రాజేందర్ రెడ్డి	--
95 పట్టాదార్ 1.05	0.07	బానోతు భిక్షపతి తండ్రి రాజా	బానోతు భిక్షపతి తండ్రి రాజా	--
	0.02	బానోతు రవి తండ్రి బాలు	బానోతు రవి తండ్రి బాలు	--
	0.06	బానోతు శంకర్ తండ్రి శంకర్	బానోతు శంకర్ తండ్రి శంకర్	--
	0.06	బానోతు [illegible] తండ్రి రాములు	బానోతు [illegible] తండ్రి రాములు	--
	0.06	బానోతు [illegible] తండ్రి రాములు	బానోతు [illegible] తండ్రి రాములు	--
	0.02 1/2	బానోతు మంగ్యా తండ్రి లచ్చిరాం	బానోతు మంగ్యా తండ్రి లచ్చిరాం	--
	0.05	బానోతు సక్రు తండ్రి రాములు	బానోతు సక్రు తండ్రి రాములు	--
	0.02	బానోతు రవి తండ్రి బాలు	బానోతు రవి తండ్రి బాలు	--
	0.02 1/2	బానోతు మంగ్యా తండ్రి లచ్చిరాం	బానోతు మంగ్యా తండ్రి లచ్చిరాం	--
	0.02	బానోతు భిక్షపతి తండ్రి రాజా	బానోతు భిక్షపతి తండ్రి రాజా	--
	0.04	బానోతు సక్రు తండ్రి రాములు	బానోతు సక్రు తండ్రి రాములు	--
119 పట్టాదార్ 0.24 1/2	0.01 1/2	బానోతు రవి తండ్రి బాలు	బానోతు రవి తండ్రి బాలు	--
	0.01 1/2	బానోతు సక్రు తండ్రి రాములు	బానోతు సక్రు తండ్రి రాములు	--
	0.01 1/2	బానోతు భిక్షపతి తండ్రి రాజా	బానోతు భిక్షపతి తండ్రి రాజా	--
	0.05	బానోతు సక్రు తండ్రి రాములు	బానోతు సక్రు తండ్రి రాములు	--
	0.15	బానోతు మంగ్యా తండ్రి లచ్చిరాం	బానోతు మంగ్యా తండ్రి లచ్చిరాం	--
120 పట్టాదార్ 1.11	0.09	[illegible] రాములు	[illegible] రాములు	--
	0.08	[illegible] అంజయ్య	[illegible] అంజయ్య	--
	0.08	[illegible] యాదయ్య	[illegible] యాదయ్య	--
	0.08	[illegible] మల్లేష్	[illegible] మల్లేష్	--
	0.08	[illegible] తిరుమలేష్	[illegible] తిరుమలేష్	--
	0.10	అంబటి కనకాక్షి	అంబటి కనకాక్షి	--
133 పట్టాదార్ 1.14	0.22	ధూళ్యా [illegible]	ధూళ్యా [illegible]	--
	0.13	బానోతు శ్రీను	బానోతు శ్రీను	--
	0.06 1/2	గగ్గలపల్లి [illegible]రెడ్డి	గగ్గలపల్లి [illegible]రెడ్డి	--
	0.06 1/4	గగ్గలపల్లి శ్రీరామ్‌రెడ్డి	గగ్గలపల్లి శ్రీరామ్‌రెడ్డి	--
	0.06 1/4	గగ్గలపల్లి రవీందర్‌రెడ్డి	గగ్గలపల్లి రవీందర్‌రెడ్డి	--
132 పట్టాదార్ 1.08	0.18	బానోతు [illegible]	బానోతు [illegible]	[illegible]
	0.27	బానోతు లింగ్యా	బానోతు లింగ్యా	[illegible]
	0.03	ధూళ్యా [illegible]	ధూళ్యా [illegible]	--
179 [illegible] 1.19	0.04	దోరంపల్లి రాధాకిషన్‌రావు	బానోతు [illegible]	--
	0.22		బానోతు [illegible]	--
	0.08		బానోతు [illegible]	--
	0.09	తేజావత్ [illegible]	తేజావత్ [illegible]	--
	0.09	తేజావత్ [illegible]	తేజావత్ [illegible]	--
	0.04	ముక్కెర లచ్చమ్మ	ముక్కెర లచ్చమ్మ	--
	0.03	రోడ్డు	రోడ్డు	--
130 [illegible] 1.10 1/2	0.03	దోరంపల్లి రాధాకిషన్‌రావు	బానోతు మంగ్యా	--
	0.03 1/2	దోరంపల్లి రాధాకిషన్‌రావు	బానోతు [illegible]	--
	0.04	తేజావత్ [illegible]	తేజావత్ [illegible]	--
	0.04	తేజావత్ [illegible]	తేజావత్ [illegible]	--
	0.02 1/2	ధూళ్యా [illegible]	ధూళ్యా [illegible]	--
	0.06	దోరంపల్లి రాధాకిషన్‌రావు	బానోతు [illegible]	--
	0.09		బానోతు [illegible]	--
	0.02		బానోతు నర్సింహ్మా	--
	0.08		బానోతు లింగ్యా	--
	0.01 1/2	ధూళ్యా [illegible]	ధూళ్యా [illegible]	--
	0.07	ముక్కెర లచ్చమ్మ	ముక్కెర లచ్చమ్మ	--
129 [illegible] 0.17	0.17	ముక్కెర లచ్చమ్మ	ముక్కెర లచ్చమ్మ	--
123 [illegible] 2.05	1.33	ముక్కెర లచ్చమ్మ	ముక్కెర లచ్చమ్మ	--
	0.12	ముక్కెర అమరేందర్	ముక్కెర అమరేందర్	--
125 పట్టాదార్ 1.19	0.09	ముక్కెర అమరేందర్	ముక్కెర అమరేందర్	--
	0.38	ముక్కెర మహేందర్	ముక్కెర మహేందర్	--
	0.06	ముక్కెర నర్సింహ్మా	ముక్కెర నర్సింహ్మా	--
	0.06	ముక్కెర మల్లేశ్	ముక్కెర మల్లేశ్	--
126 పట్టాదార్ 0.12	0.04	ఎల్లా [illegible]రెడ్డి	ముక్కెర రాములు	--
	0.04	అంబటి కనకాక్షి	ముక్కెర అంజనేయులు	--
	0.04	శ్రీరాం నర్సింహ్మా	ముక్కెర మల్లేశ్	--
		బానోతు సూర		--
		బానోతు దేవ		--
		బానోతు ఉమ్లా		--
మొత్తము	26.21 3/4			

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013 (నెం. 30/2013) లోని నియమంలోని సెక్షన్ (11)1 ప్రకారం సంబంధిత భూ యాజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి మరియు భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.), యాదాద్రి-భువనగిరి గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.), యాదాద్రి-భువనగిరి గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర్లా పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబంధించిన భూ యాజమానులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టరు యాదాద్రి-భువనగిరి గారికి లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది. ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినముల లోపల ఏదైనా అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది.

ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.), యాదాద్రి-భువనగిరి జిల్లా
సంయుక్త కలెక్టర్, యాదాద్రి-భువనగిరి జిల్లా
జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి జిల్లా

DIPR RO No.: 1446/LA/PP/2017-18

టీఆర్ఎస్‌కు ఖమ్మం జిల్లా అనుకులమా?

- హీటెక్కిస్తున్న సర్వేలు... అభ్యర్థుల గుండెల్లో రైళ్ళు
- జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో టీఆర్ఎస్
- నాల్గింటిలో కాంగ్రెస్‌కు విజయావకాశాలు
- సిఎం కేసీఆర్‌కు ఒక స్థానం




ఖమ్మం, మేజర్‌న్యూస్: ఎన్నికలు సర్వేలు ఇప్పటినుంచే అభ్యర్థులను హీటెక్కిస్తున్నాయి. రాష్ట్రంలో టిఆర్ఎస్‌కు ఎదురు గాలి వీస్తుందని ఇటీవల నిరుద్యోగ జెఎసి పేరుతో చేసిన సర్వే చెబుతుంది. వారు రెండు సర్వేలు చేసినట్లు వార్తలు వచ్చాయి. అందులో ఒకటి టిఆర్ఎస్‌కు 48 కాంగ్రెస్‌కు 52 సీట్లు వస్తాయని చెప్పగా, మరో సర్వే టిఆర్ఎస్‌కు 36 కాంగ్రెస్‌కు 53 సీట్లు వస్తున్నట్లుగా చెబుతుందని సోషల్‌మీడియాలో వార్తలు ప్రభుత్వాన్ని కంగు తినిపిస్తున్నాయి. గత కొంతకాలంగా ప్రభుత్వ అనుకుల సర్వే, ప్రతికూల సర్వే పేరుతో, సర్వేల వార్తలు వైరల్ అవుతూ హల్‌చల్ చేస్తున్నాయి. ఎక్కడ చూసినా ఇదే చర్చ. రాజకీయా విశ్లేషణలు రచ్చబండలపై విఫరితంగా జరుగు తున్నా యి. ఎవరు గెలుస్తారు? ఎవరు ఓడిపోతారు? అనే వాటిపై ప్రధానం గా చర్చలు కేంద్రికృతం అవుతున్నాయి. దీంతో ఫలితాలు ఏలా ఉన్నా నాలు గు సంవత్సరాలుగా సంవత్సరం గడ్డు కాలమనే అభిప్రాయాలు వ్యక్తం అవు తున్నాయి. ఖమ్మం జిల్లాలో మాత్రం టిఆర్‌యస్‌కు సర్వేల్లో అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇది ఎంతవరకు నిజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టిఆర్ఎస్‌కు బలం పెరిగినప్పటికి మరి ఐదు సీట్లు గెలుస్తుందా? అనే సందేహాలు కలుగుతున్నాయి. 2014 ఎన్నికల్లో రాష్ట్రం అంతటా టిఆర్‌యస్ గాలి వీచినప్పటికి ఖమ్మంలో మాత్రం కాంగ్రెస్, వైకాపాలవైపు మొగ్గింది. టిఆర్‌యస్ కేవలం ఒక్క కొత్తగూడెం సీటుతోనే సరిపెట్టుకుంది. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా టిఆర్‌యస్‌కు అనుకులంగా ఉంటుందని సర్వేలు హల్‌చల్ చేస్తుండటంతో టీఆర్‌యస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తుండగా, విపక్షాలు మాత్రం రాష్ట్రంలో సర్వేనిజమే అయినప్పటికి ఖమ్మం జిల్లాలో టిఆర్ యస్‌కు భంగపాటు తప్పదని అంటున్నాయి. నిరుద్యోగ జేఎసి పేరుతో రెండు సర్వేలు రాగా రెండింటిలోనూ టిఆర్‌యస్‌కు ఖమ్మంజిల్లాలో ఐదు అసెంబ్లీ సీట్లు వస్తాయని చెప్పగా , ప్రభుత్వం అనుకుల సర్వే మాత్రం ఉమ్మడి జిల్లాలోని 10 అసెంబ్లీలో కనీసం 8 స్థానాల్లో విజయఢంకా మోగిస్తామని చెబుతుంది. సర్వేల పేరుతో వస్తున్న రిపోర్టులు ప్రజా ప్రతి నిధులను మరింత కంగు తినిపిస్తున్నాయి. రాజకీయాల్లో ఎప్పుడు ఏమి జరుగుతుందో చెప్పలేని పరిస్థితి. రాష్ట్రంలో అప్రతీహతంగా ఉరకలు వేస్తున్నట్లు కనబడుతున్న టిఆర్‌యస్‌కు 2019 ఎన్నికలు ప్రతికూలంగా మార తాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నిరుద్యోగ జెఎసి పేరుతో నిర్వహించిన సర్వేలో రాష్ట్రంలో టిఆర్‌యస్‌కు ప్రతికులంగా ఉండగా కాంగ్రెస్ కు అనుకులంగా ఉన్నట్లు ఆ సర్వేలు చెబుతుంన్నాయి. అంతేకాకుండా ఏ నియోజకవర్గం టిఆర్ఎస్‌కు వస్తుంది. ఏనియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుస్తుం దని జిల్లాల వారీగా చెప్పటమే కాకుండా ఎన్ని ఓట్ల మోజార్టీ వస్తుందని కూడా వెల్లడించటం విశేషం. ఈ సర్వేను తమకు ఉద్యోగాలు రాలేదని కడుపు మండి న ఉద్యోగులు చేసిన సర్వేగా టిఆర్ఎస్ వర్గాలు తేలిగ్గా కొట్టిపారేస్తుండగా , విపక్షాలు మాత్రం సర్వే నిజమేనని సంతోషపడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టిఆర్ఎస్‌కు అనుకులంగా ఉన్నట్లు ఆ సర్వే సారాంశం. నిజంగా టిఆర్‌యస్‌కు అనుకులంగా ఉంటుందా? ఉంటే మిగతా రాష్ట్రంలో ఇక్కడ ఉన్న తేడా ఏమిటి? ఎందుకు ఖమ్మంజిల్లా ప్రజలు టిఆర్‌యస్‌ను ఆదరిస్తారు. అనే చర్చలు కూడా జోరందుకున్నాయి. ఆరు నెలల క్రితం ఒక సర్వే జరగగా బిజెపికి కొంత అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది మరిన్ని సర్వేసంస్థలు రంగంలోకి దిగనున్నాయి. దేశంలో మోదీ ఇమేజీకి ఢోకాలేదని బావిస్తున్న తరణంలో గుజరాత్ ఎన్నికల్లో బిజెపి గెలిచినప్పటికి సీట్లు తగ్గటంతో ప్రతికూల వాతావరణం ఎర్పడిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. డిమోనటైజేషన్, జిఎస్టీ లాంటివి కొంత ప్రతికూల ప్రభావంగా ఉన్నా వాటినుంచి బయటపడే పథకాలకు బిజెపి పెద్దలు పదును పెట్టే ఆవకాశం ఉంది 2014తో పోల్చితే బిజెపి కూడా కొన్నిన గడ్డు పరిస్థితులను ఎదుర్కో వాల్సిందేనని తెలుస్తుంది. అయితే ఎన్నికలకు ఇంకా సంవత్సర కాలం సమయం ఉన్నందున ప్రజల్లో తమ పలుకుబడిని పెంచేకునేందుకు తీసుకునే చర్యలపై గెలుపోటములు ఆధారపడి ఉంటాయనే అభిప్రాయాలను రాజకీయ పండితులు వ్యక్తచేస్తున్నారు. ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో 10 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా వాటిలో వైరా,పాలేరు, ఖమ్మం, కొత్తూగూడెం, సత్తుపల్లి నియోజకవర్గాల్లో టిఆర్‌యస్ గెలిచే అవకాశాలు ఉన్నట్లు సర్వే వెల్లడించినట్లు తెలుస్తుంది. గత ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ నుంచి వైయస్ ఆర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటిచేసి గెలిచిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనంతరం టిఆర్‌యస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆయన వ్యవహరశైలి ప్రజలను ఆకటు కోగలిగేదే అయినప్పటికి పార్టీ మారారనే అపవాదునుముటగట్టుకున్నారు. దాన్నినుంచి బయటపడేందుకు ఆయన సన్నద్ధమౌతున్నారు. ఆయన ఈ సారి ఖమ్మం పార్లమెంట్‌కు పోటిచేస్తారా? లేదా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఆయన మాత్ర తాను టిఆర్‌యస్‌లో చేరిన సందర్భంగా తిరిగి ఖమ్మం పార్లమెంట్ నుంచే ఆవకాశం కల్పిస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇచ్చినట్లుగా చెబుతున్నారు. ఒక సందర్భంలో ఆయన కొత్తగూడెం నుంచి పోటిచేసి కొత్తగూడెం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జలగం వెంకట్రావును పార్లమెంట్‌కు పంపితే ఏలా ఉంటుం దనే అభిప్రాయాలు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. ఇక పాలేరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నియోజకవర్గంలో నిరంతరం పర్యటిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. అయితే ఆయన వ్యవహరశైలిపై అటు ఉద్యోగు ల్లోనూ, ఇటు ప్రజల్లోను కొంత అసంతృప్తి ఉంది. ఇవి ప్రతికులంగా మారతాయా? లేదా? చూడాల్సి ఉంది. మధిర ఎస్సీ రిజర్వుడ్ నియోజక వర్గంలో రాష్ట్ర పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయనకు సర్వేలో కూడా తిరిగి గెలిచే ఆవకాశాలు స్పష్టంగా కడపడుతున్నాయి. ముచ్చటగా మూడవ సారి గెలిచి హాట్రిక్ కొట్టనున్నట్లు ఆసర్వేసారాంశంగా ఉంది. ప్రభుత్వం నిర్వహించిన సర్వే సైతం అదే విషయాన్ని వెల్లడించింది. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు ప్రజల్లో మంచి ఆదరణ వ్యక్తం అయింది. నిరంతరం ప్రజలను అంటి పెట్టుకుని ఉండే అతి కొద్ది మంది ఎమ్మెల్యేలలో ఆయన ముందు వరసలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం బలహీనపడి నందున తేడా వస్తుందా? లేక ఆయన వ్యక్తిత్వం ఆయన్ను కాపాడుతుందా? అనే చర్చ జరుగుతుంది. తెలంగాణలో తెలుగుదేశం బలంగా లేదనే ఒక్క మైనస్ పాయింట్‌తప్ప వెంకటవీరయ్యకు ఢోకా లేదని సర్వేసారాంశం. తెలుగుదేశం నుంచి పోటి చేస్తారా? లేదా? అనేది తెలాల్సి ఉంది. 2019 ఎన్నికల కోసం ఇప్పటినుంచే సిద్దమౌతున్న అభ్యర్థులకు ఈ సర్వేలు అగ్ని పరీక్షగా మారాయి.

బందరు పోర్టు వ్యవహారంపై త్వరలో స్పష్టత



(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : మచిలీపట్నం పోర్టుకు సంబంధించి భూములపై వారం రోజుల్లోగా స్పష్టత తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారుల్నీ, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణకు సూచించారు. బందరు పోర్టు ప్రాంత రైతాంగం ప్రత్యేక బస్సుల్లో సోమవారం రాత్రి సచివాలయానికి చేరుకున్నారు. రాత్రి 10 గంటలకు ముఖ్యమంత్రిని కలిశారు. మంచి ధర చెల్లించి సేకరణ విధానంలో వెళ్లాలంటూ విజ్ఞప్తి చేశారు. తమ ఆర్థిక అవసరాలు తీర్చుకోవడంతోబాటు ఆ సొమ్ముతో మరో ప్రాంతంలో భూములు తీసుకొని వ్యవసాయం చేసుకొంటామని తెలిపారు. మరికొందరు ఈ ప్రాంతంలో చేపట్టే అభివద్ది ప్రాజెక్టుల్లో భూములు తీసుకొనేందుకు సంసిద్ధత చూపుతూ సమీకరణకు మొగ్గు చూపించారు. తమ భూమిలో సగం సమీకరణ రూపంలోనూ, మిగిలినది సేకరణ విధానంలో తీసుకోవాలని కోరారు. ఏ విధానంలో ముందుకు వెళ్లాలనే అంశంపై మరోసారి చర్చించాలని నిర్ణయించారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రైతుల అభీష్టం ప్రకారమే ముందుకు వెళ్తామని చెప్పారు. పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ రైతులతో మరోసారి భేటీ అవుతానని ముఖ్యమంత్రి తెలిపారన్నారు.

అసెంబ్లీ కమిటీ సమావేశాలకు ప్రాధాన్యత ఇవ్వండి



విజయవాడ, సూర్య బ్యూరో : అసెంబ్లీ కమిటీ సమావేశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అధికారులు ఈ సమావేశాలకు హాజరయ్యేవిధంగా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలని ప్రజాపద్దుల సంఘం (పబ్లిక్ అకౌంట్స్ కమిటీ) అధ్యక్షుడు రాజేంద్రనాథ్ కోరారు. శాసనసభ ప్రాంగణం లోని మీడియా పాయింట్ వద్ద మంగళవారం మధ్యాహ్నం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయికి శాసనసభ అమనుమతి తీసుకోవాలని, ప్రభుత్వ వ్యయాన్ని ఈ కమిటీ సమీక్షిస్తుందని, అందువల్ల ఈ కమిటీ అత్యంత బాధ్యతగా వ్యవహరించవలసి ఉందని చెప్పారు. యూరోపియన్ దేశాలలో ఈ కమిటీ లను అత్యంత బాధ్యతా యుతమైనవిగా భావిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసేదంతా ప్రజల సొమ్మని, జాగ్రత్తగా ఖర్చు చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.

కృష్ణా జిల్లా కలెక్టరేట్‌కు ఐఎస్‌వో గుర్తింపు



విజయవాడ, సూర్య బ్యూరో : కృష్ణా జిల్లా కలెక్టరేట్‌కు ప్రతిష్టాత్మకంగా గుర్తింపు లభించింది. ఈ మేరకు మచిలీపట్నంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీ కాంతం ఐఎస్‌వో ప్రతినిధుల నుంచి గుర్తింపు పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెరుగైన సేవలు, ప్రజలకు అనువుగా కార్యకలాపాలు అందిస్తున్నందుకే ఈ గుర్తింపు లభించినట్లు తెలిపారు.

ప్రజా శ్రేయస్సుకు.. చంద్రన్న పథకాలు



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి 'జన్మభూమి – మా ఊరు' కార్యక్ర మాన్ని సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారని రాష్ట్ర అటవీ శాఖామంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. మంగళ వారం సంతనూతలపాడు నియోజక వర్గ పరిధిలోని నాగులుప్పలపాడు మండలంలోని తిమ్మ సముద్రం గ్రామంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు ముఖ్య అతిథిగా హాజరై య్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలు పనులు కోసం అర్జీలు పట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరుగకుండా జన్మభూమి కార్యక్రమంలో అర్జీలను పరిష్కరించడం జరుగు తుందన్నారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం చేసి సీఎం రాష్ట్రాన్ని కరువు రహితరాష్ట్రంగా తయారు చేయడానికి చర్యలు తీసుకున్నారన్నారు. గోదావరి నీటిని పట్టి సీమ ప్రాజెక్టు ద్వారా కృష్ణా నదికి అనుసంధానం చేసి 100 టీఎంసీ నీటిని సముద్రంలోకి వృధాగా పోకుండా వినియోగించుకున్నామన్నారు. పట్టసీమ నీరు ప్రకాశం జిల్లాలో పర్చూరు, చీరాల నియోజక వర్గ ప్రజలకు త్రాగు నీరు, సాగు నీటి ఇబ్బంది లేకుండా వస్తుందని మంత్రి తెలిపారు. ప్రైవేటు హాస్పటిల్స్‌కు దీటుగా ప్రభుత్వం హాస్పటిల్స్ సేవలు అందించేందుకు చర్యలు చేపట్టారన్నారు. 62 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తున్నారన్నారు. 2018 చివరి నాటికి వెలుగొండ మొదటి సొరంగం నుంచి నీటి విడుదల చేయాలని సీఎం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా ఆర్‌బీ శాఖ ద్వారా పందిళ్ళపల్లి – సంతరావూరు, ఇంకొల్లు రోడ్డు రూ4 కోట్ల రూపాయలతో నిర్మించి రోడ్లను, జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల రూ 20 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లును మంత్రి ప్రారంభించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీరామ్ మాల్యాద్రి, ఎస్ఎన్‌పాడు మాజీ శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, నాగులుప్పలపాడు ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, ఆర్‌బీఎస్‌సీ దేవాదాస్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

కల్లు పాలసీతో గీత కార్మికులలకు ఎంతో మేలు



సచివాలయం, సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన కల్లు పాలసీ 2017–22 తో రాష్ట్రంలో కల్లు గీత కార్మికులకు ఎంతో మేలు చేస్తుందని ఏపీ కల్లుగీత కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ ఆనందం వ్యక్తం చేశారు. నూతన కల్లు పాలసీపై ప్రభుత్వం జీవో నెం. 11 జారీ చేసిందన్నారు. నూతన పాలసీలో భాగంగా పన్ను మినహాయించడంతోపాటు కల్లు విక్రయించుకునే సౌలభ్యం చెట్టు నుంచి 50 కిలో మీటర్ల నుంచి 100 కిలో మీటర్లకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కల్లు గీత కార్మికులకు ఆర్థికంగా ఎంతో లాభిస్తుందన్నారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెట్లెక్కి కల్లుతీసే గీత కార్మికులు ఎంతో శ్రమిస్తుంటా రన్నారు. వారి కష్టాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గీతకార్మికుల నుంచి వసూ లు చేసే పన్నును రద్దుచేయాలని నిర్ణయించిందన్నారు. ఇందుకోసం ఇటీవల రూపొందించిన కల్లు పాలసీలో ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుందన్నారు. ప్రతి అయిదేళ్లకొకసారి కల్లు పాలసీని ప్రభుత్వం రూపొందిస్తుందన్నారు. దీనిలో భాగంగా 2017–22 సంవత్సరాలకు సంబంధించి ప్రభుత్వం నూతన పాలసీ రూపొందించిందన్నారు. ఈ పాలసీలో భాగంగా కల్లు గీత కార్మికుల నుంచి వసూలు చేసే పన్నును ప్రభుత్వం నిలిపేసిందన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న లక్షా ఆరు వేల మంది గీత కార్మికులకు ఏటా రూ.3.43 కోట్ల రూపాయల మేర లబ్ధి కలుగు తోందన్నారు. కల్లు విక్రయించుకునే పరిధిని ప్రభు త్వం పెంచిందన్నారు. చెట్టు నుంచి 50 కిలో మీటర్ల 100 కిలోమీటర్ల పరిధిలో ఉంటే పట్టణాల్లో కల్లు విక్ర యించుకునే సౌలభ్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిం దన్నారు. కల్లుతీసే సమ యంలో చెట్టు మీద నుంచి పడి గాయపడి అంగవైక ల్యం ఏర్పడిన గీత కార్మికు లకు వయస్సుతో నిమిత్తం లేకుండా, వికలాంగులకు అంద జేసే విధంగా పెన్షన్లు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఏపీ కల్లుగీత కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ తెలిపారు. గీత కార్మికు లందరికీ ప్రభుత్వం చంద్రన్న బీమా వర్తింపజేస్తోం దన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద చెరువులు, కాలువల గట్ల మీద తాటి చెట్ల పెంచాలని ప్రభు త్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. గతంలో అమలు చేసిన ఆదరణ పథం కింద గీత కార్మికులకు ప్రభుత్వం సైకిళ్లు అందజేసిందన్నారు. త్వరలో ప్రారంభించబోయే ఆదరణ పథకం కింద గీత కార్మికులకు టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాలతో పాటు చెట్లు ఎక్కడానికి యంత్రాలను కూడా పంపిణీ చేయనుందన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచాపురం నుంచి తడ వరకూ ఉన్న 960 కిలో మీటర్ల మేర సముద్ర తీరం వెంబడి తాటి చెట్ల పెంపకాన్ని జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

మూత తీస్తారు... నీళ్లు నింపుతారు

కరీంనగర్ –సూర్యప్రధానప్రతినిధి : మద్యం దుకాణాలు, బార్లో నిపుణులతో మద్యం సీసాల మూతలు తీయించి నీళ్లు కలిపి గుట్టుచప్పుడు కాకుండా కల్తీకి పాల్పడుతున్నారు. ఖరీదైన సీసాల నుంచి కొంత మందు తీసి మరో నిండు సీసా మందు సిద్ద చేసి అమ్మకాలు చేస్తున్నారు. మరి కొన్ని ప్రాంతాల్లో రూ.500 నుంచి రూ.1000 ఖరీదు చేసే మద్యం సీసాల్లో నీల్లను కలిపి అక్రమ సంపాదన పొందుతున్నారు.


సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నాం



విజయవాడ, సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచ నల నుంచి వురుడు పోసుకున్న జన్మభూమిమాఊరు కార్యక్రమంలో అధికారులు, నేతలు ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని గ్రామీణ గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గ్రామీణ గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ జన్మభూమి అంటే వ్యక్తి కోసం కాక వ్యవస్థలో 10 మంది కోసం ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యమని ఈ స్ఫూర్తితో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నర ఏళ్ళల్లో రాష్ట్రంలో కరెంటు కొరత లేకుండా, ఏపీని అభివృద్ధి బాట పట్టించేలాగా చేశారన్నారు. రాష్ట్రంలో యువతకు ఉజ్వలమైన భవిష్య త్తును అందించే అసలు సిసలైన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనన్నారు. ఎన్నో పథకాలు అమలు చేస్తున్నా వాటిలో ఇసుమంత అవి నీతి లేకుండా అమలు చేస్తూన్నారన్నారు. ఎక్కడైనా వ్యవస్థలో లోపాలు ఉంటే ప్రజలే ముందు పరిష్కార వేదిక 1100 కు ఫోన్‌చేసి పరిష్కరించే వ్యవస్థను ఏర్పాటు చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున 50 వేల కోట్ల రూపాయలతో 19 లక్షల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కార్యాచరణ తీసుకోవడం జరిగిందన్నారు. నగర మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లా డుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత జన్మభూమిమాఊరు కార్యక్రమంలో వచ్చిన వినతులు పరిశీలించి ఈ 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. స్త్రీ,శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి కాకి సునీత మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో 75 శాతం మంది జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి మహిళలు హాజరయ్యా రని, సమాజంలో 50 శాతం మంది మహిళలు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్, డిప్యూటి మేయర్ గోగుల వెంకటరమణారావు, నోడల్ అధికారి శ్రీనివాసరావు, సి.డి.పి.వో ఎస్. సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ఫెస్టివల్స్‌కు ప్రాధాన్యత

ముఖేష్ కుమార్ మీనా



విజయవాడ, సూర్యబ్యూరో : ప్రజలు ఆంధ్ర వంటకాలను మరచిపోతు న్నారని, మళ్లీ వాటిని రుచి చూపించేందుకు తమ శాఖ ఫుడ్ ఫెస్టివల్స్‌కు ప్రాధా న్యత ఇస్తోందని టూరిజం శాఖ కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా చెప్పారు. సచివాల యంలోని ఉద్యోగుల సహకార సంఘ ఫలహారశాలలో మంగళవారం సచివా లయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఉప్పుటూరి మురళీకష్ణ, సహకార సంఘం అధ్యక్షుడు వంకాయల శ్రీనివాస్ అచ్చ తెలుగు వంటకాలను ఆయన కు రుచి చూపించారు. రాగి సంకటి, వేరుశనగ పచ్చడి, బీట్ రూట్ పచ్చడిలను రుచి చూసి, వంటలు చాలా బాగున్నాయని, వంట చేసిన వారిని పిలిపించి మరీ అభినందించారు. రేవు ఏమి వంటకాలు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. 10న దంపుడు బియ్యం పలావ్, 11న మెంతి కూర టమాటా అన్నం, 12న బెల్లం పొంగల్, మషాల వడ వండుతున్నట్లు నిర్వాహకుడు మహేంద్ర వివరిం చారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ జన్మభూమి సందర్భంగా ప్రతి జిల్లాలో, మండలాల్లో ఆంధ్ర వంటకాల ఎగ్జిబిషన్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆ విధంగా తెలుగు వంటకాలు రుచి చూపిస్తూ ప్రచారం కల్పిస్తున్నట్లు చెప్పారు. రాగి సంకటి మంచి ఆరోగ్యకరమైన ఆహారం అని చెప్పారు. సచివాలయం క్యాంటిన్‌లో ప్రతి రోజూ సాధారణంగా వడ్డించే భోజనంతోపాటు ఈ నాలుగు రోజులు అదనంగా ప్రత్యేక తెలుగు వంటకాలు వడ్డిస్తారని ఆయన చెప్పారు. ఆ తరువాత ఉద్యోగులకు, విజిటర్స్ కు భోజనంలో రాగి సంకటి, పచ్చళ్లు వడ్డించారు. వేరుశనగ పచ్చడితో రాగి సంకటి బాగుందని తిన్నవారందరూ చెప్పారు.

అభివృద్ధి పనులు ప్రజలకు తెలియజేయడానికి అధికారులు కృషి చేయాలి

మంత్రి కాలవ శ్రీనివాసులు

విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రంలో జరిగే అభివృద్ధి పనులు ప్రజలకు తెలియజేయడానికి సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు మరింత బాధ్యతా యుతంగా పనిచేయాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖమంత్రి కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం సమాచార శాఖ కమిషనర్ కార్యాలయంలో ఆ శాఖ విధివిధానాలను సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో సమాచార శాఖ అధికారులు అభివృద్ధి పనుల మీద పత్రికలలో తగిన ప్రాచుర్యం కల్పించాలన్నారు. స్థానికంగా జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో లబ్ధిదారుల విజయగాథలు ప్రచురించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి 15 రోజుల కొకసారి జిల్లాలో ప్రగతి నివేదికలను సేకరించిన ప్రభుత్వానికి రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. ఈ సమా వేశంలో సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు క్షేత్ర స్థాయి అధికారులు మరింత కృషి చేయాలన్నారు. ఈ సమావేశం చివర జాయింట్ డైరెక్టర్ కిరణ్‌కుమార్ వందన సమర్పణగావిస్తూ మంత్రి సూచనలు, సలహాల మేరకు సమాచార శాఖ అధికారులు కష్టపడి పనిచేసి నెంబర్‌వన్ శాఖ పరంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సత్ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు సంచాలకులు ఎం.వి.వి. కృష్ణానంద్, సంయుక్త సంచాలకులు సూర్యనారాయణమూర్తి, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు లీలాకుమార్, స్వర్ణలత, బాలగంగాధర్ తిలక్, వెంకటేష్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ మధుసూదన్, రీజనల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్లు కస్తూరెడ్డి, నాగరాజు, ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక చీఫ్ ఎడిటర్ కందుల రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.



10లోగా పెన్షన్లు, రేషన్‌కార్డులు ఇవ్వాలి



విజయవాడ, సూర్య బ్యూరో : అర్హతవున్న నిజమైన లబ్ధిదారులకు జనవరి 10లోగా పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారని జల వనరుల శాఖ మంత్రి దేవినేని పేర్కొన్నారు. మంగళ వారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని అర్హతవున్న ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల లబ్ధిని పార్టీలకు కులమతాలకు అతీతంగా అందివ్వాలన్నదే లక్ష్యమన్నారు. సొంత ఇంటి కలతీర్చే దిశ గ్రామీణ ప్రాంతా లోని పేదలకు 1,50,000 పట్టణ ప్రాంతాల ప్రజలకు 2,50,000 మేర ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తున్నారన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ) శాఖ

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. ఎ1/3398/17 — తేది : 11-12-2017
నెం. ఎ/62/2017 — తేది : 23-11-2017
గెజిట్ నెం. 136/17 — తేది : 11-12-2017

(చట్టంలోని సెక్షన్ 11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు గలదు)
(నిబంధన 6/12 చూడండి)

ఫారము -సి :: ప్రకటన

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం, ఆలేరు గ్రామములో విస్తీర్ణం ఎ.15.29 ½ గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా D-15 from KM 0.930 to KM 4.475, Devadula Lift Irrigation, Phase-II, Ashwaraopally కాలువ నిమిత్తం సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం.63, ఇరిగేషన్ శాఖ, తేది.29.07.2017 ద్వారా జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకము భూసేకరణ, నష్టపరిహారం మరియు పునరావాస మరియు పునరుపాధి కల్పన, (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు)చట్టం-2013లోని చాప్టర్-II (సామాజిక ప్రభావ అంచనా), చాప్టర్-III (ఆహారభద్రత పథకము) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

కావున, పైన తెలిపిన ప్రాజెక్ట్ నిర్మాణమునకు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం, ఆలేరు గ్రామములో భూముల విస్తీర్ణం ఎ.15.29 ½ గుంటల నిర్దిష్ట కొలతలు, దిగువ వివరాలలో యున్న భూములు భూసేకరణ చేయుటకు ప్రతిపాదించనైనది.

జిల్లా : యాదాద్రి-భువనగిరి — మండలం : ఆలేరు — గ్రామం : ఆలేరు

క్ర. సం.	సర్వే నెం. / భూమి రకం / విస్తీర్ణం	భూసేకరణ విస్తీర్ణం (ఎ.గుం.)	పట్టాదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు	అనుభవదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు	హద్దులు తూ.	ప.	ఉ.	ద.	చెట్లు / కట్టడాలు
1	412 ఖుష్కి / పట్టా 0.33 1/2	0.28	[illegible]	---	రోడ్డు	409	గ్రామ సరిహద్దు	411	---
		0.05 1/2	రోడ్డు	రోడ్డు	413	412	గ్రామ సరిహద్దు	413	---
2	413 ఖుష్కి / సీలింగ్ పట్టా 0.26	0.11	[illegible]	[illegible]	414	రోడ్డు	గ్రామ సరిహద్దు	417	[illegible]
		0.15	[illegible] రియల్ ఎస్టేట్ కంపెనీ	[illegible] రియల్ ఎస్టేట్ కంపెనీ					---
3	414 ఖుష్కి / పట్టా 0.36	0.36	[illegible] రియల్ ఎస్టేట్ కంపెనీ	[illegible] రియల్ ఎస్టేట్ కంపెనీ	415	413	గ్రామ సరిహద్దు	416	---
4	415 ఖుష్కి / పట్టా 1.01 1/2	0.34	[illegible] రియల్ ఎస్టేట్ కంపెనీ	[illegible] రియల్ ఎస్టేట్ కంపెనీ	[illegible]	414	గ్రామ సరిహద్దు	416	ఫెన్సింగ్ 560'
		0.02	[illegible]	[illegible]	503	415	గ్రామ సరిహద్దు	502	---
		0.05 1/2	[illegible]	[illegible]					
5	503 ఖుష్కి / సీలింగ్ పట్టా 1.15 3/4	0.11 1/2	[illegible]	[illegible]	504	[illegible]	గ్రామ సరిహద్దు	502	---
		0.26 1/2	[illegible]	[illegible]					
		0.16	రోడ్డు	రోడ్డు					
		0.01 3/4	[illegible]	---					
6	504 ఖుష్కి / సీలింగ్ పట్టా 0.03	0.03	[illegible]	---	గ్రామ సరిహద్దు	503	గ్రామ సరిహద్దు	505	---
7	505 ఖుష్కి / సీలింగ్ పట్టా 0.01	0.01	[illegible]	[illegible]	గ్రామ సరిహద్దు	502	504	506	---
8	502 ఖుష్కి / సీలింగ్ పట్టా 1.05	0.21 1/2	[illegible]	---	506	[illegible]	503	501	---
		0.07	[illegible]	[illegible]					---
		0.10	[illegible]	[illegible]					---
		0.06 1/2	[illegible]	[illegible]					---
9	500 ఖుష్కి / పట్టా 1.28 1/2	0.16	[illegible]	[illegible]	506	490	501	499	---
		0.20	[illegible]	[illegible]					---
		0.04	[illegible]	[illegible]					---
		0.04 1/2	[illegible]	[illegible]					---
		0.03	[illegible]	[illegible]					---
		0.13 1/2	[illegible]	[illegible]					---
		0.07 1/2	[illegible]	[illegible]					---
10	490 ఖుష్కి / సీలింగ్ పట్టా 1.03 1/2	0.12 1/2	[illegible]	[illegible]	498	487	500	486	---
		0.09	[illegible]	[illegible]					---
		0.09	[illegible]	[illegible]					---
		0.03 1/4	[illegible]	[illegible]					---
		0.03 1/4	[illegible]	[illegible]					---
		0.03 1/4	[illegible]	[illegible]					---
		0.03 1/4	[illegible]	[illegible]					---
11	484 ఖుష్కి / సీలింగ్ పట్టా 0.07 1/2	0.07 1/2	[illegible]	[illegible]	483	485	490	454	---
12	485 ఖుష్కి / పట్టా 0.13 1/2	0.13 1/2	[illegible]	---	484	[illegible]	486	452	---
13	452 ఖుష్కి / పట్టా 0.31	0.24	[illegible]	[illegible]	484	రోడ్డు	485	453	---
		0.07	[illegible]	[illegible]					
14	453 ఖుష్కి / పట్టా 0.18 3/4	0.18 3/4	[illegible]	---	454	రోడ్డు	452	455	---
	453 ఖుష్కి / సీలింగ్ 0.08	0.08	[illegible]	---					
15	455 ఖుష్కి / పట్టా 1.10 3/4	1.10 3/4	[illegible]	---	474	456	453	457	---
	455 ఖుష్కి / సీలింగ్ 0.12	0.12	[illegible]	[illegible]					
16	457 ఖుష్కి / పట్టా 1.18 3/4	1.10 3/4	[illegible]	[illegible]	473	రోడ్డు	455	456	---
		0.04	[illegible]	[illegible]					---
		0.04	[illegible] రోడ్డు	[illegible] రోడ్డు					---
17	0.02	0.02	[illegible] రోడ్డు	[illegible] రోడ్డు	457	448	456	458	---
18	448 ఖుష్కి / పట్టా 0.37	0.17 1/2	[illegible]	[illegible]	రోడ్డు	446	449	442	---
		0.10	[illegible]	[illegible]					[illegible]
		0.09 1/2	[illegible]	[illegible]					50 [illegible]
19	446 ఖుష్కి / పట్టా 0.36 1/2	0.36 1/2	[illegible]	[illegible]	445	444	447	445	---
మొత్తం		15.29½							

ఈ ప్రకటన భూసేకరణ, నష్టపరిహారం మరియు పునరావాస మరియు పునరుపాధి కల్పన, (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం, 2013 (కేంద్ర చట్టం నెం.30/2013)కు సవరించబడిన తెలంగాణ చట్టం భూసేకరణ, నష్టపరిహారం మరియు పునరావాస మరియు పునరుపాధి కల్పన (సవరణ తెలంగాణ చట్టం-2016 (చట్టం 21/2017) లోని సెక్షన్ 11 (1)లో గల అంశాల ప్రకారము ఎవరికి సంబంధించిన వారికి వెలువడు.

సదరు భూములకు సంబంధించిన పత్రము జిల్లా కలెక్టరు, యాదాద్రి భువనగిరి గారి కార్యాలయము నందు ఉంచడమైనది. [illegible]

డిప్యూటి కలెక్టర్ — జిల్లా కలెక్టర్
యాదాద్రి-భువనగిరి జిల్లా

DIPR No. 1450/LA/PP/2017-18

రెండు జిల్లాల్లో కొత్త పింఛన్లకు అనుమతి

- వీలైనంత ఎక్కువమంది అర్హులకు ఇచ్చేలా ప్రణాళికలు
- ప్రస్తుతం కుటుంబానికి ఒక పింఛను నిబంధన అమలు
- కుటుంబంలో రెండో పింఛను ఇచ్చే అంశంపైనా సానుకూలం

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ప్రభుత్వం పింఛన్ల పంపిణీకి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. వీటిని వీలైనంత ఎక్కువ మంది అర్హులకు ఇచ్చేలా ప్రణాళి కలు రచిస్తోంది. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని దీనిపై దృష్టి సారిస్తోంది. ఈ నెల 2వ తేదీ నుంచి ప్రారంభమైన ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో ప్రజలనుంచి భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. వీటిలో ఎక్కువగా పింఛన్లవే కావడం విశేషం. ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో అన్ని పథకాల కంటే పింఛన్లపైనే ఎక్కువ మంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ పథకంపై ప్రభుత్వం అధిక శ్రద్ధ చూపిస్తోంది. తెదేపా అధికారంలోకి వచ్చాక పింఛన్ల మొత్తాన్ని ఐదు రెట్లు పెంచడంతో ఈ సొమ్ము అక్కరకొస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్య క్రమంలో గత ఏడాది జరిగిన నాలుగో విడతలో వచ్చిన దర ఖాస్తులను పరిశీలించిన కృష్ణా, గుంటూరు జిల్లాల అధికా రులు, అర్హుల జాబితా రూపొందించారు. కొత్త ఈ ఏడాది రెండు జిల్లాలకు 66 వేల పింఛన్లు మంజూ రయ్యాయి. ప్రాధాన్యక్రమంలో లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ సోమ వారంతో పూర్తయింది. దీనిని ప్రభుత్వానికి పంపి తుది అనుమతి తీసుకుని జన్మభూమి చివరి రోజైన 11న మంజూరు పత్రాలను అందజేయనున్నారు. ప్రజాసాధికార సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకున్న వారికే అర్హులుగా తేల్చారు. లబ్ధిదారులను కచ్చితంగా ఈ-కేవైసీ ఉండాలని నిబంధన విధించారు. మిగిలిన వారికి కూడా అందించాలని ప్రభుత్వం సూత్ర ప్రాయంగా నిర్ణయించింది.

కృష్ణా జిల్లాలో ప్రస్తుతం ఇలా...

కృష్ణా జిల్లాలో ఇప్పటికే 3.53 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నారు. వీరిలో వృద్ధాప్య 1.21 లక్షల మంది, చేనేత 5,789, వికలాంగులు 50,191, వితంతువులు 1.49 లక్షలు, కల్లుగీత కార్మికులు 3,120, అభయహస్తం 23,283 మంది పొందుతున్నారు. ఇందుకు ప్రతి నెలా రూ. 36.55 కోట్లు వెచ్చిస్తోంది. గుంటూరు జిల్లాలో ప్రస్తుతం 3.79 లక్షల మందికి పింఛన్లు అందుతున్నాయి. వీరిలో వృద్ధాప్య 1.54 లక్షలు, వికలాంగులు 44,013, వితంతువులు 1.46 లక్షలు, చేనేత 7,789, కల్లుగీత కార్మికులు 1,049, అభయహస్తం 25,267 మందికి వస్తున్నాయి. నెలకు రూ. 41.62 కోట్లు వెచ్చిస్తున్నారు.

మరికొన్ని త్వరలో...

కొత్త వాటికి అదనంగా జన్మభూమిలో నోడల్ అధికారులకు విచక్షణ కోటా కింద కొన్నింటిని మంజూరు చేసే అధికారాన్ని ప్రభుత్వం ఇచ్చింది. దీని ప్రకా రం ప్రతి మండలం, పురపాలికకు 100 చొప్పున వచ్చే అవకాశం ఉంది. ఈ లెక్కన నియోజకవర్గానికి అదనంగా మరో 500 వరకు రానున్నాయి. వీటి ఎంపిక జన్మభూమిక కమిటీలకు సంబంధం లేదు. జన్మభూమిలో ఇచ్చిన వారు కాక, ప్రాధాన్యక్రమంలో వీరిని ఎంపిక చేస్తారు. వీటి కోసం ప్రత్యేకంగా యాప్ ను రూపొందించారు. నోడల్ అధికారులు దీని ద్వారానే అదనపు పింఛన్ల వివరాలను నమోదు చేయాలి. ఈ కోటా కింద వచ్చేవి పోను ఇంకా మిగిలి ఉంటే సంబంధిత ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు వివరాలను ఇన్‌ఛార్జి మంత్రి, కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదించాలి. కొత్త వాటిని మార్చి నెల నుంచి అందజేయనున్నారు.

ఎన్నికల నాటికి విడతల వారీగా ఎంతమంది అర్హులు ఉంటే అంత మందికి పింఛన్లు సంతృప్త పద్ధతిలో ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం కుటుంబానికి ఒక పింఛను నిబంధనను అమలు చేస్తోంది. కొత్తగా దరఖాస్తు చేసే వారు తమ కుటుంబంలో అప్పటికే ఒక పింఛను పొందుతుంటే ఆన్‌లైన్‌లో తిరస్కరిస్తుంది. దీనిని సడలించే ఆలోచన చేస్తోంది. దీని వల్ల రెండు జిల్లాల్లో పలువురికి లబ్ధి చేకూరనుంది. రెండో పింఛనుగా వికలాంగ అభ్యర్థులు కృష్ణాలో 1,200 మంది, గుంటూరు జిల్లాలో 1,500 మంది వరకు ఉన్నారు. వీరు కాకుండా వృద్ధాప్య, మిగిలిన విభాగాలలో దాదాపు 40 వేల మంది పైగా ఉంటారని అంచనా.



పలు దరఖాస్తులకు మోక్షం

ప్రస్తుతం పింఛన్ల కోసం పెద్ద సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో కృష్ణాలో 51 వేలు, గుంటూరు జిల్లాలో 57,810 మంది అర్హులు ఉన్నారు. ఇప్పుడు జరుగుతున్న జన్మభూమిలో నియోజకవర్గానికి రెండు వేలు చొప్పున కొత్త పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ లెక్కన కృష్ణాలో 32 వేలు, గుంటూరులో 34 వేలు దరఖాస్తులకు మోక్షం కలుగబోతోంది.

ఇప్పటికే కొత్త లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయింది. జన్మభూమి కమిటీలు అర్హుల జాబితాలకు ఆమోద ముద్ర వేశాయి. ప్రాధాన్య క్రమంలో ఎంపిక జరిగింది. ఆయా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు వచ్చిన పింఛన్లను గ్రామాల వారీగా విభజించారు. సోమవారం వివరాలను సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డీఆర్‌డీఏ పీడీకి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. వీటిని రెండు జిల్లాల పీడీలు రాష్ట్ర స్థాయి కమిటీకి పంపించనున్నారు. తాజాగా వచ్చినవి పోగా ఇంకా కృష్ణాలో 18వేల మంది, గుంటూరులో 23,810 మంది మిగులుతారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ) శాఖ

(10ఎ మినహాయింపు ఇవ్వబడిన చట్టం 11 యొక్క కింద) (రూల్ 6/12 చూడండి)
ఫైల్ నెం. G/2794/2017 — తేది: 30-12-2017
గెజిట్ నెం. 58 — తేది: 04-01-2018

ఫారం - సి :: ప్రకటన

తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్ గారు నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజినేపల్లి మండలం వట్టెం గ్రామం, విస్తీర్ణం 117.38 ఎకరముల భూమి ప్రజాప్రయోజనం నిమిత్తం అనగా పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద వట్టెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఏర్పాటుకు అవసరమై వున్నదని భావిస్తున్నారు.

కావున నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజినేపల్లి మండలం వట్టెం గ్రామము విస్తీర్ణం ఎక్కువ లేదా తక్కువ 117.38 ఎకరములు అంటే, 47.02 హెక్టార్లు గల భూమి యొక్క వివరములు ఈ క్రింది చూపిన వాటిని భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

క్ర. సం.	సర్వే నెం.	భూమి రకం	భూమి విధం	భూసేకరణ చేయు విస్తీర్ణం (ఎ.గుం.)	అనుభవదారుని పేరు & చిరునామా	హద్దులు తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	[illegible]	[illegible]
1	185	పట్టా	మెట్ట	0.24	[illegible]	188	182	187	184	లేవు	లేవు
2	188	పట్టా	మెట్ట	1.12	[illegible]	189	185	187	170	లేవు	లేవు
3	185	పట్టా	మెట్ట	0.16	[illegible]	188	182	187	184	లేవు	లేవు
4	187	పట్టా	మెట్ట	0.11	[illegible]	190	186	198	185	లేవు	లేవు
5	185	పట్టా	మెట్ట	0.12	[illegible]	188	182	187	184	లేవు	లేవు
6	188	పట్టా	మెట్ట	0.26	[illegible]	189	185	187	170	లేవు	లేవు
7	185	పట్టా	మెట్ట	0.24	[illegible]	188	182	187	184	లేవు	లేవు
8	188	పట్టా	మెట్ట	1.12	[illegible]	189	185	187	170	లేవు	లేవు
9	185	పట్టా	మెట్ట	0.24	[illegible]	188	182	187	184	లేవు	లేవు
10	188	పట్టా	మెట్ట	1.12	[illegible]	189	185	187	170	లేవు	లేవు
11	185	పట్టా	మెట్ట	0.08	[illegible]	188	182	187	184	లేవు	లేవు
12	188	పట్టా	మెట్ట	0.17	[illegible]	189	185	187	170	లేవు	లేవు
13	185	పట్టా	మెట్ట	0.12	[illegible]	188	182	187	184	లేవు	లేవు
14	188	పట్టా	మెట్ట	0.26	[illegible]	189	185	187	170	లేవు	లేవు
15	185	పట్టా	మెట్ట	0.37	[illegible]	188	182	187	184	లేవు	లేవు
16	187	పట్టా	మెట్ట	0.10		190	186	198	185	లేవు	లేవు
17	187	పట్టా	మెట్ట	0.11	[illegible]	190	186	198	185	లేవు	లేవు
18	187	పట్టా	మెట్ట	0.11	[illegible]	190	186	198	185	లేవు	లేవు
19	188	పట్టా	మెట్ట	7.20	[illegible]	189	185	187	170	లేవు	లేవు
20	226	పట్టా	మెట్ట	2.06	[illegible]	39	231	225	228	లేవు	లేవు
21	229	పట్టా	మెట్ట	1.25	[illegible]	228	281	230	37	లేవు	లేవు
22	230	పట్టా	మెట్ట	1.25	[illegible]	231	272	238	229	లేవు	లేవు
23	258	పట్టా	మెట్ట	0.08	[illegible]	245	VB	257	259	లేవు	లేవు
24	259	పట్టా	మెట్ట	0.15	[illegible]	245	260	258	243	లేవు	లేవు
25	249	పట్టా	మెట్ట	6.15	[illegible]	248	250	258	246	లేవు	లేవు
26	258	పట్టా	మెట్ట	2.08	[illegible]	245	VB	257	259	లేవు	లేవు
27	261	పట్టా	మెట్ట	2.23	[illegible]	260	262	VB	265	లేవు	లేవు
28	262	పట్టా	మెట్ట	0.30	[illegible]	261	263	VB	265	లేవు	లేవు
29	191	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	2.16	[illegible]	164	190	193	165	లేవు	లేవు
30	191	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	3.00	[illegible]	164	190	193	165	లేవు	లేవు
31	191	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	2.21	[illegible]	164	190	193	165	లేవు	లేవు
32	191	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	3.00	[illegible]	164	190	193	165	లేవు	లేవు
33	198	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	3.00	[illegible]	187	199	195	181	లేవు	లేవు
34	201	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.00	[illegible]	200	222	202	179	లేవు	లేవు
35	201	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.10	[illegible]	200	222	202	179	లేవు	లేవు
36	201	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.10	[illegible]	200	222	202	179	లేవు	లేవు
37	201	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.10	[illegible]	200	222	202	179	లేవు	లేవు
38	201	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.10	[illegible]	200	222	202	179	లేవు	లేవు
39	201	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.10	[illegible]	200	222	202	179	లేవు	లేవు
40	234	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.00	[illegible]	235	237	236	233	లేవు	లేవు
41	212	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	2.00	[illegible]	210	244	211	214	లేవు	లేవు
42	238	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.25	[illegible]	232	239	237	230	లేవు	లేవు
43	212	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.12	[illegible]	210	244	211	214	లేవు	లేవు
44	245	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.01	[illegible]	246	258	251	244	లేవు	లేవు
45	245	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.00	[illegible]	246	258	251	244	లేవు	లేవు
46	245	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.00	[illegible]	246	258	251	244	లేవు	లేవు
47	245	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.06	[illegible]	246	258	251	244	లేవు	లేవు
48	245	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	0.10	[illegible]	246	258	251	244	లేవు	లేవు
49	245	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	4.00	[illegible]	246	258	251	244	లేవు	లేవు
50	245	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	3.30	[illegible]	246	258	251	244	లేవు	లేవు
51	245	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	3.30	[illegible]	246	258	251	244	లేవు	లేవు
52	245	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.35	[illegible]	246	258	251	244	లేవు	లేవు
53	245	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	0.20	[illegible]	246	258	251	244	లేవు	లేవు
54	248	ప్రభుత్వ అసైన్డ్ భూమి	మెట్ట	1.39	[illegible]	343	249	341	247	లేవు	లేవు
55	202	సీలింగ్ పట్టా	మెట్ట	2.02	[illegible]	198	220	203	201	లేవు	లేవు
56	205	సీలింగ్ పట్టా	మెట్ట	1.20	[illegible]	375	206	207	204	లేవు	లేవు
57	207	సీలింగ్ పట్టా	మెట్ట	1.14	[illegible]	368	209	208	205	లేవు	లేవు
58	207	సీలింగ్ పట్టా	మెట్ట	1.17	[illegible]	368	209	208	205	లేవు	లేవు
59	208	సీలింగ్ పట్టా	మెట్ట	1.07	[illegible]	348	209	244	207	లేవు	లేవు
60	209	సీలింగ్ పట్టా	మెట్ట	2.09	[illegible]	208	216	245	207	లేవు	లేవు
61	217	సీలింగ్ పట్టా	మెట్ట	2.33	[illegible]	207	215	216	218	లేవు	లేవు
62	217	సీలింగ్ పట్టా	మెట్ట	1.19	[illegible]	207	215	216	218	లేవు	లేవు
63	246	సీలింగ్ పట్టా	మెట్ట	4.00	[illegible]	247	245	249	210	లేవు	లేవు
64	260	సీలింగ్ పట్టా	మెట్ట	5.00	[illegible]	243	261	VB	266	లేవు	లేవు
65	260	సీలింగ్ పట్టా	మెట్ట	2.34	[illegible]	243	261	VB	266	లేవు	లేవు
66	260	సీలింగ్ పట్టా	మెట్ట	1.00	[illegible]	243	261	VB	266	లేవు	లేవు
67	260	సీలింగ్ పట్టా	మెట్ట	0.23	[illegible]	243	261	VB	266	లేవు	లేవు
68	260	సీలింగ్ పట్టా	మెట్ట	0.23	[illegible]	243	261	VB	266	లేవు	లేవు
69	260	సీలింగ్ పట్టా	మెట్ట	0.22	[illegible]	243	261	VB	266	లేవు	లేవు
70	262	భూదాన్ పట్టా	మెట్ట	1.00	[illegible]	261	263	VB	265	లేవు	లేవు
71	363	భూదాన్ పట్టా	మెట్ట	5.00	[illegible]	263	364	VB	362	లేవు	లేవు
ఎకరాల మొత్తం విస్తీర్ణం				117.38							

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) (కేంద్ర చట్టం నెం. 30/2013) మరియు తెలంగాణ ప్రభుత్వ భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధ నష్ట పరిహారాన్ని పొందే చట్ట సవరణ చట్టం 2016 (చట్టం 21/2017) ప్రకారం నోటిఫికేషన్ జారీచేయుడమైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్ & భూసేకరణ అధికారి, నాగర్‌కర్నూల్ గారి కార్యాలయమునందు ఉంచడమైనది. ఇట్టిది సంబంధిత వ్యక్తులు, ఏదైన పని దినములందు కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును. సదరు చట్టములోని సెక్షన్ 12 ననుసరించి, తెలంగాణ ప్రభుత్వము / కలెక్టర్, ప్రభుత్వ విభాగం గారు అధికృత అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు వారి సిబ్బంది గాని సదరు భూమిలో ప్రవేశించి, భూమిని సర్వే చేయుటకు, [illegible]

[illegible]

సం/- రెవెన్యూ డివిజనల్ అధికారి / నాగర్‌కర్నూల్ — సం/- జిల్లా కలెక్టర్ / నాగర్‌కర్నూల్

DIPR No. 1459/LA/PP/2017-18

కుప్పం ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా

సీఎం నారా చంద్రబాబు నాయుడు

(చిత్తూరు సూర్య ప్రత్యేక ప్రతినిధి) : చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ పరిధిలోని ననియాల ఫారెస్ట్ ఎకో టూరిజం ప్రాజెక్ట్ వద్ద సోమవారం జన్మభూమి-మా ఊరు గ్రామ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే 35 సంవత్సరాల చరిత్రలో తిరిగి మంగళవారం ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గం ననియాల జన్మభూమి గ్రామ సభ జరుపుకోవడం ఒక చరిత్ర అని ముఖ్యమంత్రి అన్నారు. గత 30 సంవత్స రాలుగా నన్ను ఆదరిస్తున్న కుప్పం ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా, మీ అద్భుత స్వాగతం ఎప్పటికీ మరువలేనన్నారు. జన్మభూమి కార్యక్రమం ఉన్న తప్పెట, పప్పి కార్యక్రమం. పేదలకు, జన్మభూమికి సేవ చేసుకునే కార్యక్రమం అన్నారు. 16000 వేల గ్రామాలలో జన్మభూమి కార్యక్రమం. సంక్రాంతి కంటే పెద్ద పండుగ అన్నారు. సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, తెల్లకార్డున్న ఒక్కొక్కరికి 5కేజీల బియ్యం ఇచ్చి ఆహార భద్రత కల్పించామన్నారు. పెద్ద కొడుకుగా ఉంటూ 50 లక్షల మందికి నెలకు 1000 రూపాయల పెన్షన్ ఇస్తున్నామన్నారు. చంద్రన్న భీమాతో నిరుపేదల కుటుం బాల కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చే 5 లక్షలతో కుటుంబం బాగుపడ్డామని చెప్పారు. నా జన్మ ధన్యమైందన్నారు. మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెళ్లి కానుక ఇస్తున్నామన్నారు. జ్ఞానభూమితో నేరుగా నిరుపేద విద్యార్థుల అకౌంట్లలో స్కాలర్‌షిప్ నిధులు జమ చేస్తున్నా మన్నారు. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం, కూచిపూడి లాంటి డాన్స్‌ను ప్రోత్సహిస్తున్నామన్నారు. 5వ విడత జన్మభూమి మా ఊరు ముగింపు కార్యక్రమం 11 వ తేదీన 2 లక్షల మంది నిరుపేదలకు ఆర్థిక లబ్ధిని పంపిణీ చేస్తున్నామన్నారు. పసువు కుంకుమతో సీమంతాలు చేసాము. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి. అర్హులందరికీ పెన్షన్, రేషన్ కార్డు, ఇల్లు ఇస్తామన్నారు. ప్రతి పైసా నిరుపేద సంక్షే మానికే మొదటి రోజు సంక్షేమం, రెండవ రోజు ఆరోగ్యం, 3వ రోజు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, 4వ రోజు విద్యా విధానం, ఇలా సహజ వనరులు, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, సుపరిపాలన, టెక్నాలజీ అంశంపై చర్చ చేపట్ట మన్నారు. విజన్ 2020, విజన్ 2029తో రాష్ట్రాన్ని నెంబర్ 1గా నిలబెట్టాలని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్య క్రమంలో మంత్రులు అమర్నాథ్‌రెడ్డితో కలిసి ననియాల హెలి ప్యాడ్‌కు చేరుకున్న సీఎంకి జిల్లా ఇంఛార్జి మంత్రి అచ్చెన్నాయుడు, జెడ్పీ ఛైర్మన్ గీర్వాణి చంద్ర ప్రకాష్, ఎంపీ డా.ఎన్.శివ ప్రసాద్, ఎస్సీ గిరిష, ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, డి.ఐ.జి.ప్రభాకర్ రావ్, ఎస్పీ రాజశేఖర్ బాబు, సబ్ కలెక్టర్ వెట్రి సెల్వి, కుప్పం నియోజకవర్గ స్థానిక ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఘనంగా స్వాగతం పలికారు.



30 ఏళ్ల అభివృద్ధి మూడేళ్లలో చేసి చూపించా

- కెల్లంపల్లి గ్రామస్తులకు 634 ఎకరాలు భూమి పట్టాలు పంపిణీ
- జన్మభూమి-మా ఊరు'లో రాష్ట్ర మంత్రి శిద్ధా

దర్శి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేశారని రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. మంగళ వారం దర్శి నియోజకవర్గ పరిధిలోని ముండ్లమూరు మండలం కెల్లంపల్లి గ్రామంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో మంత్రి శిద్ధా రాఘవరావు పాల్గొన్నా రు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ 40 వేల కోట్ల రూపాయల సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేయ డం జరిగిందని మంత్రి తెలియజేశారు. దర్శి నియోజకవర్గాన్ని రూ. 1800 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట మన్నారు. దర్శిలో అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్‌ను ఏర్పాటు, అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి చర్య లు తీసు కున్నామన్నారు. కురిచేడులో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దర్శి నియోజకవర్గాన్ని గత 20 సంవ త్సరాలుగా జరగని అభివృద్ధి మూడున్నరేళ్లలో చేసి చూపించా మన్నారు. ముండ్లమూరు మండలంలో 150 కోట్లతో ఎత్తిపోతల పథకాలను నిర్మించామన్నారు. దీనివల్ల 15 వేల ఎకరాల భూమిసాగులోకి వస్తుందన్నారు. దర్శి నియోజకవర్గంలో తమ సొంత నిధులతో 75 గ్రామాల్లో నీటి ఆర్వో ప్లాంట్లు ఇచ్చామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించ డానికి జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అర్హులైన పేదలకు ఇళ్ళు, పెన్షన్లు అందించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామ సభల్లో భాగంగా సుపరిపాలన, సాంకేతిక పరిజ్ఞా నం వినియోగం అంశంపై ఈ రోజు ప్రతీ ఒక్కరూ చర్చించాలన్నారు. ముఖ్యమంత్రి సాంకేతిక పరిజ్ఞానం వినియోగం చూసిన సీఎం కమాండ్ రూమ్, ఫైబర్ గ్రిడ్, అవు ట్‌లుక్ తీసుకువచ్చారన్నారు. ముండ్లమూరులో రూ. 300 కోట్లతో వివిధ అభి వృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కెల్లంపల్లి గ్రామంలో గత 30 సంవత్సరాల నుంచి ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కెల్లంపల్లి గ్రామానికి చెందిన 321 మందికి 634 ఎకరాలు భూమి పట్టాలు మంత్రి పంపిణీ చేశారు. 120 స్వయం సహాయక సంఘాలకు 3.80 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మార్కెట్ కమిటీ ఛైర్మన్ సూర్ సుబ్బారావు, ముండ్లమూరు ఎంపీపీ శ్రీమండలపు వెంకట్రావు, జెడ్పీటీసీ నాగరాజు, సర్పంచ్ పీ మర్రమ్మ, పరిశీలకులు ఏజెజా దర్శి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి బి. రవి, కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి ఏ మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.



ఈ యేడాది 3600 టన్నుల విత్తనాలే లక్ష్యం : పీసీసీఎఫ్ మల్లిఖార్జునరావు

విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో భారీఎత్తున విత్తనాలను సేకరించి వాటిని నర్సరీలలో పెంచడమే కాకుండా, ఒక ప్రత్యేక పద్ధతి ద్వారా విత్తన బంతులను (సీడ్ బాల్స్) తయా రు చేసి వాటిని చెట్లులేని ప్రాంతాలలో వెదజల్ల డానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గతేడాది 646 టన్నుల విత్తనాలు వెదజల్లాలని ప్రభుత్వం నిర్దేశించగా అటవీశాఖ 660 టన్నుల విత్తనాలను వెదజల్లడం జరిగింది. ఈ యేడాది 3600 టన్నుల విత్తనాలను సేకరించి విత్తన బంతులను తయారు చేయడం జరుగుతుందని పీసీసీఎఫ్ మల్లిఖార్జునరావు వెల్లడించారు. బంజరు భూములు, ప్రభుత్వ స్థలాలు, చెరువు ఎగువ ప్రాంతాలు, చిన్నజాతి చెట్ల సమూహం ఉన్న ప్రాంతాలలో ఈ విత్తనాలను వెదజల్లాలని అటవీశాఖ అన్ని జిల్లాల అటవీ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. విత్తన బంతి ప్రయోగం అవలం బిస్తే ఏడ పడిన చోట మొలకెత్తుటకు సరైన పోషకాలు లేకపోయినా తట్టుకుని కొంచెం తేమ అందగానే మొలకెత్తడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

దివ్యాంగుల సమస్యలూ పరిష్కరిస్తాం : మంత్రి నారాయణ

(నెల్లూరు సూర్య ప్రత్యేక ప్రతినిధి) : నెల్లూరు పట్టణంలోని 48 వ వార్డులో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పురపాలక మంత్రి పొంగూరు నారా యణ పాల్గొన్నారు. తమ సమస్యలను తీర్చాలని దివ్యాంగులు మంత్రిని కలి శారు. దివ్యాంగులకు సొంతింటి కలను నెరవేర్చడం తోపా టు, అన్ని సమస్యలూ పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చా రు. స్వాంతంత్ర్యం వచ్చిన తర్వాత ఇన్ని ఇళ్లని పేదలకోసం ఏ ప్రభుత్వమూ నిర్మించలేదన్నారు. ముఖ్యమంత్రి టెక్నా లజీలో రాష్ట్రాన్ని దేశంలోనే ముందువరుసలో నిలిపారన్నారు. రాష్ట్రపతి ఏపి దేశానికే టెక్నాలజీలో ఆదర్శమని ముఖ్యమంత్రిని ప్రశంసల్లో ముంచెత్తా రన్నారు. పేపర్ రహిత క్యాబినెట్ సమావేశం నిర్వహిస్తున్న తొలి రాష్ట్రం మనదే అన్నారు. ఫైల్స్ కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఈ-ఫైల్ టెక్నాలజీతో గంటల్లో మంత్రులు, సెక్రటరీలు పోటీ పడి ఫైళ్ళను క్లియర్ చేస్తున్నారన్నారు. రియల్ టైం గవర్నెన్స్ ద్వారా ఏ ఆఫీసులో ఏం జరుగుతుందనేది క్షణాల్లో తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. కమాండ్ కంట్రోల్ రూం ద్వారా మున్సిపాలిటీల్లో పారిశుధ్యాన్ని నిర్మూలించే వ్యవస్థ దేశం లోనే ప్రప్రథమంగా ప్రారంభిస్తున్నారు. పంట నష్టాన్ని నివారించి, దిగుబ డులు పెంచామన్నారు. డ్రోన్‌లతో పోలీస్ శాఖ నిఘా పెంచింది. శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ సులభమైం దన్నారు. తాగాలు వేసున్న ఇళ్లకు లక్ హౌస్ మానిట రింగ్ సిస్టమ్ ద్వారా భద్రత కల్పిస్తున్నామన్నారు.





ప్రకృతి సోయగం అరకులోయ అందం

అరకులోయ... అంటేనే మన కళ్ల ముందు ప్రకృతి రమణీయత ప్రత్యక్షమవుతుంది. అంతెందుకు... ఈ ప్రదేశాన్ని సందర్శించిన వారు అరకును భూతల స్వర్గంగా అభివర్ణిస్తారు. అరకులోయకు, మన రాష్ట్రంలోనే కాదు, దేశంలోనూ ఓ అద్భుత పర్యాటక ప్రాంతంగా పేరుంది. విశాఖపట్నం జిల్లాకు చెందిన అరకులోయ సముద్రమట్టానికి 900 మీటర్ల ఎత్తులో ఉంటుంది. లోయ అణువణువున ప్రకృతి రమణీయత తాండవిస్తుంది. అద్భుత పర్వత పంక్తులు ఇక్కడ దర్శనమిస్తాయి.



అరకు పేరు వినగానే
ఆకుపచ్చని అందాల సీమ కళ్లముందు కదలాడుతుంది.
మనసుకు ఉత్తేజాన్నిచ్చే ఒక అద్భుత ప్రకృ సామ్రాజ్యం చేతులు చాచి,
రారమ్మని పిలుస్తున్నట్టు అనిపిస్తోంది.
హరిత సోయగాలు కుప్పపోసినట్టుండే లోయల అందాలను
తనవితీరా చూడటానికి ఇదే సరైన తరుణం.
మైదాన ప్రాంతం నుంచి ఆ అందాల సీమకు వెళ్లటానికి
రెండు దారులు ఉన్నాయి.
చీకటి వెలుగుల గుహల్లోంచి సాగే రైలు మార్గం ఒకటి
పాములా పలు మలుపులు తిరుగుతూ వెళ్లే ఘాట్ రోడ్డు మరొకటి
పర్వత పాదాల వద్ద మొదలై, శిఖరం వరకూ
సాగే ఘాట్ రోడ్డు ప్రయాణం
ఆహ్లాదభరితమే కాదు; సాహసోపేతం కూడా.

విశాఖపట్టణానికి ఈ అందాల లోయ 115 కిలోమీటర్ల దూరంలో ఉంది. దాదాపు ఒరిస్సా రాష్ట్రం సరిహద్దుకు ఆనుకుని ఉన్న అరకు లోయ నయగారాలను ఒలికించే జలపాతాలతోనూ, ఆహ్లాదకర మైన వాతావరణంతో మైమరపిస్తుంది. ఇక్కడ ప్రకృతి సోయగాన్ని ప్రత్యక్షంగా వీక్షించాల్సిందేగానీ వర్ణించనలవి కాదు. దాదాపు 36 కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్న ఈ అందాల అరకు దర్శించ వలసిన ప్రాంతం.

మొత్తం 46 టన్నెళ్లు,

అరకు లోయకు ఘాట్ రోడ్డు మార్గం ద్వారా వెళుతున్నప్పుడు రోడ్డుకిరువైపుల ఉన్న దట్టమైన అడవులు కనువిందు చేస్తాయి. ఇక్కడ ట్రెక్కింగ్ భలే సరదాగా ఉంటుంది. మొత్తం 46 టన్నెళ్లు, బ్రిడ్జిలు మీకు స్వాగతం పలుకుతాయి. ఇక అరకులోయకు వెళ్లే మార్గమధ్యంలో దర్శన మిచ్చే అనంతగిరి కొండలు కాఫీ తోటలకు ప్రసిద్ధి. అరకులోయను సందర్శించే వారు తప్పక వెళ్లవలసిన చోటు బొర్రా గుహలు. ఈ గుహలు అరకులోయకు సుమారు 29 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి.



అనంతగిరి

ప్రశాంతమైన ప్రకృతి నడుమ దట్టమైన అడవులు, పచ్చని చెట్లు, సుందర దృశ్యాలతో రంజింపజేసే ఈ ప్రాంతం ప్రకృతి ప్రేమికులకు ఓ సరికొత్తలోకంలోకి తీసుకెళ్తుంది. అనంతగిరిలో వాతావరణం ఎల్లప్పుడూ శీతలంగా ఉండటమే కాకుండా ఎంతో నయా నంద కరంగా ఉండటం వలన ఇక్కడికి సంవత్సరం పొడవునా పర్యాట కుల తాకిడి ఉంటుంది. రాష్ట్రంలో పేరొందిన హిల్ స్టేషన్లలో ఒకటి ఈ అరకు అనంత గిరి. అంబరాన్ని తాకే కొండలు, ఆ కొండలపై పచ్చని చెట్ల సోయగాలు, ఏటవాలుగా ఉండే కనుమలు, లోయలు, జలపాతాలు పర్యాటకులను రంజింప జేస్తాయి.

ముఖ్యంగా కొత్తగా పెళ్ళైన జంటలకు ఈ ప్రదేశం ఓ స్వర్గధామ మంటే అతిశయోక్తికాదు. అరకు లోయకు 17 కిలోమీటర్ల దూరంలో, అక్కడి తిరు మల హిల్స్‌పై భాగంలోని తూర్పు కనుమల్లో భాగంగా ఈ ప్రదేశం పర్యాటకుల మనసును దోచుకుంటోంది. తిరుమల గిరికి వెళ్లేందుకు ఘాట్ రోడ్డులలో చేసే ప్రయాణం అద్భుతంగా ఉంటుంది. ఎటుచూసి నా సుగంధ సుమధుర పరిమళాలను అందించే కాఫీ తోటల సౌందర్యం పర్యాటకులను ఆనంద సాగరంలో ఓలాడిస్తుంది. అంతేకాకుండా రకరకాల పండ్ల తోటలు మనసును పరవశింపజేస్తాయి. ఈ ప్రాంతంలో కాఫీ తోటలు, పండ్ల తోటలు మాత్రమే కాకుండా వనమూలికలు కూడా లభ్యమవటం విశేషం.

దక్షిణ బద్రీనాథ్

ముఖ్యంగా దక్షిణ బద్రీనాథ్‌గా పేరుగాంచిన తిరుమలగిరి ప్రాంతంలో భవనాశి



సరస్సును అత్యంత పవిత్రమైన తీర్థంగా సేవిస్తుంటారు ఇక్కడికి వచ్చే పర్యాటకులు. ఈ సరస్సు వల్లనే ఈ ప్రాంతానికి దక్షిణ బద్రీనాథ్ అనే పేరు వచ్చిందని కూడా చెబుతారు. అలాగే అనంతగిరి నుంచి ముచికుందా నది పాయలుగా చీలి వేగంగా పరుగులు తీస్తూ అందరినీ ఆకట్టుకుంటోంది.

అనంతగిరిలో కాఫీ తోటల పరిమళాలతోపాటు రకరకాల పూల తోటల సుగంధాలతో, పక్షుల కిలకిలా రావాలతో, సూర్యోదయ-సూర్యాస్తమయ సమయాల్లో ప్రకృ్రాఎతి వింతశోభతో అలరారుతూ ఉంటుంది. ఇక్కడ లోతుగా ఉండే లోయలలోకి వేగంగా దుమికే జలపాతాల సౌందర్యం, పలు రకాల పండ్లతో అలరించే మామిడి తోటలు కూడా పర్యాటకులకు ఓ వింత అనుభూతికి గురిచేస్తాయి.

కోరిన కోరికలు తీర్చే అనంత పద్మనాభుడు

ప్రకృతి రమణీయతను విశేషంగా కలిగి ఉండడమే కాకుండా ఇక్కడికి వచ్చే యాత్రికులను భక్తి పారవశ్యంలో నింపుతుంది ఇక్కడి అనంత పద్మనాభస్వామి ఆలయం. ఆంధ్రా ఊటీగా స్థానికు లు ప్రేమగా పిలిచే ఈ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా ఉండటంతోపాటు ఇక్కడి ఎత్తైన ప్రాంతాలు, సేలయేర్లు, కొండలు, పెద్ద పెద్ద చెట్లు పర్యాటకులను కట్టిప డేస్తున్నట్లుగా ఉంటాయి.

అద్భుత వాతావరణం

అందమైన ప్రకృతి, ఆకు పచ్చని కొండలు, చుట్టూ విరబూసిన అవిసె తోటలతో పసువు రంగు వులుముకున్నట్టుండే లోయల మధ్య మైదాన ప్రాంతం, నేలను ముద్దాడే మంచు మేఘాలు, ఇలా వచ్చి అలా వెళ్లే శీతల పవనాలు, అమాయక గిరిజనుల బతుకు చిత్రాలు మనసుకు, శరీరానికి ఎంతో ఆహ్లాదం కలిగిస్తాయి. చలి కాస్త ఇబ్బంది పెట్టినా ఈ అందాలను ఆసాంతం ఆస్వాదించాలంటే శీతాకాలంలోనే వెళ్ళాలి. ఇక వేసవిలో వెళితే అక్కడి చల్లని వాతావరణం అక్కడ నుంచి కదలనీయదు. ట్రెక్కింగ్, హైకింగ్ వంటి సాహస క్రీడలను ఇష్టపడే పర్యాటకులకు అరకు మేలైన ఎంపిక.

అరకు ఛాయ్ ,కాఫీలు :

అరకు అనగానే.. పొగలు కక్కే కమ్మని కాఫీ నోరూరిస్తుంది. ఏజెన్సీలో పండించే కాఫీ ఆకుకు అంతర్జాతీయ మార్కెటే ఫిదా అయిపోయింది. అయితే, ఇకముందు అరకు ఏజెన్సీ పేరు చెబితేచాలు, గిన్నెలో తెర్లే టీ తలవునకు రానుంది. విశాఖపట్నం ఏజెన్సీలో ఆదివాసీ రైతుల సాగులోనున్న కాఫీ మొక్కల ఆకులతో అరకు ఛాయ్‌ని తయారుచేస్తుండటమే దీనికి కారణం. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఆరోగ్యం కోసం గ్రీన్ టీ తాగుతున్నారు. ఇప్పుడు.. అరకు ఛాయ్ పేరిట మార్కెట్లోకి అడుగుపెట్టిన లీఫ్ టీ.. ఈ గ్రీన్ టీకి గట్టిపోటీని ఇస్తుందని అధికారులు ధీమాతో ఉన్నారు. కాఫీ లీఫ్ టీలో అత్యధిక ఔషధగుణాలు, విలువైన పోషకాలు ఉన్నాయని ఫ్రాన్స్ శాస్త్రవేత్తలు 2013లో నిర్ధారించడం, గూడెంకొత్తవీధి గిరిజన వికాస్ స్వచ్ఛంద సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి నెల్లూరి సత్యనారాయణని ఆలోచింపజేసింది.

ఏజెన్సీలో పండే కాఫీ ఆకులను ఎగుమతి చేస్తే.. ఇక్కడి గిరిజనులకు యేడాదంతా పని దొరకుతుందని ఆయన భావించారు. ఆయన ఆలోచనకు నర్సీపట్నం ఉద్యానవన శాఖ ఏడీహెచ్ అనురాధ కార్యరూపం ఇచ్చారు. అమెరికా కేంద్రంగా ఛాయ్ గురు బ్రాండ్‌పై విశాఖకు చెందిన ఎన్ఆర్ఐ రామన్ మాదల కాఫీ లీఫ్ టీ తయారు చేస్తున్నారు. ఆయనను సత్యనారాయణకు అనురాధ పరిచయం చేయడంతో తొలి అడుగు పడింది. ముందుగా 500 కిలోల కాఫీ ఆకులను సేకరించి.. పంపాలని మాదల సూచించారు. సత్యనారాయణ బృందం కాఫీ ఆకులను సేకరించి, అమెరికా పంపించింది. ఫలితాలు బాగుండటంతో.. అరకు ఛాయ్ పేరిట కాఫీ లీఫ్ టీని తయారుచేసేందుకు మాదల అంగీకరించారు. దీనికోసం మూడు నెలల కిందట వెయ్యి కిలోల ఆకులను అమెరికాకు పంపించారు. కాఫీ ఆకులు 70, జాజికాయ పొడి 22, పిప్పళ్లుమోడి వువ్వు 8 శాతం కలిపి.. తయారుచేసిన స్పెషల్ టీకి క్రేజ్ పెరిగిపోయింది. కాఫీ లీఫ్ టీలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇందులో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే యాంటీఆక్సిడెంట్స్ అత్యధికంగా ఉన్నట్టు నిపుణులు తేల్చారు.

గాలికొండలు....

బంగాళాఖాతానికి వందల కిలోమీటర్ల ఎత్తులో ఉన్న గాలి కొండలను చేరుకుంటే... జువ్వున గాలి, తలపైకి ఎత్తి చూస్తే, కనుచూవుమేర కొండ, కిందకు చూస్తే అంతే లోతులో గగుర్పాటుకు గురిచేసే లోయ, దూరాన చిన్నచిన్న గిరిజన గూడలు కనిపిస్తాయి. అవి కొన్ని ఆంధ్రాలో ఉంటే, మరికొన్ని ఒరిస్సా రాష్ట్రానికి చెందినవని స్థానికులు చెప్పారు. అక్కడ 'యూ జంక్షన్' అనే ఓ వ్యూపాయింట్ ఏర్పాటు చేశారు. దాంతో అక్కడ నుంచి లోయ అందాలు తొంగి చూసేలా భలే సౌకర్యంగా ఉంది. ఆ పాయింట్ నుంచి ఎన్నో దృశ్యాలు వీక్షించవచ్చు. ఆ అద్భుత దృశ్యాలను మాటల్లో వర్ణించలేం. అరకు ఘాట్‌రోడ్డు అందాలు చూడాలంటే ఈ సీజన్ సరైన సమయం

బొంగు చికెన్

అరకులో ప్రత్యేకంగా తయారు చేసే బొంగు చికెన్ నోరూరిస్తోంది. కానీ దాని ధర వింటే గూబలు గుయ్యమనాల్సిందే! కిలో చికెన్ ధర రూ.600పై మాటే. వెదురు బొంగులో అల్లం మాసాలతో చికెన్‌ను నానబెట్టి, కట్టెలపై కాల్చి తీస్తారు. అల్లం ఎక్కువగా దట్టించడంతో తిన్నవారు మాత్రం వదిలిపెట్టరు.

విస్టాడోమ్‌లో జర్నీ అదిరింది...

బస్సు, రైలు, విమానం... దేన్లో ప్రయాణం చేసినా కిటికీ పక్కనే కూర్చో వాలనుకుంటాం. అలాంటిది ఓ రైలు బోగీ మొత్తం కిటికీలా ఉంటే, అదే విస్టాడోమ్. దీన్లో కూర్చున్నా, నిల్చున్నా బయటి అందాల్ని చూడటానికి ఎలాంటి ఇబ్బందీ





ఉండదు. ఈ ఏసీ బోగీ పైకప్పు కూడా అద్దాలతోనే ఉంటుంది. అడుగుపెట్టగానే సుతిమెత్తని కార్పెట్తో స్వాగతం పలికే విస్టాడోమ్లో 40 సీట్లుంటాయి. వాటిలో కూర్చొని 180 డిగ్రీల కోణంలో కుర్చీని తిప్పుతూ, ఏ అందాన్నీ మిస్సవకుండా 360 డిగ్రీల్లోనూ వీక్షించవచ్చు.

ఇలా వెళ్లాలి

సమీప విమానాశ్రయం విశాఖపట్టణం. ఈ విమానాశ్రయానికి 112 కిలో మీటర్ల దూరంలో అరకులోయ ఉంది. అలాగే అరకులోయ చేరుకునేందుకు రైలు సౌకర్యం ఉన్నది. విశాఖపట్టణం నుంచి ఏపీ టూరిజం వారి బస్సు సౌకర్యం ఉంది.

బసకు ఏర్పాట్లు...

అరకులోయలో బస అరకులో బస చేయటానికి అన్ని తరగతుల వారికి అనువైన వసతి ఉన్నది. ఇక్కడ బస చేయడానికిశాఖాహార భోజనం కోరుకోనే వారికి ఇక్కడ హరిత హోటల్ ఒక్కటే ఉన్నది.

పెదనాన్నతో ప్రభాస్ మళ్లీ?




ప్రభాస్ నటించిన సినిమాలు ఈ సంవత్సరం రెండు రిలీజ్ కానున్నాయి. ప్రస్తుతం ప్రభాస్ "రన్ రాజా రన్" ఫేమ్ సుజీత్ డైరెక్షన్లో సాహో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. యువీ క్రియేషన్స్ బ్యానర్లో వంశీ, ప్రమోద్‌లు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ మూవీ షూటింగ్ వేగంగా సాగుతోంది. బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం కొత్త షెడ్యూల్ మొదలయింది. ఈ చిత్రాన్ని ఈ ఏడాది ప్రథమార్థంలో రిలీజ్ చేయాలనీ చిత్ర బృందం ఫిక్స్ అయింది. అందుకే దుబాయ్‌లో అనుమతి రాకపోయేసరికి వెంటనే షూటింగ్ హైదరాబాద్‌కి షిఫ్ట్ చేశారు.

ఈ చిత్రం తర్వాతి సినిమాకి కూడా ప్రభాస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గోపీకృష్ణ ఫిలిమ్స్ బ్యానర్లో కృష్ణంరాజు నిర్మించనున్న ఆ సినిమాని జిల్ ఫేమ్ రాధాకృష్ణ దర్శకత్వం వహించనున్నారు. ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరువుకుంటున్న ఈ మూవీ సాహో థియేటర్లోకి రాకముందే సెట్స్ మీదకు వెళ్లనున్నట్లు సమాచారం. దీనిని కూడా నాలుగు నెలల్లో కంప్లీట్ చేసి డిసెంబర్‌లో రిలీజ్ చేయాలనీ కృష్ణంరాజు భావిస్తున్నారు. అనుకున్న ప్రకారం జరిగితే ఈ ఏడాది ప్రభాస్ చిత్రాలు రెండు హంగామా చేయడం ఖాయం!

ఆ అదృష్టశాలి ఎవరు?



ప్రేమలో పావనీ కళ్యాణ్, చంటిగాడు, గుండమ్మగారి మనవడు, లౌలీ.. తాజాగా వైశాఖం చిత్రాలతో దర్శకురాలిగా తనకంటూ ప్రత్యేక ముద్రను ఏర్పరచుకున్న ప్రముఖ దర్శకురాలు బి.జయ తాజాగా 'లక్కీ ఫెలో' పేరుతో మరో లవ్ ఎంటర్‌టైనర్ తీసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జనవరి 11 తన జన్మదినం సందర్భంగా ఆమె మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. అనూహ్య రీతిలో ఒక వ్యక్తిని అదృష్టం వరిస్తే ఎలా ఉంటుంది? అనే ఆసక్తికర అంశానికి వినోదాన్ని పుష్కలంగా జోడించి స్క్రిప్ట్ చేస్తున్నాం. ఓ సినిమా సక్సెస్‌ను శాసించేది స్క్రిప్ట్ మాత్రమే అని నేను భావిస్తాను. అందుకే ప్రి-ప్రొడక్షన్‌కు చాలా ఎక్కువ టైమ్ కేటాయిస్తాను. అపార్ట్‌మెంట్ కల్చర్‌కు అద్దంపడుతూ మానవీయ విలువలతో రూపొందిన 'వైశాఖం' సినిమా నాకు చాలా సంతృప్తినిచ్చింది. పలు రంగాలకు చెందినవారు ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించారు. సందేశం కోసం సినిమా కాకపోయినా.. నా ప్రతి సినిమాలో అంతర్లీనంగా పిసరంతయినా సందేశం ఉండాలని నేను కోరుకుంటాను. 'లక్కీ ఫెలో'లో కూడా సాధారణ మహిళలు పలు సందర్భాలలో ఎదుర్కొనే చిన్న చిన్న సమస్యలను ఎత్తి చూపుతున్నాం. స్క్రిప్ట్ వర్క్ పూర్తయిన వెంటనే క్యాస్టింగ్‌పై దృష్టి పెడతాం. ఈ సినిమా స్క్రిప్ట్ డిమాండ్ దృష్ట్యా అప్ కమింగ్ హీరో, హీరోయిన్స్‌ని తీసుకుంటాం. జూన్‌లో సెట్స్‌కి వెళ్లేలా ప్లాన్ చేస్తున్నాం' అన్నారు. నిర్మాత బి.ఏ.రాజు మాట్లాడుతూ.. 'లక్కీ ఫెలో' టైటిల్‌కి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. జయ డైరెక్షన్‌లో వచ్చిన 'లౌలీ, వైశాఖం' కంటే 'లక్కీ ఫెలో' ఇంకా పెద్ద హిట్ అవుతుంది. హీరో హీరోయిన్లు, టెక్నీషియన్స్ వివరాలు త్వరలో వెల్లడిస్తాం' అన్నారు!

ముచ్చటగా మూడోసారి.. బాలయ్యతో బోయపాటి


నిర్మాతగా సి.కళ్యాణ్‌కి సెకండ్ ఛాన్స్??





నందమూరి బాలకృష్ణతో బోయపాటి శ్రీను రూపొందించిన రెండు సినిమాలూ సూపర్‌హిట్లే. 'సింహా, లెజెండ్' చిత్రాల తర్వాత బాలయ్య-బోయపాటి కాంబినేసన్‌లో వచ్చే మూడో సినిమా అనౌన్స్‌మెంట్ కోసం గత కొంతకాలంగా అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'జైసింహా' విడుదల సందర్భంగా బాలయ్య స్వయంగా బోయపాటి దర్శకత్వంలో ముచ్చటగా మూడో సినిమా చేస్తున్నట్లు ప్రకటించారు. బోయపాటి ప్రస్తుతం రామ్‌చరణ్‌తో ఓ సినిమా చేస్తున్నారు. ఆ సినిమా పూర్తి కాగానే బాలయ్య సినిమా మొదలవుతుంది. కాగా ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశం కూడా 'జైసింహా' చిత్రాన్ని నిర్మించిన సి.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సి.కళ్యాణ్‌కు దక్కే అవకాశం ఉందని సమాచారం. 'జైసింహా' చిత్రాన్ని నిర్మించిన తీరు, పాటించిన నిర్మాణ విలువలు బాలయ్యకు బాగా నచ్చాయని, అందువల్ల ఈ సినిమాను నిర్మించే సువర్ణావకాశం సి.కళ్యాణ్‌ని వరించే అవకాశం ఉందని సమాచారం!


మంజుల మనసుకు నచ్చింది



నటిగా, నిర్మాతగా తనకంటూ ప్రత్యేకమైన పంథాను ఏర్పరుచుకొని ఇప్పుడు దర్శకురాలిగా పరిచయమవుతున్న మల్టీ టాలెంటెడ్ పర్సన్ మంజుల ఘట్టమనేని. సూపర్ స్టార్ కృష్ణ కుమార్తె, సూపర్ స్టార్ మహేష్ బాబు అక్క అయినప్పటికీ తండ్రి, తమ్ముడి స్టార్ డమ్‌ల ఆసరాగా చేసుకొని కాక స్వయంకృషితో ఎదిగిన మహిళ మంజుల ఘట్టమనేని. నటిగా "షో" సినిమాతో ఆశ్చర్యపరిచిన మంజుల నిర్మాతగా "పోకిరి" చిత్రంతో సరికొత్త రికార్డులు సృష్టించారు. ఇప్పుడు దర్శకురాలిగా "మనసుకు నచ్చింది" అనే చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు.

ఆనంది ఆర్ట్ క్రియేషన్స్-ఇందిరా ప్రొడక్షన్స్ పతాకాలపై సంజయ్ స్వరూప్-పి.కిరణ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "మనసుకు నచ్చింది". సందీప్ కిషన్-అమైరా దస్తూర్ జంటగా నటించిన ఈ చిత్రం ట్రైలర్‌ను సూపర్ స్టార్ మహేష్ బాబు ఫేస్ బుక్ / ట్విట్టర్ ద్వారా విడుదల చేశారు. అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి మంచి స్పందన సంపాదించుకొన్న "మనసుకు నచ్చింది" చిత్రం జనవరి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

హిందీ అర్జున్‌రెడ్డిగా వరుణ్ ధావన్



ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు డేవిడ్ ధావన్ తనయుడు వరుణ్ ధావన్ 'అర్జున్‌రెడ్డి' హిందీ రీమేక్‌లో నటించనున్నాడు. తెలుగులో విజయ్ దేవరకొండ నటించిన 'అర్జున్‌రెడ్డి' అసాధారణ విజయం సాధించడం తెలిసిందే. ప్రముఖ తమిళ కథానాయకుడు విక్రమ్ తనయుడుతో ఈ చిత్రాన్ని రీమేక్ చేస్తుండడం తెలిసిందే. అత్యంత విభిన్నమైన చిత్రాలు రూపొందించే బాల ఈ చిత్రాన్ని తమిళంలో తీస్తున్నారు.

టిక్ టిక్ టిక్



జయం రవి, నివేదా పేతురాజ్ హీరో హీరోయిన్లుగా చదలవాడ బ్రదర్స్ సమర్పణలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలింస్ బ్యానర్‌పై శక్తి సౌందర్ రాజన్ దర్శకత్వంలో పద్మావతి చదలవాడ నిర్మాతగా వస్తోన్న చిత్రం 'టిక్ టిక్ టిక్'. ఇండియన్ సినిమా చరిత్రలో తొలి అంతరిక్ష సినిమాగా ఈ సినిమా తెరకెక్కడం విశేషం. ఈ సినిమా టీజర్‌ను యంగ్ హీరో అడివి శేష్ విడుదల చేశారు. సినిమా త్వరలోనే తెలుగు, తమిళంలో గ్రాండ్ లెవల్లో రిలీజ్ అవుతుంది. ఈ టీజర్‌కి ట్రిమెండస్ రెస్పాన్స్ వస్తోంది. జయం రవి, నివేదా పేతురాజ్, జయప్రకాష్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: డి.ఇమ్మాన్, పాటలు: వెన్నెలకంటి, రాకేందు మౌళి, మాటలు: రాజేష్ ఎ.మూర్తి, కెమెరా: వెంకటేష్, ఎడిటర్: ప్రదీప్, ఆర్ట్: మూర్తి.

కొత్త పుంతలు తొక్కుతున్నారు



రాధా మీడియా బ్యానర్‌పై శ్రీమతి స్వప్న కొమండూరి సమర్పించు ఎ టు ఎ, "అమీర్‌పేట్ అమెరికా" ఈ చిత్రం యాప్ తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ విడుదల చేశారు. అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకుంటూ ప్రచారం పరంగా కొత్త పుంతలు తొక్కుతున్న 'అమీర్‌పేట్ టు అమెరికా' మంచి విజయం సాధించాలని తలసాని అన్నారు. బ్రహ్మానందం, మణిచందన, సమ్మెట గాంధీ, రజని, వేణుగోపాల్, వేణుమాధవ్, వారిజ, తేజస్, పల్లవి దొర, వంశీ కోడూరి, మేఘనా లోకేష్, వంశీకృష్ణ, సాషా సింగ్, వైవా హర్ష ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

శర్మ వెర్సస్ శెట్టి



మన ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో 'అనుష్క' అనే పేరు 'మాంచి' రైజింగ్‌లో ఉంది. అనుష్క శెట్టి, అనుష్క శర్మ.. ఇద్దరూ ఒక రేంజ్‌లో చెలరేగిపోతున్నారు. అనుష్కశర్మ ఇటీవల పెళ్లి చేసుకోగా.. అనుష్క శెట్టి కూడా త్వరలో పెళ్లి పీటలెక్కేందుకు ప్లాన్ చేసుకుంటోంది. పేరు పరంగా, పాపులారిటీపరంగా పోలికలు కలిగిన 'అనుష్క ద్వయం' తాజాగా నటిస్తున్న చిత్రాలు ఒకే తరహాలో ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అనుష్క శెట్టి నటిస్తున్న 'భాగమతి' తరహాలోనే అనుష్కశర్మ నటిస్తున్న 'పరి' కూడా ప్రేక్షకులకు భయంతో కూడిన వినోదాన్ని అందించనుండడం గమనార్హం. 'పరి' చిత్రానికి అనుష్కశర్మ హీరోయిన్ మాత్రమే కాదు.. నిర్మాత కూడా. పెళ్లి హడావిడిలో పడిపోవడంలో కొంచెం ఆలశ్యమైంది గానీ.. లేకపోతే 'పరి' చిత్రం కూడా జనవరిలోనే విడుదలై ఉండేది. నిర్మాతగా అనుష్కశర్మకు 'పరి' మొదటి చిత్రం కాదు. ఇంతకుముందు ఈ అమ్మడు 'ఎన్.హెచ్10, ఫిల్లౌరి' చిత్రాలను నిర్మించింది. మరి అనుష్కశర్మ బాటలో మన అనుష్కశెట్టి కూడా నిర్మాణరంగంలోకి దిగుతుందేమో చూడాలి!



ఏవండోయ్ నానీగారు అంటున్న రకుల్



మిడిల్ క్లాస్ అబ్బాయి సినిమాలో 'ఏవండోయ్ నానీగారు' అంటూ నానీతో సాయి పల్లవి ఆడిపాడడం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఈ పల్లవిని రకుల్‌ప్రీత్‌సింగ్ అందుకోనున్నది. రాజమౌళి కోసం 'ఈగ' చిత్రంలో నటించిన సమంతను మినహాయిస్తే.. ఇప్పటివరకు నానీ సరసన పేరున్న హీరోయిన్స్ ఎవరూ నటించలేదు. కాకపోతే అను ఇమ్మాన్యుయేల్ వంటివారు నానీతో నటించాక పేరు తెచ్చుకొని పెద్ద హీరోయిన్స్ జాబితాలో చేరిపోయారు. అయితే తొలిసారిగా నానీతో జత కడుతున్న క్రేజీ హీరోయిన్ రకుల్ కానుంది. నాగార్జున-నాని కాంబినేషన్‌లో శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో నానీకి జంటగా రకుల్ ఎంపికైందని సమాచారం అందుతోంది!



ఆఫీసులో తేన్పులు నిషేధం

- ఉద్యోగులను ఆదేశించిన ఎస్బీఐ
- వినియోగదారులకు, సహోద్యోగులకు చిరాకు తెప్పిస్తున్నాయని వ్యాఖ్య
- కొత్త సర్క్యులర్‌లో ఆఫీస్ ప్రవర్తన గురించి ప్రస్తావన
- టీ షర్టులు, జీన్స్, స్పోర్ట్స్ షుస్ కూడా నిషేధం

ముంబయి : ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసులో ఉద్యోగుల ప్రవర్తన, అలవాట్ల గురించి కొత్త ఆదేశాలు జారీ చేసింది. ఇందులో ఆఫీసులో పెద్దగా త్రేన్పడాన్ని నిషేధించింది. ముఖ్యంగా సమావేశాలు జరుగుతున్నప్పుడు, అత్యవసర పనుల్లో ఉన్నప్పుడు త్రేన్పకూడదని ఆదేశించింది. ఇలా చేయడం వల్ల వినియోగదారులకు, సహోద్యోగులకు చిరాకు కలిగి, పని మీద దృష్టి సారించలేకపోతున్నారని సర్క్యులర్‌లో వ్యాఖ్యానించింది. ఫ్రంట్ ఆఫీస్‌లో పని చేసే వారు, ఒకే గదిలో ఇతర ఉద్యోగుల మధ్య పని చేసేవారు, కస్టమర్ కేర్ డెస్క్‌లో పని చేసేవారు గట్టిగా త్రేన్పడం అమర్యాదకర చర్య. అజీర్తి వంటి కారణాలతో త్రేన్పులు వస్తుంటాయి. ఎక్కువ శబ్దంతో మాటిమాటికి త్రేన్పడం వల్ల ఇతర ఉద్యోగులకు ఇబ్బందిగా ఉంటుందని ఎస్బీఐ గ్రహించి ఈ ఆదేశాలు తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. దీనితో పాటు టీ షర్టులు, జీన్స్, స్పోర్ట్స్ షూస్ వేసుకురావడంపై కూడా ఎస్బీఐ నిషేధం విధించింది. 13 వేల దేశీయశాఖల్లో, 190 అంతర్జాతీయ శాఖల్లోని దాదాపు 2,68,705 ఉద్యోగులకు ఈ ఆదేశాలను ఎస్బీఐ జారీచేసింది. అలాగే అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో పని చేసే సీనియర్ పురుష ఉద్యోగులు, కస్టమర్లను కలిసినప్పుడు సెమీ ఫార్మల్ ధరించి, టై కట్టుకోవాలని సూచించింది. సీనియర్ మహిళా ఉద్యోగులు ఫార్మల్ భారతీయ వస్త్రధారణలో గానీ, ఫార్మల్ పాశ్చాత్య వస్త్రధారణలో గానీ ఉండాలని పేర్కొంది.

ఈ రైల్వే స్టేషన్ మొత్తం మహిళల అధీనంలోనే

- లిమ్కా బుక్‌లో 'మాతుంగా స్టేషన్'
- స్టేషన్‌లో ఉద్యోగులందరూ మహిళలే
- ఫలించిన జనరల్ మేనేజర్ డీకే శర్మ కృషి
- మొత్తం 41 మంది మహిళా ఉద్యోగులతో దేశంలోనే రికార్డు



ముంబయి : ముంబయిలోని మాతుంగా రైల్వే స్టేషన్ రికార్డులకెక్కింది. దేశం మొత్తం మీద పూర్తిగా మహిళలతో నిర్వహిస్తున్న తొలి రైల్వే స్టేషన్‌గా ఘనత సాధించింది. మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తున్న ఈ రైల్వే స్టేషన్‌లో అన్ని విభాగాల్లోనూ మహిళలే పని చేస్తుండడం విశేషం. మొత్తం 41 మంది మహిళా ఉద్యోగులతో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లో చోటు దక్కించుకుంది. మటుంగా రైల్వే స్టేషన్ ఈ ఘనత సాధించడం వెనుక సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ డీకే శర్మ కృషి ఎంతగానో ఉంది. మహిళా సాధికారతే లక్ష్యంగా ఈ స్టేషన్‌లో ఉద్యోగులందరూ మహిళలే ఉండేలా చూసుకున్నారు. స్టేషన్ మేనేజర్ నుంచి టికెట్ జీఆర్పీ పోలీసుల వరకు అందరూ మహిళలనే నియమించారు. ప్రస్తుతం ఈ స్టేషన్‌లో అన్ని విభాగాల్లో కలిపి 41 మంది మహిళా ఉద్యోగులు ఉన్నారు. స్టేషన్ మేనేజర్ మమత కులకర్ణి ఆధ్వర్యంలో వారంతా పని చేస్తున్నారు. ఓ స్టేషన్‌లో ఇంత మంది మహిళలు పని చేయడం, స్టేషన్ మొత్తం మహిళల అధీనంలో ఉండడం భారతీయ రైల్వేలో ఇదే తొలిసారి. మహిళలను నియమించిన ఆరు నెలల్లోనే లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కడం ఆనందంగా ఉందని డీకే శర్మ ఆనందం వ్యక్తం చేశారు. మహిళలను వ్యక్తిగతంగా, వృత్తిరంగా ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు.

అందరి ముందు నిద్రపోయిన కర్నాటక సీఎం సిద్ధరామయ్య!



బెంగళూరు : ఓ కార్యక్రమానికి హాజరైన కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య అందరూ చూస్తుండగానే నిద్రపోయారు. ఆయన నిద్రపోతుండగా తీసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్లు సిద్ధరామయ్య తీరుపై జోకులు వేసుకుంటున్నారు. 'ఎక్కడైనా సరే ఎప్పుడైనా సరే', 'సిద్ధ రామయ్య! దయ చేసి తొందరగా నిద్ర లేవండి', 'పని చేసేటప్పుడు నిద్ర పోకూడదు' అంటూ ఇలా రకరాలుగా సెటైర్లు వేస్తున్నారు. మడికేరిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సిద్ధరామయ్య ఇలా నిద్రపోయారు. ఆయన ఇలా గతంలోనూ అందరి ముందు నిద్రపోయిన సందర్భాలు ఉన్నాయి.

మీరు హిందువైతే నాకు ఓటు వేయండి



బిజెపి మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు

జైపూర్ : 'మీరు హిందువైతే నాకు.. ముస్లిం అయితే కాంగ్రెస్‌కు ఓటు వేయండి' అని రాజస్థాన్ మంత్రి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. రాజస్థాన్‌లోని అల్వార్ లోక్‌సభ అభ్యర్థి, భారతీయ జనతా పార్టీ మంత్రి జస్వంత్ యాదవ్ అల్వార్ లోక్‌సభ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా జిల్లాలోని దుఫేడా గ్రామానికి వచ్చారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, 'మీరు హిందువులు అయితే నాకు ఓటు వేయండి, ముస్లింలు అయితే కాంగ్రెస్‌కు ఓటు వేయండి' అని అంటున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మేము మీరు చేసిన అభివృద్ధి పనులను చూసి ఓటు వేశాం కానీ మీరు హిందువని, భారతీయ జనతా పార్టీ హిందూ పార్టీ అని వేయలేదని ప్రజలు ఆయనకు సమాధానం తెలుపుతున్నట్లు కూడా ఆ వీడియోలో స్పష్టంగా వినిపిస్తోంది. మరొక వీడియోలో నామినేషన్ వేసే రోజు వీలైనన్ని ఎక్కువ వాహనాలతో కార్యాలయానికి రావాలని, వాటికి అన్నింటికి మంత్రి గారే డబ్బులు చెల్లిస్తారని ఆయన అనుచరులు చెబుతున్నట్లు ఉంది. అయితే, వీటిపై స్పందించిన మంత్రి ఆ వీడియోలు కాంగ్రెస్ చేసిన కుట్ర అని ఆరోపించారు. ప్రధాని మోడీపి నేను అత్యుత్తమ ప్రధాని అని పేర్కొంటే, దానిని మోడీ అవినీతిపరుడైన ప్రధానిగా పేర్కొన్నట్లు కాంగ్రెస్ వారు వక్రీకరించారని తెలిపారు. మేవాత్ ప్రాంతంలో తనకు లభిస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్ నీచ రాజకీయాలకు పాల్పడుతోందని మంత్రి ఆరోపించారు. బిజెపి నాయకులు ఎన్నికల్లో కులాలు, మతాలను అడ్డు పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ఆ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జిల్లా రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. దానితో పాటు మంత్రి మాట్లాడిన వీడియోలను కూడా అందించారు.

ఆమె అంటే నాకు ఇష్టమే... కానీ బరిలోకి దిగితే...: ట్రంప్



వాషింగ్టన్ : ప్రముఖ అమెరికన్ టెలివిజన్ సెలబ్రిటీ ఓప్రా విన్‌ఫ్రే ఆ దేశ అధ్యక్ష పదవికి పోటీ చేయబోతున్నారని ఆమె సన్నిహిత మిత్రులు చేసిన ప్రకటన ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆమె కచ్చితంగా అధ్యక్ష పదవికి జరగబోయే ఎన్నికల్లో నిలబడతారని, గెలుపొందుతారని వారు అన్నారు. ఈ వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో స్పందించారు. ఓప్రాను వ్యక్తిగతంగా తాను ఎంతగానో ఇష్టపడతానని, అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికల్లో ఆమె నిలబడతారని తాను భావించడం లేదని ఆయన చెప్పారు. ఆమె తనకు సన్నిహితురాలు కూడా అని, గతంతో ఓసారి ఆమె నిర్వహించిన కార్యక్రమంలో తాను కూడా పాల్గొన్నానని తెలిపారు. ఒకవేళ నిజంగానే ఆమె ఎన్నికల బరిలోకి దిగితే కచ్చితంగా ఆమెను ఓడిస్తానని అన్నారు. ఆమె ఎన్నికల బరిలోకి దిగుతుందని తాను భావించడం లేదని చెప్పారు.

బాలీవుడ్ శృంగార తారకు పారిస్ కోర్టు షాక్!



- అపార్ట్‌మెంట్‌కు రెంట్ చెల్లించని మల్లిక
- కోర్టుకెక్కిన ఇంటి ఓనర్
- ఇల్లు ఖాళీ చేయాలని కోర్టు ఆదేశం

పారిస్ : బాలీవుడ్ శృంగార తార మల్లికా షెరావత్‌ను అపార్ట్‌మెంట్ వదిలేసి వెళ్లిపోవాలని ప్యారిస్ కోర్టు ఆదేశించింది. ఇంటి యజమానికి రెంట్ చెల్లించపోవడంతో కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 14న కోర్టు ఇచ్చిన తీర్పు వివరాలను ఏఎఫ్పీ న్యూస్ ఏజెన్సీ మంగళవారం సేకరించింది. ఇందులో షెరావత్, ఆమె భర్త ఇంటి ఓనర్‌కు రెంట్ రూపంలో 78,787 యూరోలను చెల్లించడమే కాక ఖర్చులను కూడా చెల్లించాలని ఆదేశించినట్టు ఉంది. 2017 జనవరి 1 నుంచి వీరిద్దరూ ప్యారిస్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌ను రెంట్‌కు తీసుకున్నారు. నెలకు 6,054 యూరోల రెంట్ వీరు చెల్లించాల్సి ఉంది. అయితే, వీరు కేవలం 2,715 యూరోలను సింగిల్ టైమ్‌లో చెల్లించారని, ఆ తరువాత రెంట్ కట్టడం మానేశారని ఆరోపిస్తూ అపార్ట్‌మెంట్ ఓనర్ కోర్టుకెక్కాడు. నవంబర్ 14న కోర్టు విచారణ సమయంలో మల్లికా షెరావత్ తరఫు లాయర్ వాదిస్తూ, ప్రస్తుతం వీరు ఆర్థికంగా కొంచెం ఇబ్బందుల్లో ఉన్నారని కోర్టుకు తెలిపారు. ఇదే సమయంలో, ఓనర్ తరఫు లాయర్ వాదిస్తూ వీరు రెంట్ కట్టలేకపోయినా, భారీ మొత్తంలోనే సంపాదిస్తున్నారని అన్నారు. అనంతరం, డిసెంబర్ 14న కోర్టు తుది తీర్పు వెలువరించింది. సిరిల్లీ ఆక్సెన్‌ఫాన్స్ అనే ఫ్రెంచ్ వ్యక్తిని పెళ్లాడిన మల్లిక ఆ తరువాత ఫ్రాన్స్‌లోనే కాపురం పెట్టింది. మరో వైపు, ఈ వార్తలపై మల్లిక స్పందించింది. పారిస్‌లో తనకు సొంత అపార్ట్‌మెంట్ కానీ, రెంటెడ్ అపార్ట్ మెంట్ కానీ లేదని ట్వీట్ చేసింది. అలాంటప్పుడు తాను అపార్ట్‌మెంట్‌ను ఖాళీ చేసే ప్రశ్నే తలెత్తదని చెప్పింది. తనకు పారిస్‌లో అపార్ట్‌మెంట్ ఉందని మీడి యాలోని కొందరు భావిస్తున్నారని, అది నిజం కాదని తెలిపింది. ఎవరైనా తనకు అపార్ట్‌మెంట్‌ను డొనేట్ చేసి ఉన్నట్లైతే వారి అడ్రస్‌ను పంపాలని సెటైర్ వేసింది.

దురదృష్టవశాత్తూ నా సినిమాకు కాపీయే



పారిస్ : కత్తి మహేష్ ఆరోపణలు నిజమయ్యాయి. త్రివిక్రమ్, పవన్ కల్యాణ్ తాజా సినిమా 'అజ్ఞాతవాసి' తన సినిమాకు కాపీయేనని ఫ్రెంచ్ చిత్రం 'లార్గో వించ్' దర్శకుడు జెరోమ్ సాలీ వ్యాఖ్యానించారు. మంగళవారం రాత్రి లీ బ్రాడీలోని మెట్రో 4 థియేటర్ లో 7.45 గంటల షోను చూసిన ఆయన తన ట్విట్టర్ ఖాతాలో స్పందించారు. తాను సినిమాను చూశానని, ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చిందని చెప్పారు. ఈ సినిమా తనకు కూడా నచ్చిందని, అయితే, దురదృష్టవశాత్తూ ఈ సినిమా కథ, తన చిత్ర కథకు చాలా దగ్గరగా ఉందని చెప్పారు. కాగా, ఈ చిత్రం 'లార్గో వించ్' చిత్రానికి కాపీ అని గతంలోనే కత్తి మహేష్ కామెంట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం కథపై తమకు స్పష్టత ఇవ్వాలని 'లార్గో వించ్' భారత హక్కులను సొంతం చేసుకున్న టీ-సీరీస్ నుంచి 'అజ్ఞాతవాసి' నిర్మాతలకు నోటీసులు కూడా అందాయి. ఇక జెరోమ్ సాలీ ట్వీట్‌ను చూసిన వారు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు.

డిపాజిట్ చేస్తారా... జైలుకు వెళతారా?

జేపీ గ్రూప్‌కు సుప్రీం కోర్టు హెచ్చరికలు

న్యూఢిల్లీ : నోయిడాకు చెందిన ప్రముఖ కన్‌స్ట్రక్షన్ సంస్థ జేపీ గ్రూప్‌ను సుప్రీం కోర్టు బుధవారం మరోసారి హెచ్చరించింది. డబ్బులు తీసుకుని ఇళ్లు అప్పగించలేదని ఈ సంస్థపై ఆరోపణలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొనుగోలుదారులకు రీఫండ్ చేసేందుకు రూ. 2000 కోట్లను రిజిస్ట్రీలో జమ చేయాలని గతంలో సుప్రీం కోర్టు ఆదేశించింది. ఇందులో ఇప్పటి వరకు ఆ సంస్థ రూ. 425 కోట్లు మాత్రమే డిపాజిట్ చేసింది. మరో రూ. 125 కోట్లు జనవరి 25లోగా జమచేయాలని డిసెంబర్‌లో న్యాయస్థానం ఆదేశించింది. దీనిపై బుధవారం విచారణ జరగగా డిపాజిట్ విషయాన్ని కోర్టు గుర్తు చేసింది. నగదు జమ చేస్తారా లేదా తిహార్ జైలుకు వెళతారా అని హెచ్చరించింది. అంతే కాకుండా ప్రస్తుతం ఆ సంస్థ చేపడుతున్న హౌసింగ్ ప్రాజెక్టుల వివరాలను న్యాయస్థానానికి సమర్పించాలని సూచించింది. దేశవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారో వివరాలు అందజేయాలని స్పష్టం చేసింది. ఇప్పటికే జేపీ గ్రూప్ డైరెక్టర్లు తమ వ్యక్తిగత, కుటుంబ సభ్యుల ఆస్తులను విక్రయించకూడదని సుప్రీం కోర్టు గతంలో ఆదేశించిన విషయం తెలిసిందే. ఒకవేళ అలా చేస్తే వారి ఆస్తులను జప్తు చేస్తామని కోర్టు హెచ్చరించింది.

నేనేమైనా దేశ రహస్యాలను ఇండియాకు అమ్మానా?

- నవాజ్ షరీఫ్‌పై నిప్పులు చెరిగిన ఇమ్రాన్ ఖాన్
- మూడో పెళ్లికి సిద్ధమైన ఇమ్రాన్
- విమర్శనాత్మక కథనాలు రాస్తున్న షరీఫ్ మీడియా
- షరీఫ్‌పై మండిపడ్డ ఇమ్రాన్




ఇస్లామాబాద్ : బుస్రా మనేకా అనే మహిళను మూడో పెళ్లి చేసుకోవడానికి సిద్ధమైన తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పాకిస్తాన్ అధినేత ఇమ్రాన్ ఖాన్‌పై అక్కడి మీడియా విమర్శనాత్మక కథనాలు రాస్తుండడంపై ఆయన మండిపడ్డారు. తానేమైనా ఇండియాకు దేశ రహస్యాలను అమ్మానా? లేక దేశ సంపదను మనీ లాండరింగ్ ద్వారా తరలించి మీడియా సంస్థను నెలకొల్పానా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌పై ఆయన నిప్పులు చెరిగారు. షరీఫ్‌కు చెందిన ఓ ప్రైవేట్ మీడియా సంస్థ ఇమ్రాన్‌ను టార్గెట్ చేస్తూ పలు కథనాలను ప్రసారం చేస్తున్న నేపథ్యంలో, ఆయన స్పందించారు. తనకు తన పిల్లలు, బుస్రా బేగమ్‌కు చెందిన కుటుంబం చాలా ముఖ్యమని ఇమ్రాన్ ట్వీట్ చేశారు. నవాజ్ షరీఫ్, మీర్ షకీల్ ఉర్ రహ్మాన్‌లకు చెందిన మీడియా రాసే పిచ్చి కూతలను తాను పట్టించుకోనని ఆయన చెప్పారు. జియో టెలివిజన్ నెట్‌వర్క్ రహ్మాన్‌కు చెందినది. నవాజ్, రహ్మాన్‌ల మీడియా తప్పుడు వార్తలతో తాను మరింత బలపడ్డానని, వారిపై పోరాటానికి మరింత బలవంతంగా తయారయ్యానని ఇమ్రాన్ అన్నారు. గత 40 ఏళ్లుగా నవాజ్ షరీఫ్ తనకు తెలుసని, ఆయన అనైతిక జీవితం ఏమిటో తనకు బాగా తెలుసని చెప్పారు. అయితే, ఆ విషయాలను వెల్లడించి, తన స్థాయిని తగ్గించుకోలేనని తెలిపారు. తాను ఏ బ్యాంకును దోచుకోలేదని, దేశ సంపదను కొల్లగొట్టలేదని, ఇండియాకు రహస్యాలను వెల్లడించలేదని, అయినా కూడా తాను ఏదో పెద్ద నేరం చేసినట్టుగా చూపెడుతున్నారని ఇమ్రాన్ మండిపడ్డారు. కేవలం పెళ్లి చేసుకోవాలనుకుంటున్నానని చెప్పారు. పనామా పేపర్లలో ఆరోపణలు ఎదుర్కొన్న నవాజ్ కుటుంబ సభ్యులు అవినీతి కేసులను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఇదే కారణంగా షరీఫ్ ప్రధాని పదవిని కూడా కోల్పోయారు.

'పద్మావత్' చిత్రానికి 300 కత్తిరింపుల వార్తల్లో వాస్తవం లేదు

ముంబయి : నిరసనలు, ఆందోళనలను ఎదుర్కొని పేరులో చిన్న మార్పుతో ఎట్టకేలకు విడుదల కాబోతున్న 'పద్మావత్' చిత్రంలో సీబీఎఫ్సీ 300 కత్తిరింపులు చేసిందంటూ వచ్చిన వార్తలను చైర్మన్ ప్రసూన్ జోషీ ఖండించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాజపుత్రులు, చరిత్రకారుల సలహా కమిటీ మేరకు తాము ఐదు చిన్న సవరణలు మాత్రమే చేసినట్లు ప్రసూన్ తెలియజేశారు. సమాజ మనోభావాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన విధంగా సినిమాను ఎడిట్ చేసినట్లు తెలిపారు. మీడియాలో వస్తున్న 300 కత్తిరింపుల కథనాలు అవాస్తవమని ప్రసూన్ జోషీ స్పష్టం చేశారు. ఇలాంటి వార్తలు ప్రచారం చేసి సీబీఎఫ్సీ పరువు తీయవద్దని ఆయన కోరారు. ఈ నెల 25న ఈ చిత్రం విడుదల కానుంది. మరో వైపు సినిమా విడుదలను ఎలాగైనా అడ్డుకుంటామని, పెట్రోలు పట్టుకుని మరీ నిరసనలు, ఆందోళనలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కర్ని సేన ప్రకటించిన సంగతి తెలిసిందే.

జయలలిత పేరును నోబెల్ బహుమతికి సిఫారసు చేయాలి : తమిళనాడు డిప్యూటీ స్పీకర్

- ఆడశిశువుల హత్యల నివారణకు పథకం ప్రవేశపెట్టిన మాజీ సీఎం
- 1992లో 'క్రేడిల్ బేబీ స్కీమ్' ప్రవేశపెట్టిన జయలలిత
- మదర్ థెరెసా ప్రశంసలు అందుకున్న పథకమన్న డిప్యూటీ స్పీకర్



చెన్నై : తమిళనాడు దివంగత మాజీ సీఎం జయలలిత పేరును నోబెల్ బహుమతికి సిఫారసు చేయాలని అన్నాడీఎంకే సీనియర్ నేత, తమిళనాడు డిప్యూటీ స్పీకర్ వి. జయరామన్ అన్నారు. తమిళనాడు అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే తీర్మానంపై మాట్లాడుతూ ఆయన ఈ సూచనలు చేశారు. 1992లో జయలలిత ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆడశిశువుల హత్యల నివారణ కోసం 'తొట్టిల్ కుళందైగళ్ తిట్టం (క్రేడిల్ బేబీ స్కీమ్)'ను జయలలిత ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా అప్పుడే పుట్టిన ఆడశిశువులను వారి పెంపకం కోసం వారి తల్లులు వివరాలేమీ చెప్పకుండా ప్రభుత్వానికి అప్పగించవచ్చు. మొదట సేలం పట్టణంలో ప్రారంభించిన ఈ పథకాన్ని ఆ తరువాత రాష్ట్రం మొత్తానికి ఈ పథకాన్ని విస్తరించారు. దీనితో అక్కడి లింగ నిష్పత్తిలో గణనీయ పెరుగుదల కనిపించిందని జయరామన్ పేర్కొన్నారు. అంతే కాకుండా, ఈ పథకాన్ని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరెసా కూడా ప్రశంసించినట్లు ఆయన చెప్పారు.

గోల్డెన్ గ్లోబ్స్ అవార్డుల వేడుకల్లో కుర్చీల గోల

- హాలీవుడ్‌లో చర్చనీయం
- స్టీవెన్ స్పీల్‌బర్గ్ దగ్గర కూర్చునేందుకు పోటీపడ్డ నటీమణులు
- టాక్ షోలో వెల్లడించిన మెరిల్ స్ట్రీప్
- క్షమాపణలు తెలిపిన మరియా కేరీ



లాస్ ఏంజెలిస్ : ప్రతిష్ఠాత్మక గోల్డెన్ గ్లోబ్స్ అవార్డుల వేడుకలో కుర్చీల కోసం చిన్న గొడవ జరిగినట్టు తెలుస్తోంది. ఈ గొడవ హాలీవుడ్ సీనియర్ నటీమణి మెరిల్ స్ట్రీప్, పాప్ సింగర్ మరియా కేరీ మధ్య జరిగింది. అవార్డు వేడుకల అనంతరం జిమ్మీ కెమ్మెల్ లైవ్ షోలో పాల్గొన్న మెరిల్ ఈ విషయం గురించిన సంగతులను బయట పెట్టింది. అందులో భాగంగా మరియా కేరీని అసభ్యంగా సంబోధించడం ఇప్పుడు హాలీవుడ్‌లో చర్చనీయంగా మారింది. మరియా కేరీ, మెరిల్ స్ట్రీప్ సీటును ఆక్రమించడంపై జిమ్మీ అడగగానే మెరిల్ తనదైన శైలిలో సమాధానం చెప్పింది. స్టీవెన్ స్పీల్‌బర్గ్ దగ్గర కూర్చునేందుకు ఆమె అలా చేసిందంటూ కొన్ని తప్పుడు పదాలను కూడా వాడింది. ఈ వీడియోను జిమ్మీ తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశాడు. అయితే, అనుకోకుండా కూర్చున్నందుకు మరియా, మెరిల్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు కూడా చెప్పినట్లు తెలుస్తోంది. అంతే కాదు. ట్విట్టర్‌లో కూడా ఆమె క్షమాపణలు తెలిపింది. విశ్రాంతి సమయంలో తాను బయటికి వెళ్లానని, అప్పుడు ఒక్కసారిగా కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎక్కడి వాళ్లు అక్కడే కూర్చోవాలని చెప్పారని, అందుకే ఖాళీగా ఉన్న మెరిల్ సీట్లో కూర్చున్నట్లు మరియా చెప్పింది. ఆ సమయంలో అక్కడ మెరిల్ లేకపోవడం, తరువాత కాసేపటికి అక్కడికి రావడంతో చిన్న చర్చ జరిగినట్లు సమాచారం.

పొలిటీషియన్ లాయర్లకు బార్ కౌన్సిల్ షాక్

న్యూఢిల్లీ : ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా లేదా కార్పొరేటర్‌లుగా ఉంటూ లాయర్ వృత్తిని కొనసాగిస్తున్న రాజకీయ నాయకులకు మంగళవారం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నోటీసులు జారీ చేసింది. చట్ట సభలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారిని న్యాయవాద వృత్తి చేపట్టకుండా బార్ కౌన్సిల్ ఎందుకు డీబార్ చేయకూడదో చెప్పాలని నోటీసుల్లో పేర్కొంది. వారం రోజుల్లోగా సమాధానాలను ఇవ్వాలాపి కౌన్సిల్ గడువు ఇచ్చింది. ఈ విషయంపై నియుక్తులైన ముగ్గురు నిపుణుల కమిటీ దేశవ్యాప్తంగా 500 మందికి పైగా పొలిటీషియన్ లాయర్లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఒకవేళ రాజకీయ నాయకులకు లాయర్లుగా కొనసాగే అర్హత లేదనే నిర్ణయం వెలువడితే, వారందరూ నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపణలకు దిగకుండా ఉండేందుకు ముందస్తుగా నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) లీడర్, లాయర్ అశ్విని ఉపాధ్యాయ పొలిటీషియన్ లాయర్లను డిబార్ చేయాలంటూ గతంలో భారతీయ ప్రధాన న్యాయమూర్తి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్‌లకు లేఖ రాశారు. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును లేఖలో ఉదహరించిన అశ్విని ప్రభుత్వం నుంచి వేతనం అందుకుంటున్న ఓ వ్యక్తి లేదా సంస్థ లేదా కార్పొరేషన్ ఓ కోర్టులో న్యాయవాదిగా వాదించలేరని పేర్కొన్నారు. కాగా, రాజకీయ నాయకులు న్యాయవాద వృత్తి కొనసాగించాలా? వద్దా? అనే విషయంపై బార్ కౌన్సిల్ ఈ నెల 22న తుది విచారణ జరపనుంది.

కలసి బతికిన మేము.. కలిసే చనిపోవాలనుకుంటున్నాం

- కారుణ్య మరణానికి అనుమతివ్వమంటూ రాష్ట్రపతికి దంపతుల లేఖ
- ఒకరు చనిపోతే మరొకరం బతకలేం
- కారుణ్య మరణం ప్రసాదించండి
- చనిపోయే హక్కును కూడా రాజ్యాంగం కల్పించింది



ముంబయి : మూడు ముళ్ల బంధంతో ఏకమైన వీరిద్దరూ తమ మధ్య మూడో వ్యక్తి వద్దనుకున్నారు. తమ అన్యోన్య దాంపత్యానికి ఎవరూ అడ్డు కాకూడదని భావించారు. తుది శ్వాస వరకు తోడు నీడగా బతకాలని నిర్ణయించారు. ఇప్పుడు కలసి చనిపోవాలని కోరుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే, ముంబయిలో నివాసం ఉంటున్న నారాయణ్ (86) మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో 30 ఏళ్ల పాటు విధులను నిర్వహించి, ఉద్యోగ విరమణ చేశారు. అతని భార్య ఐరావతి (79) ఓ ప్రముఖ విద్యా సంస్థలో ప్రిన్సిపల్‌గా పని చేశారు. పెళ్లి చేసుకున్న తరువాత పిల్లలు వద్దనుకున్నారు వీరు. ముసలితనంలో మరొకరిపై ఆధారపడకూడదనే ఉద్దేశంతోనే వీరు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు జీవితం చరమాంకంలోకి వచ్చేశారు. దీంతో, అనారోగ్య కారణాలతో ఇద్దరిలో ఎవరైనా ముందే చనిపోతే, ఇంకొకరు ఒంటరిగా మిగిలిపోవాల్సి వస్తుందనే ఆవేదనలో ఉన్నారు. అంతే కాదు, తాము సమాజానికి ఇబ్బందిగా మారకూడదని భావిస్తున్నారు. దీంతో, తామిద్దరం కలసి చనిపోయేందుకు, కారుణ్య మరణానికి అనుమతించాలని అభ్యర్థిస్తూ రాష్ట్రపతికి లేఖ రాశారు. ఏ వ్యక్తి అయినా అనారోగ్యం కారణంగా బతకడానికి ఇబ్బంది పడుతుంటే కారుణ్య మరణానికి కొన్ని దేశాలలో అనుమతిస్తున్నప్పటికీ, మన దేశంలో మాత్రం అనుమతి లేదు. అయినా కూడా ఈ వృద్ధ దంపతులు తమకు కారుణ్య మరణం ప్రసాదించాలనే అభ్యర్థనతో రాష్ట్రపతికి లేఖ రాశారు. ప్రస్తుతం ఆయన సమాధానం కోసం వేచి చూస్తున్నారు. బతకడానికి క్షమాభిక్షను ప్రసాదించే రాజ్యాంగం చనిపోయేందుకు కూడా హక్కును కల్పించిందని రాష్ట్రపతికి రాసిన లేఖలో వారు పేర్కొన్నారు. వీరి విషయంలో రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

సిద్దరామయ్యపై నిప్పులు చెరిగిన అమిత్ షా

బెంగళూరు : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా కర్ణాటక ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సిద్దరామయ్య ప్రభుత్వం హిందూ వ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు. సిద్దరామయ సర్కార్ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. భారత వ్యతిరేక సంస్థ అయిన ఎస్పీడీఐ (సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా)పై నమోదైన కేసులను ఎందుకు ఎత్తివేశారని సిద్దరామయ్యను ప్రశ్నించారు. బుధవారం కర్నాటకలోని చిత్రదుర్గలో పర్యటించిన అమిత్ షా మాట్లాడారు. 'కేంద్రం కర్నాటకకు ఇస్తున్న నిధులు ఎక్కడికి పోతున్నాయి? ఐదేళ్ల కిందట పూరి గుడిసెలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు ఇప్పుడు నాలుగంతస్తుల ఇళ్లు కట్టుకొని ఖరీదైన కార్లు ఇంటి ముందు పార్క్ చేసుకుంటున్నారు. ఇవన్నీ ఎక్కడి నుంచి వచ్చాయి' అని అమిత్ షా అన్నారు. 'కర్నాటకకు కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఏమి చేసిందని సీఎం ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రశ్నలకు జవాబు ఇచ్చేందుకు వచ్చాను. 13 ఫైనాన్స్ కమిషన్‌లో భాగంగా యూపీఏ ప్రభుత్వం హయాంలో కర్నాటకకు రూ. 88,583 కోట్లు ఇస్తే. 14వ ఫైనాన్స్ కమిషన్‌లో ఎన్డీయే ప్రభుత్వం కర్నాటకకు రూ. 2 లక్షల19 కోట్లు ఇచ్చింది' అని అమిత్ షా తెలియజేశారు.

రోహిత్‌శర్మకు చాహల్ ఝలక్!



కేప్‌టౌన్ : బక్కపలుచగా ఉండే స్పిన్ బౌలర్ యుజువేంద్ర చాహల్ మైదానంలోనే కాదు సోషల్ మీడియాలోనూ పాపులర్. సింగిల్ లైన్ పంచ్ డైలాగులతో నెటిజన్లను ఆకట్టుకును చాహల్ తాజాగా టీమ్‌మేట్ రోహిత్ శర్మకు చుక్కలు చూపించే కౌంటర్ ఇచ్చాడు. దక్షిణాఫ్రికాతో జరగబోయే వన్డేలు, టీ-20 సిరీస్ కోసం బెంగళూరులో శిక్షణ తీసుకుంటున్న చాహల్ తాజాగా సోషల్ మీడియాలో ఓ ఫొటో పెట్టాడు. కేజీఏ గోల్ఫ్ కోర్స్‌లో గోల్ఫ్ క్లబ్ పట్టుకొని దిగిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. లైకులు, కామెంట్లతో వైరల్‌గా మారిన ఈ ఫొటోపై రోహిత్ శర్మ సరదాగా.. 'గోల్ఫ్ స్టిక్‌తోపాటు నువ్వూ ఎగిరిపోయేవు..జాగ్రత్త' అంటూ కామెంట్ పెట్టాడు. బక్కపలుచగా ఉంటాడు కాబట్టి రోహిత్ ఈ కామెంట్ పెట్టాడు. ఇక, టీమిండియా ఫీల్డింగ్ కోచ్ ఆర్ శ్రీధర్ కూడా .. నీ పవర్‌కు ఒక్క షాట్‌కే హోల్‌ను అందుకుంటావు అని కామెంట్ పెట్టాడు. కానీ ఈ ఫన్నీ కామెంట్ వార్‌లో తనదే పైచేయి అని చాహల్ నిరూపించకున్నాడు. 'స్టిక్ అయితే నేనూ ఎగిరిపోయేవాడినేమో.. కానీ దీనిని గోల్ఫ్ క్లబ్ అంటారు భయ్యా.. హహహ' అంటూ దిమ్మతిరిగే ఫన్నీ కౌంటర్ ఇచ్చాడు.

'పాండ్య అద్భుతమైన ఆల్‌రౌండర్'



కేప్‌టౌన్ : భారత జట్టులో హార్దిక్ పాండ్య అద్భుతమైన ఆల్‌రౌండర్‌గా తయారవుతాడని దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ లాన్స్ క్లూసెనర్ అన్నారు. డుప్లెసిస్ సేనతో జరిగిన తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పాండ్య 95 బంతుల్లో 93 పరుగులు చేసి టీమిండియా పరువు కాపాడాడు. అంతే కాకుండా రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు ఇద్దరి వికెట్లు పడగొట్టాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో పాండ్య బ్యాటింగ్ కమనీయం. తన విలువైన ఆటతో ఆతిథ్య జట్టుపై తిరిగి ఒత్తిడి పెంచడం అద్భుతం. అతడు టీమిండియాకు తరగని ఆస్తిలాంటి వాడుగా తయారవుతాడన్నాడు. పాండ్య రోజురోజుకూ మెరుగవుతున్నాడని, అతడు బౌలింగ్ లెంగ్త్‌ను ఓ గజం దూరం పెంచుకుంటే అసలు సిసలు ఆల్‌రౌండర్ అవుతాడని క్లూసెనర్ అభిప్రాయపడ్డాడు. కొద్ది కాలంలోనే హార్దిక్ పాండ్య అంతర్జాతీయ క్రికెట్‌లో అందరి దృష్టిని ఆకర్షించాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనూ అతనికి మంచి రికార్డు ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్‌కు విలువైన విజయాలు అందించాడు. పాండ్య చక్కని ఆల్‌రౌండర్‌గా ఎదుగుతున్న లక్షణాలు కనిపిస్తున్నాయి. అతడు ఆడుతున్న శైలిలో కొన్ని సార్లు విఫలమైనా సానుకూలంగా అతడిని ఆదరించాల్సిన అవసరం ఉంది. టీమిండియా, ముంబై ఇండియన్స్ జట్లలోనూ అతని చుట్టూ మంచి క్రికెటర్లు ఉన్నారు. పాండ్య మరింత వికసించేలా చేయాల్సిన బాధ్యత వారి మీదే ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో అతను గనక ఆడకపోయి ఉంటే టీమిండియా ఇంకా చెత్తగా ఓడిపోయి ఉండేదని క్లూసెనర్ పేర్కొన్నారు.

ఫిలాండర్‌ను ఇలా కట్టడి చేయొచ్చు

భారత్‌కు దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ సూచన



కేప్‌టౌన్ : తొలి టెస్టులో తొమ్మిది వికెట్లు తీసి కోహ్లీ సేనను కోలుకోలేని దెబ్బకొట్టాడు దక్షిణాఫ్రికా పేసర్ వెర్నాన్ ఫిలాండర్. రెండో ఇన్నింగ్స్‌లో 6/42తో కెరీర్‌లో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. వైవిధ్యమైన బంతులతో ఇబ్బంది పెట్టిన ఈ సీనియర్ పేసర్‌ను ఎలా ఎదుర్కోవాలో సలహాలు ఇస్తున్నారు దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ లాన్స్ క్లూసెనర్. అత్యంత వేగంగా బంతులు విసిరే అలాంటి పేసర్లను ఎదుర్కోవాలంటే క్రీజు నుంచి మీటరు దూరం ముందుకొచ్చి బ్యాటింగ్ చేయాలని క్లూసెనర్ సూచిస్తున్నారు. మీటర్ కుదరకపోతే బ్యాట్స్‌మన్ క్రీజు నుంచి కనీసం అరమీటరు ముందుకొచ్చి స్టాన్స్ తీసుకోవాలి. ఫిలాండర్‌ను తక్కువ లెంగ్త్‌తో బంతులు విసిరేలా ఒత్తిడి తేవాలి. ఉత్సాహంగా ఆడుతూ అతడి సహజ శైలికి ఆటను దూరం చేయాలి. బ్యాట్స్‌మన్ క్రీజులోనే ఉండి అతడి బౌలింగ్‌ను ఆడాలనుకుంటే మాత్రం చిక్కుల్లో పడక తప్పదు అని లాన్స్ పేర్కొన్నారు. మిగతా రెండు మ్యాచ్‌లు బౌన్సీ పిచ్‌లపైనే ఆడాలి కాబట్టి కోహ్లీసేన సిరీస్ గెలుస్తుందన్న నమ్మకం లేదని క్లూసెనర్ అన్నారు. క్రమం తప్పకుండా మంచి లైన్ అండ్ లెంగ్త్‌తో చురకత్తుల్లాంటి బంతులు విసిరే నలుగురు పేసర్లను ఎదుర్కొని బ్యాటింగ్ చేయడం చాలా కష్టమని పేర్కొన్నారు. 1-0తో ఓటమి, లేదంటే 1-1తో సిరీస్ సమం కావొచ్చని అంచనా వేశారు. అదీ భారత్ భారీ లక్ష్యాన్ని ఆతిథ్య జట్టు ముందుంచితేనే సాధ్యమన్నారు. గతంతో పోలిస్తే భారత పేసర్ల దాడిలో తీవ్రత పెరిగిందని క్లూసెనర్ ప్రశంసించారు. గతంలో ఇక్కడికొచ్చిన టీమిండియా బౌలర్లు బౌన్సర్లు విసిరేవారు. ఈ సారి మాత్రం ఫుల్లర్ లెంగ్త్‌తో బంతులు విసురుతున్నారు. తమ ప్రణాళికలను అద్భుతంగా అమలు చేస్తున్నారు. విదేశీ పరిస్థితులకు అలవాటు పడాలంటే సన్నాహక మ్యాచ్‌లు ఆడితేనే బాగుంటుంది. టీమిండియా ఆ మ్యాచ్‌ను ఎందుకు రద్దు చేసుకుందో తెలియదు. దక్షిణాఫ్రికా ఉపఖండంలో అడుగుపెడితే కచ్చితంగా సన్నాహక మ్యాచ్‌లు ఆడుతుంది అని క్లూసెనర్ అన్నారు.

దిద్దుబాటు వేళ

- బీసీసీఐ, సీఓఏ నిర్ణయాలు పట్టించుకోని కెప్టెన్, కోచ్
- కోహ్లీ, శాస్త్రి తీరువల్లే దారుణ పరాభవం
- ఆగ్రహం వ్యక్తం చేసిన భారత క్రికెట్ బోర్డు



న్యూఢిల్లీ : దక్షిణాఫ్రికా పర్యటనను టీమిండియా ఓటమితో మొదలు పెట్టగా.. లోపాలను సరిదిద్దుకునే పనిలో పడింది జట్టు. అయితే కేప్‌టౌన్‌లో జరిగిన తొలిటెస్టులో చోటుదక్కించుకున్నా.. శిఖర్ ధావన్, రోహిత్ శర్మలు విఫలమవడంతో టీమిండియాకు పరాభవం ఎదురైందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే భారత జట్టు ఓటమికి టీమ్ మేనేజ్‌మెంట్‌లో భాగమైన కెప్టెన్ విరాట్ కోహ్లీ, ప్రధాన కోచ్ రవిశాస్త్రిల నిర్ణయాలు కారణమని అర్థమవుతోంది. ఈ పర్యటనకు పూర్తిస్థాయి జట్టు కంటే ముందుగానే శ్రీలంకతో సిరీస్‌కు విశ్రాంతిలో ఉన్న క్రికెటర్లు, టెస్టులో కీలకంగా మారే ప్లేయర్లు అయిన మురళీ విజయ్, అజింక్యా రహానే, శిఖర్ ధావన్, చటేశ్వర్ పుజారాలను దక్షిణాఫ్రికాకు పంపితే వారు అక్కడి పిచ్ పరిస్థితులకు అలవాటు పడతారని బీసీసీఐ సూచించింది.
బీసీసీఐతో పాటు సుప్రీంకోర్టు ఏర్పాటుచేసిన కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (సీఓఏ) సైతం కోహ్లీ, రవిశాస్త్రిలతో ఈ విషయాన్ని ప్రస్తావించినా వారు పెడచెవిన పెట్టారట. ఇంకా తొలిటెస్టు ప్రారంభానికి ముందుగానే వార్మప్ మ్యాచ్ ఆడితే ప్రయోజనం ఉంటుందని టీమ్ మేనేజ్‌మెంట్‌కు చెప్పినా వాళ్లు ప్రాక్టీస్ సెషన్లపై దృష్టిసారించడం కొంపముంచిందని బీసీసీఐ ప్రతినిధి ఒకరు తాజాగా వెల్లడించారు. కొందరు ఆటగాళ్లను ముందుగానే దక్షిణాఫ్రికా పంపేందుకు అయ్యే అధిక ఖర్చులను సైతం భరిస్తామని బీసీసీఐ చేసిన సూచనల్ని పట్టించుకోలేదు. కీలకమైన సఫారీ టూర్ నేపథ్యంలో లంకతో సిరీస్‌లకు ప్రధాన ఆటగాళ్లకు విశ్రాంతి నిచ్చినా ఆశించిన ఫలితాలు రాలేదని భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. డిసెంబర్ 28న అక్కడికి వెళ్లినా నూతన సంవత్సర వేడుకలు అంటూ విలువైన సమయాన్ని వృథా చేశారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు తొలి టెస్టులో ఎందుకు ఆడించలేదని పేర్కొన్న అజింక్య రహానే, లోకేశ్ రాహుల్‌లు ప్రాక్టీస్ సెషన్లో అధిక సమయాన్ని గడిపారు. పేసర్ ఇషాంత్ శర్మ, రెండో వికెట్ కీపర్ పార్థివ్ పటేల్ కూడా ప్రాక్టీస్ చేయడంతో రెండో టెస్టులో మార్పులు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.



స్వదేశీ ఫామ్ ఆధారంగా ఎంపిక చేస్తారా

స్వదేశంలో ఫామ్ ఆధారంగా దక్షిణాఫ్రికా పర్యటనలో భారత తుది జట్టుకు ఆటగాళ్లను ఎంపిక చేయడం సమంజసం కాదని మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ అభిప్రాయపడ్డాడు. దక్షిణాఫ్రికాతో తొలి టెస్టుకు సాంకేతికంగా మెరుగైన రహానే, రాహుల్‌లను కాదని రోహిత్, ధావన్‌లకు అవకాశమివ్వడంపై తీవ్ర విమర్శలు చెలరేగుతున్న సంగతి తెలిసిందే. స్వదేశంలో ఫామ్ ఆధారంగానే రహానే బదులు రోహిత్‌ను ఎంచుకున్నట్లు కోహ్లి వ్యాఖ్యానించిన నేపథ్యంలో దాదా స్పందించాడు. విదేశాల్లో ధావన్, రోహిత్‌ల ప్రదర్శన ఏమంత బాగా లేదు. అక్కడ వాళ్లు బాగా తడబడ్డట్లు రికార్డులు చెబుతున్నాయి. ప్రస్తుత ఫామ్ ఆధారంగా వారిని ఎంపిక చేశామంటున్నారు. కానీ గత కొన్నేళ్లుగా రాహుల్, రహానెల రాణించిన విషయాన్ని విస్మరించాల్సింది కాదు అని గంగూలీ అన్నాడు. రెండో టెస్టుకు రహానెను కచ్చితంగా తుది జట్టులోకి తీసుకోవాల్సిందే అన్న సౌరభ్.. ధావన్, రోహిత్‌లిద్దరినీ టీమ్‌ఇండియా తుది జట్టు నుంచి తప్పిస్తుందా అన్నది సందేహమేనని చెప్పాడు. రోహిత్, ధావన్‌ల మీద కోహ్లి ఎంతో నమ్మకం ఉంచాడు. వారికి రెండో అవకాశం దక్కకపోవచ్చని అనుకోవడం లేదు. కానీ తొలి టెస్టులో టాప్ ఆర్డర్, మిడిలార్డర్ పూర్తిగా విఫలమయ్యాయి కాబట్టి రహానె వస్తే బ్యాటింగ్ ఆర్డర్ బలోపేతమవుతుంది అన్నాడు. స్టెయిన్ గాయంతో సిరీస్‌కు దూరం కావడంపై భారత్ సంతోషించాల్సిందేమీ లేదని గంగూలీ అభిప్రాయపడ్డాడు. స్టెయిన్ గాయపడటం దక్షిణాఫ్రికాకు వరమే. ఎందుకంటే అతడి స్థానంలో వచ్చే మోరిస్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ ఉపయోగపడతాడు అని చెప్పాడు.

సీఎస్‌కే కెప్టెన్‌గా ధోనీ

వైస్ కెప్టెన్‌గా సురేష్ రైనా



న్యూఢిల్లీ : ఐపీఎల్‌లో మళ్లీ మహేంద్ర సింగ్ ధోనీ, సురేష్ రైనా జోడీ మళ్లీ తమ మ్యాజిక్‌ను రిపీట్ చేయబోతోంది. స్పాట్ ఫిక్సింగ్ వ్యవహారంలో నిషేధం ఎదుర్కొన్న చెన్నై సూపర్‌కింగ్స్ జట్టు ఈ ఏడాది నుంచి తిరిగి ఐపీఎల్ ఆడబోతున్న నేపథ్యంలో ఆ జట్టుకు కెప్టెన్‌గా ధోనీ తిరిగి ఎంపికైన సంగతి తెలిసిందే. ధోనీ కెప్టెన్సీలో చెన్నై జట్టు రెండు సార్లు టైటిల్ గెలుచుకుంది. నాలుగుసార్లు ఫైనల్‌కు వెళ్లింది. మళ్లీ ధోనీ సారథ్యంలో చెన్నై జట్టు ఏకీకృతం అయ్యేందుకు ప్రయత్నిస్తోంది. ఈ నెల 27, 28 తేదీల్లో జరిగే ఐపీఎల్ ఆటగాళ్ల వేలంపాటలో జట్టుకు సంబంధించిన పాత ప్లేయర్లను తిరిగి దక్కించేకునేందుకు చెన్నై జట్టు వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటోంది. ఇందులో భాగంగా సురేశ్ రైనా, రవీంద్ర జడేజాలు మళ్లీ చెన్నై జట్టు తరవున ఆడబోతున్నారు. అంతేకాదు ధోనీ చెన్నై జట్టుకు కెప్టెన్‌గా కాగా.. రైనా వైస్ కెప్టెన్ బాధ్యతలను నిర్వహించబోతున్నాడు. ఈ విషయాన్ని రైనా మీడియాతో తెలిపాడు. వచ్చే వేలంపాటలో సత్తా ఉన్న నాణ్యమైన భారత, విదేశీ క్రికెటర్లను జట్టులోకి తీసుకోవాలని భావిస్తున్నామని, ఇందుకోసం ఇప్పటినుంచే వ్యూహాన్ని సిద్ధం చేస్తున్నామని రైనా తెలిపారు.

చహల్ వీడియోపై గేల్ కామెంట్స్..!



న్యూఢిల్లీ : భారత యువ స్పిన్నర్ యుజవేంద్ర చహల్ ఈ ఏడాది టీ20లో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్ల జాబితాలో తొలిస్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. దక్షిణాఫ్రికాతో ఫిబ్రవరిలో జరగనున్న టీ20 కోసం మంగళవారం బెంగళూరులో చహల్ కసరత్తులు మొదలుపెట్టాడు. చహల్ ఇన్స్టాగ్రామ్‌లో తన జిమ్ సెషన్ వీడియోను పోస్టు చేశాడు. ఈ వీడియోపై ఆర్‌సీబీ ఆటగాళ్లు (రాయల్ చాలెంజర్స్ బెంగళూరు), దక్షిణాఫ్రికా స్పిన్నర్ తబ్రాజ్ షమ్సీ, వెస్టిండిస్ ఆటగాడు క్రిస్‌గేల్, ఇండియా బౌలింగ్ కోచ్‌లు తమదైన రీతిలో కామెంట్స్ చేశారు. ఓ మై గాడ్.. ఈజ్ దీస్ చహల్ ఆర్ క్రిస్‌గేల్ అని షమ్సీ ఆ వీడియోపై కామెంట్ చేశాడు. దీనిపై స్పందించిన చహల్.. నేను క్రిస్ గేల్ కన్నా ఎక్కువ బరువు ఎత్తగలను. ఇది నా వామప్ సెట్ అని సమాధానం చెప్పాడు. దీనిపై టీ20ల సింహం వెస్టిండీస్ ప్లేయర్ క్రిస్‌గేల్ ఆసక్తికరమైన ట్రోల్ చేశాడు. నన్ను చంపేయండి అని గేల్ ఫన్నీగా కామెంట్ చేశాడు. నీ శక్తికి ఆ డంబెల్స్ చాలా తక్కువ. మరిన్ని కేజీలు కలువుకోవాలి అని గేల్, ఫిల్డింగ్ కోచ్‌లు ట్రోల్ చేశారు. గత సంవత్సరం ఐపీఎల్‌లో ఆర్‌సీబీ తరవున చహల్13 మ్యాచ్‌లు ఆడాడు. ఆర్సీబీ జట్టులో అత్యధిక వికెట్లను సాధించిన రెండో ఆటగాడు చహల్. అతను 2016 ఐపీఎల్‌లో 21 వికెట్లను తీశాడు. ఇప్పటివరకు 56 ఐపీఎల్ మ్యాచ్‌లను ఆడిన చహల్ 70 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.అయినా 2018 ఐపీఎల్‌కు ఆర్‌సీబీ చహల్‌ను అంటిపెట్టుకోలేదు. ఆర్‌సీబీ యాజమాన్యం 2018 ఐపీఎల్ కోసం కెప్టెన్ విరాట్ కోహ్లి, ఎబీ డివిలియర్స్, సర్ఫ్రాజ్‌లను అంటి పెట్టుకుంది. ప్రస్తుతం చహల్ పోస్టు చేసిన ఈ వీడియో వైరల్ అవుతోంది.

భారత్ టీ20 సిరీస్ షెడ్యూలు ఖరారు



ముంబై : విరాట్ కోహ్లీ నేతృత్వంలోని భారత క్రికెట్ జట్టు ఐర్లాండ్‌తో ట్వంటీ20 సిరీస్ ఆడనుంది. ఇంగ్లండ్‌తో సిరీస్ కంటే ముందుగానే భారత జట్టు ఐర్లాండ్‌కు బయలుదేరనుందని బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) వెల్లడించింది. ఈ మేరకు బుధవారం బీసీసీఐ పాలక మండలి ఐర్లాండ్ పర్యటన షెడ్యూలు ఖరారు చేసింది. డబ్లిన్ వేదికగా రెండు టీ20లు జరగనున్నాయి. జూన్ 27న తొలి టీ20, 29న రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా, ఐర్లాండ్ జట్లు తలపడతాయి. ఈ మేరకు బీసీసీఐ కార్యదర్శి అమితాబ్ చౌదరీ ఓ ప్రకటన విడుదల చేశారు. జూలైలో ఇంగ్లాండ్ పర్యటన ఉండగా, అంతకు కొన్ని రోజుల ముందు భారత జట్టు ఐర్లాండ్‌తో రెండు టీ20ల సిరీస్ ఆడనుంది. అయితే ఐర్లాండ్, భారత్ జట్లు పొట్టి ఫార్మాట్లో కేవలం ఒకే ఒక్క మ్యాచ్‌లో తలపడ్డాయి. 2009 ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా నాటింగ్‌హామ్‌లో ఈ జట్లు తలపడ్డ తర్వాత దాదాపు 9 ఏళ్లకు మరోసారి ఎదురపడనున్నాయి. అయితే భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య ద్వైపాక్షిక టీ20 సిరీస్ ఇప్పటివరకూ జరగలేదు. భారత జట్టు ప్రస్తుతం దక్షిణాఫ్రికా పర్యటనలో ఉంది. ఇటీవల జరిగిన కేప్‌టౌన్ టెస్టులో భారత్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. రెండో టెస్టులో విజయంతో సిరీస్‌లో బోణీ కొట్టాలని కోహ్లీ సేన భావిస్తోంది.

బ్రాడ్‌మన్ రికార్డు బద్దలు కొట్టిన అఫ్గాన్ క్రికెటర్



హైదరాబాద్ : ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో వెయ్యి పరుగులు చేసిన వారిలో అత్యధిక సగటు ఎవరికి ఉందని ప్రశ్నిస్తే మీరేం చెబుతారు! వెంటనే ఆస్ట్రేలియా దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ కదా అంటారు. ఇప్పుడా రికార్డు బద్దలయింది. ఇప్పుడిప్పుడే అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదుగుతున్న అఫ్గానిస్థాన్ దేశానికి చెందిన కుర్రాడు బ్రాడ్‌మన్‌ను రెండో స్థానానికి నెట్టేశాడు. ప్రస్తుతం 121.77 సగటుతో అగ్రస్థానంలో ఉన్న 18 ఏళ్ల యువకుడే బహీర్ షా.
కెరీర్ ప్రారంభంలోనే బహీర్ క్రికెట్ చరిత్రను తిరగరాస్తుండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. అతడు తన తొలి ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లోనే 256 పరుగులతో అజేయంగా నిలిచాడు. అరంగేట్రంలోనే అత్యధిక పరుగులు చేసిన రెండో వ్యక్తిగా అవతరించాడు. అంతేకాదు పాకిస్థాన్ దిగ్గజం జావెద్ మియాందాద్ తర్వాత ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లో త్రిశతకం సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా చరిత్ర లిఖించాడు. బహీర్ నాలుగు ఫస్ట్‌క్లాస్ మ్యాచుల్లో ఆరు ఇన్నింగ్స్‌లు ఆడి 831 పరుగులు చేశాడు. బిల్ ఫాన్స్‌ఫోర్డ్ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ మధ్యనే వెయ్యి పరుగులు సాధించాడు. డాన్ బ్రాడ్‌మన్ సగటును దాటేసినందుకు బహీర్ ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. ప్రశాంతంగా ఆడటమే తన పరుగుల వరదకు కారణమని పేర్కొన్నాడు. తన అభిమాన దక్షిణాఫ్రికా క్రికెటర్ హషీమ్ ఆమ్లా మారిదిగా ప్రశాంతంగా ఉంటూ క్లిష్ట పరిస్థితుల్లో రాణించడమంటే చాలా ఇష్టమని అంటున్నాడు. త్వరలో న్యూజిలాండ్‌లో జరిగే అండర్-19 ప్రపంచకప్ కోసం బహీర్ అఫ్గాన్ జట్టు తరఫున ఆడుతున్నాడు.

వెయ్యి పరుగులు చేసిన వారిలో అత్యధిక సగటు నమోదు చేసిన క్రికెటర్లు

బహీర్ షా (అఫ్గాన్)- 121.77 సగటు	బ్రాడ్‌మన్ (ఆసీస్) - 95.14
విజయ్ మర్చంట్ (భారత్)- 71.64	జార్జ్‌హెడ్లే (వెస్టిండీస్) - 69.86

రూట్... నువ్వు ఐపీఎల్ ఆడొద్దు

ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు కోచ్ ట్రీవర్‌బే



న్యూఢిల్లీ : ఐపీఎల్‌లో ఆడేందుకు అవకాశం వస్తే ఏ ఆటగాడు మాత్రం వదులుకుంటాడు చెప్పండి. కానీ, ఇంగ్లాండ్ సారథి జో రూట్‌ను ఐపీఎల్ ఆడొద్దని సూచించాడు ఆ జట్టు కోచ్ ట్రీవర్ బేలిస్. రూట్ ఇప్పటి వరకు ఐపీఎల్‌లో ఆడలేదు. ఆ దేశ ఆటగాళ్లు బెన్ స్టోక్స్, జాసన్ రాయ్, తైమల్ మిల్స్ గత ఏడాదే ఐపీఎల్‌లో రంగప్రవేశం చేశారు. ఈ ఏడాది ఐపీఎల్ వేలానికి రూట్ అందుబాటులో ఉండాలని భావిస్తున్నట్లు సమాచారం. మరోపక్క స్టోక్స్ ఐపీఎల్ ఆడొచ్చని ఇంగ్లాండ్, వేల్స్ బోర్డు ఇటీవల ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. యాషెస్ సిరీస్‌లో రూట్ చేతి వేలికి గాయమైంది. 2018లో ఇంగ్లాండ్‌కు బిజీ షెడ్యూల్ ఉంది. ఈ కారణంగానే అతడిని ఐపీఎల్ ఆడొద్దని సూచిస్తున్నాను. కొద్ది రోజుల క్రితం మా ఇద్దరి మధ్య ఐపీఎల్ గురించి చర్చ జరిగింది. నేను ఆడొద్దనే సలహా ఇచ్చాను. తదుపరి టోర్నీల్లో రాణించాలంటే విశ్రాంతి అవసరమని చెప్పాను. రెండేళ్ల నుంచి ఎక్కువ క్రికెట్ ఆడుతున్నాడు. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ ఉంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకునే చెప్పాను. ఫిబ్రవరి, మార్చిలో ఇంగ్లాండ్.. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడనుంది. ఆ తర్వాత వేసవిలో పాకిస్థాన్, భారత్‌తో సిరీస్‌లు ఆడనుంది. ఈ ఏడాది మా క్యాలెండర్ క్రికెట్ షెడ్యూల్స్‌తో బిజీగా ఉంది అని బేలిస్ తెలిపాడు. ఈ నెల 27, 28 తేదీల్లో బెంగళూరులో ఐపీఎల్-11వ సీజన్ కోసం ఆటగాళ్ల వేలం జరగనుంది. కోచ్ సూచన మేరకు రూట్ ఐపీఎల్‌ను వదులుకుంటాడో లేక ఆడతాడో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·